RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి


www.janamsakshi.org

గురువారం 25.12.2025 | సంపుటి :12 సంచిక : 156 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV



## భారత్‌తో శత్రుత్వం కోరుకోవడం లేదు

బంగ్లా ఆర్థిక సలహాదారు డాక్టర్ సలేహుద్దీన్ అహ్మద్

ఢాకా(జనంసాక్షి):బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం పొరుగుదేశమైన భారత్‌తో సత్సంబంధాలు మాత్రమే కోరుకుంటోందని ఆ దేశ ఆర్థిక సలహాదారు డాక్టర్ సలేహుద్దీన్ అహ్మద్ అన్నారు. ఇటీవల బంగ్లాలో భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీనిపై సలేహుద్దీన్ విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత మిగతా 2లో..



## కాలుష్యంతో బాధపడుతున్నా కనికరం లేదా?

- కనీసం ప్యూరిఫైయర్లపై జీఎస్టీని తగ్గించలేరా?
- కేంద్రంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశ రాజధాని ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ.. ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18శాతం జీఎస్టీ కొనసాగిస్తుండటంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ వీటిపై జీఎస్టీ తగ్గించే అంశాన్ని ఎందుకు మిగతా 2లో..




## నూతన సర్పంచులకు శుభవార్త



### పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు .. చిన్న గ్రామలకు రూ.5 లక్షలు

### స్పెషల్ డెవలప్ ఫండ్ కింద మంత్రులకు,ఎమ్మెల్యేలు,ఎంపీలకు సంబంధం లేకుండా నేరుగా గ్రామాలకు నిధులు

- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా రూ.3వేల కోట్లు
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్



కొడంగల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

- సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
- నేనున్నంత కాలం..కేసీఆర్‌కు అధికారం కల్లే
- నన్ను..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే..
- ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో
- కిందిస్థాయి నుంచి వచ్చి ముఖ్యమంత్రినయ్యా..
- కొడంగల్ సభలో కేసీఆర్‌పై సీఎం ఘాటు విమర్శలు

నారాయణపేట ప్రతినిధి/కొడంగల్(జనంసాక్షి): గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉం టుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నా రు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పం చ్‌లకు నేరుగా నిధులు అంది స్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నా రు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పం చ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిగతా 2లో..

## బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం

### 'బ్లూ బర్డ్ బ్లాక్-2'శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన 'ఎల్‌వీఎం3- ఎం6'



- అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాం
- ఇస్రో ఛైర్మన్ నారాయణన్
- ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు
- అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు
- ప్రధాని మోడీ అభినందనలు..

తిరుపతి(జనంసాక్షి): భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోట లో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉప గ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా మిగతా 2లో..

## విధుల్లో నిర్లక్ష్యం వద్దు

- అధికారుల ఉదాసీనత సహించం
- ఎప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నాం
- ప్రజా సంక్షేమమే లక్ష్యం : డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మంబ్యూరో(జనంసాక్షి): రాష్ట్ర ప్రజల ప్రగతిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వా ధికారులు, ఉద్యోగులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చామని, మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టాం అధికారులు, ఉద్యోగుల నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం అనుకున్న లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలి లేదంటే ప్రభుత్వం సహించదు, ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం అన్నారు. అధికారులు, ఉద్యోగులు విధులకు హాజరు విషయంలో సీరియస్ గా ఉండాలి అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలో ఉన్నత స్థానంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు అసెంబ్లీ సమయంలో ముందుగా వెళ్లి ఫేస్ రికగ్నైజేషన్, థంబ్ ఇంప్రెషన్ ఇస్తున్నాం అని వివరించారు. ప్రజలు కష్టంతో వారు చెల్లించిన పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని జీతాలుగా పంచుతున్నాం ప్రజలకు అందరం జవాబు దారిగా ఉండాలి అన్నారు. విధులు ఎలా ఉంటాయి అనేది శాఖల వారీగా ప్రోటోకాల్ ఉంటుంది అందరూ దాన్ని పాటించాలి అన్నారు, ఉద్యోగులు అధికారులు ప్రతిరోజు నిద్రపోయే ముందు ప్రశ్నించుకోండి, ప్రభుత్వ ఉద్యోగం లభించడం అదృష్టం అది కొందరికే దక్కే అవకాశం, సామాన్య పౌరునికి సేవలు అందించి బాధ్యతగా ఉండాలి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఉండాలి అన్నారు. మన బిడ్డలే రాష్ట్ర భవిష్యత్తు మిగతా 2లో..



## రాజస్థాన్ రైతన్న తిరుగుబాటుకు ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు



### దిగొచ్చిన సర్కారు.. తలొగ్గిన కంపెనీ యాజమాన్యం

- రాజస్థాన్‌లో ఉవ్వెత్తున ఎగిసిన ప్రజాగ్రహ జ్వాల
- నిర్మాణం ఆపేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ
- అన్ని కేసులు ఉపసంహరించే దాకా పోరాటాలు ఉంటాయన్న రైతుల సంఘాలు
- ఇంటర్నెట్ సేవలు బంద్ చేసినా విజయం సాధించిన ప్రజానీకం

జైపూర్, డిసెంబర్ 24 (జనంసాక్షి): ప్రజల అనుమతి లేకుండా రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ జిల్లా, తిబ్బీ ప్రాంతంలోని రథీఖేడా గ్రామంలో డ్యూన్ ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 450 కోట్ల రూపాయలతో గ్రెయిన్ ఆధారిత 40 మెగావాట్ ఇథనాల్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకుంది. రెండేళ్లుగా స్థానిక రైతులు, గ్రామీణులు ఈ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నిరసన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 11న తిబ్బీలో 'మహాపంచాయత్' (పెద్ద గ్రామ సభ) నిర్వహించగా.. వేలాది మంది రైతులు (రాజస్థాన్, పంజాబ్, హర్యానా నుంచి) ట్రాక్టర్లతో ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్నారు. ఫ్యాక్టరీ గోడలను కూల్చి, అక్కడ ఏర్పాటుచేసిన కార్యాలయానికి నిప్పంటించారు. జేసీబీలు సహా పలు పోలీసు వాహనాలకు, మిగతా 2లో..

రాజస్థాన్ రైతులు గెలిచారు. సంఘటితంగా ఉంటే ఏదైనా సాధ్యమేనని చాటారు. తమ జీవితాలను కాపాడుకునేందుకు ఒక్కొక్కరుగా నడుం బిగించిన అన్నదాతలు.. మహమ్మారి భూతాన్ని కలిసికట్టుగా తరిమికొట్టారు. జీవితాలు ఛిద్రం కాకుండా కాపాడుకున్నారు. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చే ఇథనాల్ భూతంపై దేశవ్యాప్తంగా పల్లెలు తిరగబడుతున్న విషయం విదితమే. గత రెండువారాల కింద ఉవ్వెత్తున ప్రజాగ్రహం ఎగిసిపడటంతో ఇథనాల్ ప్రతిపాదిత ప్రాంతం రణరంగాన్ని తలపించింది. పోలీసులు, రైతులకు మధ్య తీవ్ర ఘర్షణ.. తదనంతరమూ రైతులు, కిసాన్ సంఘాలు పోరాటం ఉధృతం చేయడంతో ప్రభుత్వం యంత్రాంగం స్పందించక తప్పలేదు. ఫ్యాక్టరీ యాజమాన్యమూ తలొగ్గక తప్పలేదు. చివరకు.. ఫ్యాక్టరీకి అక్కడి ప్రాంతం నుంచి రద్దు చేస్తున్నట్టు కంపెనీ ప్రతినిధులు ప్రభుత్వానికి లేఖ కూడా పంపడంతో రైతులు సంబరాల్లో మునిగిపోయారు.

## చిన్నారులను విక్రయిస్తున్న గుజరాత్ ముఠా అరెస్టు

- 'సృష్టి' కేసులో బెయిల్‌పై వచ్చి మరీ దురాగతానికి పాల్పడుతున్నారు
- వివరాలు వెల్లడించిన మాదాపూర్ డీసీపీ

హైదరాబాద్(జనంసాక్షి): చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. "గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ. 4లక్షల నుంచి రూ. 5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలింది" అని డీసీపీ తెలిపారు. మిగతా 2లో..

## ఉన్నావ్ అత్యాచార బాధితురాలి పట్ల ఇంత అన్యాయమా?

- నిందితులకు బెయిల్ రావడం,బాధితులను నేరస్థులుగా చూడటం ఏ రకమైన న్యాయం?
- ఇలాంటి అమానవీయ ఘటనలతో మనం కూడా నిర్జీవ సమాజంగా మారుతున్నాం :రాహుల్
- సుప్రీంలో సవాలు చేస్తాం
- ఉన్నావ్ అత్యాచార బాధితురాలు వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉన్నావ్ అత్యాచార కేసులో దోషిగా తేలి, జీవిత ఖైదు అనుభవిస్తున్న కుల్దీప్ సెంగర్ శిక్షను ఢిల్లీ న్యాయస్థానం నిలిపివేయడంపై బాధిత కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆదేశాలను సుప్రీం కోర్టులో సవాలు చేస్తామని పేర్కొంది. సెంగర్ బెయిల్‌ను వ్యతిరేకిస్తూ బాధితురాలు, ఆమె తల్లి నిరసన చేస్తున్న క్రమంలో వారితో భద్రతా సిబ్బంది వ్యవహరించిన తీరు విమర్శలకు కారణమైంది. పోలీసులు బాధితురాలిని లాక్కెళ్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. పోలీసుల తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా సామాజిక కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. ఉన్నావ్ బాధితురాలి నిరసనకు సంబంధించిన ఓ వీడియోపై స్పందించిన



రాహుల్ గాంధీ.. తనకు అన్యాయం జరిగిందంటూ నిరసన చేస్తున్న ఓ అత్యాచార బాధితురాలి పట్ల ఇలా వ్యవహరించడం సమంజసమేనా..?న్యాయం కోసం గళం వినిపించడమే ఆమె చేసిన తప్పా..? అని ప్రశ్నించారు. అత్యాచార నిందితులకు బెయిల్ రావడం, బాధితులను మిగతా 2లో..

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేకే అక్రమ కేసులు.. ఎదురుదాడులు

రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సీఎం : : కేటీఆర్




హైదరాబాద్(జనంసాక్షి): 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ మిగతా 2లో..

## అమెరికాలో అక్రమ వలసదారుల అరెస్టు

### వారిలో 30 మంది భారతీయులు

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇమిగ్రేషన్ చెక్ పోస్టుల వద్ద బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు 49 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ పేర్కొంది. వారిలో 30 మంది భారతీయులు ఉన్నట్లు తెలిపింది. వీరిలో కొందరు కమర్షియల్ ట్రక్ డ్రైవర్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులు నడుపుతున్నట్లు, మరికొం దరు అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించి వారిని





అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అమెరికాలో మిగతా 2లో..

## ఏకమైన ఠాక్రే అపూర్వ సోదరులు





ముంబై(జనంసాక్షి):మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. 20 ఏళ్ల తర్వాత ఠాక్రే సోదరులు చేతులు కలిపారు. ముంబయి స్థానిక ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి పోటీ చేస్తామని ప్రకటించారు. "శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ కూటమి భాగస్వాములు. ముంబయికి మరాఠీ మేయర్ వస్తారు" అని మిగతా 9లో..

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక అక్రమ కేసులు, ఎదురుదాడులు

జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు‘ అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**డీజీపీ శివధర్‌రెడ్డి నియామక ఉత్తర్వులు**

## రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ

**తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా**

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక పక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

## కాలుష్యంతో బాధపడుతున్నా కనికరం లేదా?

పరిశీలించడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరంగా పరిగణించి.. వాటిని 5శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చేలా ఆదేశాలివ్వాలంటూ దిల్లీ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేసింది. “మనం రోజుకు 21వేల సార్లు శ్వాస తీసుకుంటాం. అలాంటప్పుడు గాలి కాలుష్యం వల్ల ఎంత నష్టం జరుగుతుందో ఓసారి లెక్కించండి” అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌పై స్పందించేందుకు సమయం ఇవ్వాలంటూ ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. “వాయు కాలుష్యం వల్ల వేలాది మంది చనిపోతున్నారు. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి అవసరం. అది అందించలేనప్పుడు కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్లనైనా అందుబాటు ధరల్లో ఉంచాలి కదా. ఇలాంటి ఎయిర్ ఎమర్జెన్సీలో జాతీయ భద్రతా చట్టం కింద తాత్కాలిక చర్యలు చేపట్టలేరా? ఎయిర్ ప్యూరిఫైయర్లపై తక్షణం మినహాయింపులు ఇవ్వలేరా?” అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై ఈ రోజే తమ స్పందన తెలియజేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదిని ఆదేశించింది.ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరంగా పరిగణించి.. వాటిని 5శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చేలా ఆదేశాలివ్వాలంటూ దిల్లీ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేసింది. “మనం రోజుకు 21వేల సార్లు శ్వాస తీసుకుంటాం. అలాంటప్పుడు గాలి కాలుష్యం వల్ల ఎంత నష్టం జరుగుతుందో ఓసారి లెక్కించండి” అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌పై స్పందించేందుకు సమయం ఇవ్వాలంటూ ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. “వాయు కాలుష్యం వల్ల వేలాది మంది చనిపోతున్నారు. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి అవసరం. అది అందించలేనప్పుడు కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్లనైనా అందుబాటు ధరల్లో ఉంచాలి కదా. ఇలాంటి ఎయిర్ ఎమర్జెన్సీలో జాతీయ భద్రతా చట్టం కింద తాత్కాలిక చర్యలు చేపట్టలేరా? ఎయిర్ ప్యూరిఫైయర్లపై తక్షణం మినహాయింపులు ఇవ్వలేరా?” అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది.

# నూతన సర్పంచులకు శుభవార్త



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

నేనున్నంత కాలం.. కేసీఆర్‌కు అధికారం కల్లే :తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ‘రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్

## ఉన్నావ్ అత్యాచార బాధితురాలి పట్ల ఇంత అన్యాయమా?

నేరస్థులుగా చూడటం ఏ రకమైన న్యాయమని నిలదీశారు. ఇటువంటి అమానవీయ సంఘటనలతో మనం కూడా నిర్జీవ సమాజంగా మారుతున్నామన్నారు.

సుప్రీంలో సవాలు చేస్తాం..

తమ కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, సాక్షుల భద్రతను ఇప్పటికే ఉపసంహరించుకున్నారని.. తాజా పరిణామాలు తమ భయాలను మరింత పెంచాయని ఉన్నావ్ అత్యాచార బాధితురాలు మీడియాతో పేర్కొన్నారు. ఇలాంటి కేసుల్లో దోషికి ఇలా బెయిల్ వస్తే.. దేశ మహిళలు సురక్షితంగా ఎలా ఉంటారని ప్రశ్నించారు. సెంగర్‌కు బెయిల్ లభించడం తమకు మరణం కంటే తక్కువేం కాదన్నారు. డబ్బు లేనివారికి ఎప్పుడు ఓటమేననే విషయాన్ని ఈ పరిణామం నిరూపిస్తోందని విలపించారు.

భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ : రాహుల్ గాంధీ

భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసేవారిని.. ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ‘మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది.. అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి’ అని ఆరోపించారు. భాజపా ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.



## భారత్‌తో శత్రుత్వం కోరుకోవడం లేదు

తాత్కాలిక ప్రభుత్వం భారత్ వంటి పెద్ద పొరుగుదేశంతో గొడవలు కోరుకోవడం లేదన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరిచేందుకు, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించి, భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించేందుకు ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ వ్యక్తిగతంగా ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇది ఇరుదేశాలకు ప్రయోజనకరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల బంగ్లాలో చెలరేగిన భారత వ్యతిరేక ఆందోళనలు పూర్తిగా రాజకీయపరమైనవని అహ్మద్ అన్నారు. వాటికి ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. ఇక, ప్రస్తుత పరిస్థితులు ఇరుదేశాల మధ్య వాణిజ్యంపై ఎలాంటి ప్రభావం ఉండదన్నారు.

**బంగ్లాదేశ్‌పై భారత్‌లో ఆగ్రహం**


ఆర్థిక సహకారం బలోపేతం చేసుకోవడంలో భాగంగా భారత్ నుంచి 50వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భారత్‌తో సంబంధాలు దెబ్బతీసేందుకు బయటి నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాలు కాపాడుకుంటూ.. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై తాత్కాలిక ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

## బహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం

ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావవంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.



యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు.

### అమెరికాలో అక్రమ వలసదారుల అరెస్టు

ఇటీవల జరిగిన ట్రక్కు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో ట్రంప్ సర్కారు విదేశీ ట్రక్కు డ్రైవర్లకు వర్క్ వీసా లు, కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీని ఇప్పటికే నిలిపివేసింది. ప్రస్తుతం వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులను నడుపుతున్న వారిపై దృష్టిసారించింది. ఇందులోభాగంగా నవంబర్ 23 నుంచి డిసెంబర్ 12 మధ్య బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెంట్లు నిర్వహించిన ఆపరేషన్‌లో వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీట్రక్కులు నడుపుతున్న 42 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో 30 మంది భారత్‌కు చెందినవారు కాగా మిగిలినవారు చైనా, మెక్సికో, రష్యా, తుర్కియే మొదలైన దేశాలకు చెందినవారని అధికారులు వెల్లడించారు.అనంతరం కాలిఫోర్నియాలోని వాణిజ్య ట్రక్కింగ్ కంపెనీలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ ‘హైవే సెంటినెల్’లో మరో ఏడుగురు అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు తెలిపారు. దీంతో ఇప్పటివరకు అరెస్టైన వారి సంఖ్య 49కు చేరింది. వలస చట్టాల ఉల్లంఘనలను నివారించడం, దేశంలోని హైవేలను రక్షించడం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రాజస్థాన్ రైతన్న తిరుగుబాటుకు ‘ఇథనాల్’ ఫ్యాక్టరీ రద్దు..!

ఫ్యాక్టరీ నిర్వాహకుల కార్లకు కూడా నిప్పంటించారు. దీంతో లాఠీచార్జి చేసిన పోలీసులు.. టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకోగా.. వేలాది మంది గుమిగూడటం, భారీగా పోలీసు బలగాలు రావడంతో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రూపిందర్ సింగ్ కున్నర్‌తో పాటు 40 మందిని అరెస్ట్ చేశారు. మొత్తం 107 మందిపై కేసులు నమోదు. తిబ్బీ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు బంద్ చేశారు. మార్కెట్లు మూసివేశారు. ఫ్యాక్టరీ సమీపంలో 30 కుటుంబాలు భయంతో ఇళ్లు వదిలి వెళ్లాయి.

**అడ్డదారిని అడ్డుకున్న ప్రజలు**

ఫ్యాక్టరీ ద్వారా వెయ్యి మంది వరకు ఉపాధి దొరుకుతుందని ప్రకటించినా.. పర్యావరణ క్లియరెన్స్ పత్రాలు, స్థానికుల అనుమతి లేకుండా ఫ్యాక్టరీ నిర్మించతలపెట్టారు. దీంతో నిరసనలు పెల్లుబుకడంతో రైతుల బృందంతో అధికారులు చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 17న మహాపంచాయత్‌లో ఎంఓయూ రద్దు చేయాలని రైతులు 20 రోజుల అల్టిమేటమ్ ఇచ్చారు. నాలుగు రోజుల క్రితం కంపెనీ మేనేజర్ ప్రకటన చేస్తూ.. రాజస్థాన్ నుంచి ఇతర ప్రాంతానికి తరలించేందుకు నిర్ణయించామని తెలిపారు. అయితే ఇది అధికారికంగా వెలువడకపోయినప్పటికీ.. కంపెనీ యాజమాన్యమే ప్రకటన చేయడం, సీఎస్‌కు కూడా లేఖ రాయడంతో రైతుల విజయంగా రైతు సంఘాలు భావిస్తున్నాయి. కేసులన్నీ ఉపసంహరించేదాకా ఈ పోరాటాలు కొనసాగుతాయని కిసాన్ సంఘాలు ప్రకటించాయి.

**ఇది ప్రజా విజయం : కిసాన్ సభ**

కిసాన్ సభ జిల్లా కార్యదర్శి, టిబ్బి ఉద్యమ స్థానికుడు మాంగేజ్ చౌదరి మాట్లాడుతూ..ఈ విజయం టిబ్బి ప్రజలు, రైతులు, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చెందుతుందని అన్నారు. నిరసన స్థాయిని చూసి, ఫ్యాక్టరీ యాజమాన్యం వెనక్కి తగ్గింది. రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని చూసింది. కానీ రైతులపై నమోదైన కేసులను ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగుతుంది.

**రాష్ట్రంలో నిర్మించబోం : ఫ్యాక్టరీ మేనేజర్**

రాజస్థాన్ వెలుపల ప్లాంట్‌ను తరలించడం గురించి ఫ్యాక్టరీ యాజమాన్యం, పరిపాలన నుండి ఎటువంటి అధికారిక నోటిఫికేషన్ లేదా లేఖ జారీ కాలేదు. కానీ ఫ్యాక్టరీ మేనేజర్ జెపి శర్మ మాట్లాడుతూ.. ఈ ప్లాంట్‌ను రాష్ట్రంలో నిర్మించబోమని ధృవీకరించారు. టిబ్బిలోని రతిఖేడ ప్రాంతంలో ప్రతిపాదిత ఇథనాల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకూడదనే నిర్ణయాన్ని తెలిపారు. ఇది ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ పంపినట్లు వెల్లడిరచారు. అదేవిధంగా హనుమాన్‌ఘడ్ జిల్లా కలెక్టర్‌కు కూడా పంపినట్లు చెప్పారు.

## నిర్లక్ష్యం వద్దు

వారు ప్రపంచంతో పోటీ పడాలని ఆలోచనతో మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదిగేందుకు 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం అన్నారు. మానవ సంపద సృష్టించడం కీలకం తద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున సంపద సమకూరుతుంది అని డిప్యూటీ సీఎం వివరించారు. విలువైన మానవ సంపదను సృష్టించేందుకు విద్యారంగంపై ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతుంది అన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం, న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా విద్యార్థులకు మంచి ఆరోగ్యం అందించి విలువైన మానవ వనరులు సృష్టించాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మొదలు అధికారులు అందరూ విద్యాసంస్థలను పర్యవేక్షించి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి ఈ కార్యక్రమం పక్కాగా జరిగితే అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఏదైనా సంఘటన జరిగితే అందుకు ఇన్చార్జి అధికారిని బాధ్యునిగా చేస్తామని స్పష్టం చేశారు. గోదాముల్లో వస్తువులను కుక్కినట్టుగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను నమోదు చేసుకుంటున్నారు ఇకనుంచి ప్రైవేటు విద్యాసంస్థలకు ఉండాల్సిన అర్హతలు, సౌకర్యాలపై ఒక చెక్ లిస్ట్ పెట్టుకొని అవన్నీ ఉంటేనే అధికారులు అనుమతులు ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. సౌకర్యాలు లేని విద్యాసంస్థలను అప్గ్రేడ్ చేసుకోవాలని వెంటనే తెలియజేయండి వచ్చే విద్యా సంవత్సరానికి వారు ఆ రకంగా ఏర్పాటు చేసుకుంటారని డిప్యూటీ సీఎం అని తెలిపారు. సంక్షేమ రంగంపై ప్రభుత్వం స్పష్టంగా ఉంది సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న బిల్లులను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రతి మూడు నెలలకు బిల్లులు సిద్ధం చేసుకుని రాకపోతే సంబంధిత కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని ఇప్పటికే చెప్పినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యాసంస్థల అద్దెలు, మెస్, కాస్మోటిక్స్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం అన్నారు. గిరిజనులకు సమగ్ర వ్యవసాయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరి జలవికాసం పథకాన్ని తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. అటవీ భూల హక్కుల చట్టం కింద భూములు పొందిన రైతులకు ఉచితంగా సోలార్ విద్యుత్తు, పంపుసెట్లు, డ్రిప్పు, ప్లాంటేషన్ సౌకర్యాలు కల్పిస్తాం అధికారులు ప్రతిపాదనలను వేగంగా పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకోవాలని గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున వినియోగంలోకి తెచ్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు

## మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

- గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
- సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు



**ములుగు, డిసెంబర్24 (జనంసాక్షి) :** మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గద్దెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

# బ్యాంకర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి

- శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్




**వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 24 (జనంసాక్షి):** రైతులకు పంట రుణాలతో పాటు, పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి, పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరుకు బ్యాంకర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2025-26 సెప్టెంబర్ త్రైమాసిక బ్యాంకర్లతో జరిగిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ మీటింగ్ (డీసీసీ) సమావేశంలో డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేటు రంగం బ్యాంకులు సామాజిక భాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఖచ్చితంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా క్రెడిట్ యాక్షన్ పై ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాంకులు వారీగా, పథకాలు వారీగా మైక్రో లెవల్ లో సమీక్షించటం జరుగుందని, బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. ప్రయివేటు సెక్టార్ బ్యాంకులన్నీ ప్రాధాన్యత రంగాలకు రుణాలు అందించాలని, విద్య రుణాలపై చొరవ చూపాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద బ్యాంకులు విరివిగా రుణాలు కల్పించాలని అన్నారు. జిల్లాలో అర్హులైన వారిని పీఎం ఎస్ బివై, పీఎం జేజే బివై పథకాలలో సామాజిక భద్రత బీమా కొరకు నమోదు చేయాలన్నారు. మహిళ సంఘాలు ఆర్థిక పురోగాభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అన్నారు. బిబిజినెస్ కరస్పాండెంట్ లు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకొనెలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత క్యాంప్ లు పాఠశాలల్లో నిర్వహించాలని, ప్యాధాన్యత రంగాల్లో అందించే బ్యాంక్ రుణాలను పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు బ్యాంకర్లు ప్రజలకు ఎలాంటి సహకారాలు అందించారో వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (25-26) రూ. 9274 కోట్ల రూపాయలను లక్ష్యంగా ఎంచుకోగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు రూ.7169 కోట్లను రుణాల రూపంలో ఇచ్చారని, 77.30 శాతం లక్ష్యాన్ని సాధించామని ఎల్డీఎం హావేలి రాజు వివరించారు. పంట రుణాలకు గాను 1918 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా సెప్టెంబర్ వరకు 990 కోట్ల రూపాయలు అందించారని వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 4622 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ. 2360 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1884 కోట్ల రూపాయలకు గాను రూ. 1073 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 6702 కోట్లకు గాను రూ. 5235 కోట్లు అందించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 702 కోట్లకు గాను రూ. 510 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. విద్య రుణాల క్రింద 220 మంది విద్యార్థులకు 29 కోట్లు మంజూరు, పీఎంఈజిపి పథకం క్రింద 50 యూనిట్లకు గాను 30 యూనిట్లు మంజూరు, ప్రధానమంత్రి ముద్ర లోన్ క్రింద ఈ సంవత్సరం 8505 యూనిట్లకు 134 కోట్లు అందించినట్లు, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ క్రింద 97 వ్యవసాయ పరిశ్రమల కు 148 కోట్లు మంజూరు, నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ క్రింద రూ. 422 కోట్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు ఆర్ హెచ్ కమలాకర్, ఆర్బీఐ ఏజీఎం రహమాన్, నాబార్డ్ ఏజీఎం రవి ,టిజిబి ఆర్ ఎం చైతన్య, డీఆర్డీఓ రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , ఇండస్ట్రియల్ అధికారి నర్సింహ మూర్తి, పశు సంవర్ధక శాఖ బాలకృష్ణ జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరిలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

- దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉండాలి
- ప్రజాప్రతినిధులందరినీ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి
- ప్రతి జిల్లాలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలి
- రవాణా శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** జనవరి 1 నుండి నెల రోజుల పాటు జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాల్లో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టాలని అందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులతో జరిగే జూమ్ సమావేశంలో పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుండి రాజధాని వరకు ఉన్న ప్రతి స్కూల్ , కాలేజి లలో రవాణా శాఖ అధికారి స్వయంగా వెళ్లి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల 20 మంది వరకు మరణిస్తున్నారని మరణాల రేటును జీరో కి తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్ఎస్-ఎస్, లయన్స్ క్లబ్,రోటరీ క్లబ్ లను భాగస్వామ్యం చేసి వారిని జనవరి 26 న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రంతో సత్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులను, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పాల్గొనేలా ఆర్టీఏ సభ్యులు ఆహ్వానించాలని సూచించారు. విద్యార్థులు ,లారీ ,స్కూల్ బస్ డ్రైవర్లు, అంబులెన్స్ డ్రైవర్లు ముఖ్యంగా డాక్టర్లను ఇన్వాల్వ్ చేయాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో రోడ్డు భద్రతా ర్యాలీలు, వాక్ థన్ లు, హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు, రిపబ్లిక్ డే వేడుకల్లో రవాణా శాఖ శకటాల ప్రదర్శన, రంగోలి పోటీలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, సీటు బెల్ట్,కంటి పరీక్షలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, పాఠశాల బస్సుల భద్రతా తనిఖీలు, పాదచారుల భద్రత అవగాహన, ఓవర్ లోడింగ్ , విద్యార్థులకు వర్క్ షాపులు తదితర కార్యక్రమాలు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమక్షంలో చేయాల్సిన కార్యాచరణ పై చర్చించాలి. చేసిన కార్యక్రమాల ఫోటోలు ,విజువల్స్ విధిగా రవాణా శాఖ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జెటిసిలు చంద్రశేఖర్ గౌడ్,రమేష్ ,శివ లింగయ్య, డిటిసిలు, ఎంవీఐలు, ఏఎంవీఐ లు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అండగా ప్రజాప్రభుత్వం

- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త
- స్పోర్ట్స్ వన్ ఎలైట్ - తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025 ముగింపు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** క్రీడాకారులకు అండగా ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. స్పోర్ట్స్ వన్ ఎలైట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యాడ్మింటన్ సంఘం సహకారంతో "తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ మల్లంపేట్, బాచుపల్లిలోని స్పోర్ట్స్ వన్ ఎలైట్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరగనుంది. పోటీలు అండర్ 13, అండర్ 15, అండర్ 17 విభాగాల్లో (బాలురు, బాలికలు) సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ ఈవెంట్లలో పోటీలు జరిగాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా అండగా వుంటుందని ఆయన అన్నారు.33 జిల్లాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ సహకారం తో క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మొత్తం రూ.2,25,000 నగదు బహుమతులు ఏర్పాటు చేశారు. ఎంట్రీ ఫీజుగా సింగిల్స్కు రూ.800, డబుల్స్ మరియు మిక్స్డ్ డబుల్స్కు రూ.1200గా నిర్ణయించారు. ఈ పోటీలు రాష్ట్ర స్థాయిలో యువ క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తాయని, భవిష్యత్ జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ కోచ్ భాస్కర్ బాబు, బీఏటీ అడ్వైజర్ లక్ష్మణ్ కోసరాజు, బీఏటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కర్రెల్ల శ్రీనివాస్ రావు, బీఏటీ మీడియా కోఆర్డినేటర్ ఏవి రమణ రెడ్డి, బీఏఎంఎండీ ట్రెజరర్ పి.వికాస్ హర్ష, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలసిల రమేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ టోర్నమెంట్లో రాష్ట్రవ్యాప్తంగా అనేక అకాడమీల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్-15, అండర్-17 బాలికల సింగిల్స్ విజేతగా చాదరం హంసిని (భాస్కర్ బాబు బ్యాడ్మింటన్ అకాడమీ), అండర్-17 బాలుర సింగిల్స్ విజేతగా శౌర్య మిశ్రా (పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ) గెలుపొందారని తెలిపారు. విజేతలకు, రన్నర్స్కు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. అతిథులు మాట్లాడుతూ ఇటువంటి పోటీలు యువ క్రీడాకారులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది అని అన్నారు.

## చాలా దాటుకుని వచ్చాను

- శివాజీ కామెంట్స్పై అనసూయ కామెంట్స్

**హైదరాబాద్, డిసెంబర్24 (జనంసాక్షి) :** హీరోయిన్ల దుస్తులపై శివాజీ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపింది. దీనిపై సామాజిక మాధ్యమాల వేదికగా కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో బుధవారం శివాజీ ప్రెస్మీట్ పెట్టి, తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తూ, తాను నటి అనసూయను ఏమీ అనలేదని ఆమె అనవసరంగా ఇందులోకి వచ్చారని అన్నారు. దీనిపై అనసూయ స్పందించారు. ఈ మేరకు సోషల్మీడియాలో వీడియోను పంచుకున్నారు.'త్వరలోనే మీ రుణం తీర్చుకునే అవకాశం నాకు కూడా రావాలని కోరుకుంటున్నా' అని తనని ఉద్దేశిస్తూ నటుడు శివాజీ చేసిన తాజా వ్యాఖ్యలపై నటి అనసూయ ఘాటుగా స్పందించారు. చాలా సందర్భాల్లో చాలా దాటుకుని వచ్చాను. మీ సపోర్ట్ నాకు అక్కర్లేదు. నన్ను నేను ఎలా రక్షించుకోవాలో నాకు తెలుసని అన్నారు. ఇటీవల నేను ఓ వస్త్ర దుకాణం ఓపెనింగ్కు వెళ్లాను. అక్కడ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాను. ఆయనకు అనిపించింది చెప్పినప్పుడు నాకు అనిపించింది నేను చెప్పా. ఈరోజు ఒక్కరే కూర్చొని. బాధితుడిగా నటిస్తున్నారు. ఆయన వ్యవహారశైలి 'నార్సిసిస్ట్'లా ఉంది. దీన్నే అతి తెలివి అంటారు. ఒక్క మాటలతో చెప్పాలంటే, చేతగానితనంతో మాట్లాడుతున్నారు. అదేమంటే ఫేక్ ఫెమినిస్ట్లని మాపై ముద్రవేస్తారు' అని అన్నారు.



## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్, డిసెంబర్ 24 (జనంసాక్షి):** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# హౌం లోన్ మాఫీ కోసం భర్తను హత్య చేయించిన భార్య

- ప్రియుడు సహకారితో కలిసి హత్యకు కుట్ర
- ముగ్గురు అరెస్ట్



**మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24 (జనం సాక్షి):** హెూం లోన్ మాఫీ చేయించుకోవాలనే దురాశతో పాటు అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించాలనే ఉద్దేశంతో సొంత భర్తనే హత్య చేయించిన భార్య, ఆమె ప్రియుడు, మరో సహకారి వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దారుణ ఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటుచేసుకుని జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కే సముద్రం మండలం బోడమంచ తండాకు చెందిన బోడబాలోజీ (45), భూక్య విజయ (40), గూడూ మండలం రాజన్పల్లికి చెందిన ధర్మారపు భరత్ (28) నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు భూక్య ఈరన్న (45) బోడమంచ తండాకు చెందిన రైతు. గత కొంతకాలంగా కుటుంబ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. అప్పులు తీర్చేందుకు తన వ్యవసాయ భూమిలో కొంత భాగాన్ని విక్రయించినప్పటికీ ఇంకా అప్పులు మిగిలిపోవడంతో ముత్తూట్ ఫైనాన్స్ ద్వారా హెూం లోన్ తీసుకున్నాడు. ఇదే సమయంలో మృతుడి భార్య భూక్య విజయకు, అదే గ్రామానికి చెందిన బోడబాలోజీతో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగుతోంది. లోన్ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ లోన్ మాఫీ అవుతుందనే విషయాన్ని నిందితుడు బోడబాలోజీ, అతని పరిచయస్తుడైన ఆర్.ఎం.పి ధర్మారపు భరత్ ద్వారా తెలుసుకున్నారు. దీంతో భూక్య వీరన్నను హత్య చేసి, దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి హెూం లోన్ మాఫీ చేయించుకోవాలని ముగ్గురు కలిసి పథకం రచించారు. డిసెంబర్ 22న రాత్రి మద్యం సేవిద్దామని చెప్పి భూక్య వీరన్నను తండా బయట ఉన్న తూము పామాయిల్ తోట వద్దకు తీసుకెళ్లారు. మద్యం సేవించిన అనంతరం ముందుగా నిర్ణయించిన పథకం ప్రకారం బోడ బాలోజీ తనతో తెచ్చుకున్న ఇనుప రాడ్తో వీరన్న తల వెనుక భాగంలో బలంగా కొట్టాడు. నేలకూలిన వీరన్నను ధర్మారపు భరత్ టవల్తో ముక్కు, నోరు మూసి శ్వాస ఆడకుండా చేసి హత్య చేశాడు. హత్య అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చూపించేందుకు బెరువాడ వెళ్లే రోడ్డుపక్కన తూము సాయి దినేష్కు చెందిన పొలంలో మృతదేహాన్ని మోటార్ సైకిల్తో సహా పడవేశారు. పోస్టుమార్టం నివేదిక, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ పరిశీలనతో పాటు విచారణలో నిజాలు వెలుగులోకి వచ్చాయి. సంఘటన తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసును ఛేదించిన కేసముద్రం సీఐ వై. సత్యనారాయణ, ఎస్సైలు కె. క్రాంతి కిరణ్, పీ. నరేష్, సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పీ. శబరీష్ ప్రత్యేకంగా అభినందించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారం

- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చిరుతల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రధానంగా కామారెడ్డి, మెదక్, మహబూబ్నగర్, నల్గొండ జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో తరచుగా చిరుత సంచరిస్తుండంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచిరిస్తున్న గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లాలన్నా, రాత్రుళ్లు ఇళ్లలో నుంచి బయటకు వెళ్లాలంటేనే స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చిరుత ఎప్పుడు, ఎక్కడి నుంచి వస్తుందో తెలియక ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకున్న బిక్కుబిక్కుమంటూ ప్రజలు గడుపుతున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. రాత్రి ఓ బండపై ఉన్న చిరుతను అటువైపు వెళ్తున్న కొందరు సెల్ఫోన్లో చిత్రీకరించారు. గ్రామంలో చిరుత కనబడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. రుద్రంగి, మర్రిమడ్ల, మనాల ప్రాంతంలో చిరుతలు ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు ధృవీకరించారు. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వీలైనంత తొందరగా చిరుతను బంధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఒంటరిగా వెళ్లరాదన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్



**తిరువనంతపురం, డిసెంబర్24 (జనంసాక్షి) :** మలయాళ చిత్ర దర్శకుడు, మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్ అయ్యారు. మహిళపై లైంగిక వేధింపుల కేసులో ఆయన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు . అయితే, కాసేపటికే అతను బెయిల్పై విడుదలైనట్లు చెప్పారు. ఇటీవలే జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ కేరళ కోసం మలయాళ చిత్రాలను ఎంపిక చేసే పక్రియ కోసం కుంజు ఓ హోటల్లో బస చేశారు. ఆ సమయంలో ఓ మహిళను కుంజు లైంగిక వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఈ నెల ఆరంభంలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కుంజు పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఆ సమయంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ కేసులో కుంజు ఇప్పటికే కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందడంతో.. అతన్ని విడుదల చేశారు.

# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

- దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్

**వాషింగ్టన్, డిసెంబర్24 (జనంసాక్షి) :** హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్టిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు.

విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు. హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న, మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు. హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## దిల్ సే సలాం...!!

యుగాల అణచివేతా..
తరాల పెత్తనమూ..
శతాబ్దాల ఆదిపత్యమూ..
దశాబ్దాల దౌర్జన్యాల్లోమగ్గి
ఎత్తు పల్లాల్లేని
సమాజ నిర్మాణంకోసం
కలగని సాగించిన
నిరంతర నిరీక్షణ ఇది...

ఇవ్వాల్టికి..
అవును సరిగ్గా ఇవ్వాల్టికి..
ఈ 2025,డిసెంబర్ 22కు
వొక కొలిక్కి వచ్చినట్లున్నది...

బానిస సంకెళ్ళు తెంచుకొని
మన ఆలూరు జనంలోంచి
సకల అహంకారాలపై
ఉప్పెనలా వొక అల
ఎగిసివచ్చిందా ఇన్నాళ్లకు...

ఊరుమ్మడి బతుకుల్ని
ఛిద్రం చేసిన
ఆటవిక గడి గుండెలు పేల్చినోన్ని..
మనసుకు నచ్చినోన్ని...

తల చెడిన నియంతలతో
తలపడి కలబడి లేచి
తొడగొట్టి సవాలు విసిరినోన్ని..
ఓ పేదింటి బిడ్డను...

మా వెంట నడిచే
నాయకుడవు నువ్వని..

ఎన్నుకోవడంలోని
అపురూప ఆనందాన్ని
ఆ జన సామాన్యం
అనుభవించే భాగ్యానికి
ఇన్నేళ్లకు నోచుకోవడం..

వొక గొప్ప చారిత్రిక
విజయం కాకపోతే మరేమిటిది??

భారీ మెజారిటితో
దిగ్విజయాన్ని స్వంతం చేసుకుని
ప్రతిష్టాత్మక ప్రథమపౌరుడిగా
జన హృదయ సింహాసనాన్ని
అధిరోహించిన కృషీ వలుడు..

లెజెండరీ నవ యువకిషోరం..
ఉలిగేపల్లి నర్సింహులుకు
జేజేలు పలుకుదాం!
ప్రజా విజయాన్ని
గొంతెత్తి గానం చేద్దాం!!

జనవిజయానికి
స్వాగతం పలుకుదాం!!!

పేదల బతుకుల్ని
కయ్యాలపాల్ జేసీ..
పాచికలాటలజి
జూదం ఆడి..

రక్త దాహపు రాజ్యమేలిన
అయ్యలు పన్ని పరిచిన
దొమ్మితగవుల వలలచిక్కి..
తెగని పంచాయతీ తాకట్ల
తలలు తెగిన వేదనల్లోంచి..

చెరవీడిన జనవేడుకల
చరిత్ర పునర్నిర్మాణానికి
కొత్తదారులు వేస్తున్న
నడిగడ్డ గ్రామ ప్రజలకు
దిల్ సే సలాం...!!!!

**డాక్టర్. ఇక్బాల్ పాషా**
**9440775732**


## పక్షులు

కాయితాలకొమ్మల మీద నా
అక్షరాలపక్షులు
సమరవీరుల అమరయోధుల
సిద్ధాంతాల్ని
పాటలుగా పాడుకుంటూ
నిశ్శబ్దాన్ని నరుక్కుంటూ
మాయదారివ్యవస్థకి అదేం
పోయేరోగమో కానీ
నా పక్షుల చుట్టూ ఊచల్ని ఉంచింది
ఆంక్షల్ని విధించింది
నోళ్ళు తెరవకండని శాసించింది
నా పక్షులకు భయం లేదు
ఒకటే ఆలోచన
ఊచల ఊపిరి ఆర్పుదామని
ఉక్కుముక్కుల్తో ఎదిరిద్దామని
దిక్కుల్లోకి ఎగురుదామని

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

# భారత రాజ్యాంగమే భారతీయుల కన్నతల్లి

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెజార్టీ దేశాలకి నేటి డిసెంబర్ 25కి ఒక ప్రత్యేక చారిత్రక సందర్భం నెలకొన్నది, అది ఏంటనగా విశ్వం లోని మెజార్టీ దేశాలు ఎక్కువగా క్రిస్టియానిటి మతాన్ని పాటించడం వల్ల ఆ మతాన్ని స్థాపించిన యేసు క్రీస్తు డిసెంబర్.25 న జన్మించడం మూలంగా క్రిస్టియానిటీ మతాన్ని నమ్మే అన్ని దేశాలు కూడా జీసస్ జన్మదినన్ని నేడు అంగరంగ వైభవంగా జరుపుకుంటాయనే విషయం జగమెరిగిన సత్యం. ఆనాటి రోమన్ చక్రవర్తుల అరాచక పాలనకి వ్యతిరేకంగా బానిసలైన యూదులని విముక్తులను చేసి వారిని సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా బలవంతులను చేయడానికి, బానిసలైన యూదులని పాలకులుగా చేయడానికి ఏసుక్రీస్తు పోరాడినాడు. అంతేకాకుండా ప్రపంచ మానవాళికి ప్రేమ కరుణ మానవత్వం నైతిక విలువల ఔన్నత్యాన్ని చాటి చెప్పాడు జీసస్. శాంతియుత మార్గంలో పోరాడి అరాచక పాలన చేస్తున్న నాటి రోమన్ ప్రభువులపై యేసుక్రీస్తు తిరుగుబాటు చేసి, వెట్టి చాకిరి బానిసత్వం నుండి యూదులని ఇతర తక్కువ జాతులని విముక్తి చేశాడు. అందుకే ఆయన స్థాపించిన క్రైస్తవ మతాన్ని నమ్మే ప్రపంచ క్రిస్టియానిటీ ప్రజలు డిసెంబర్.25 ఐన జీసస్ జన్మదినన్ని ఘనంగా జరుపుకోవడం గమనర్హం. అయితే భారతదేశంలో మాత్రం డిసెంబర్.25 కి చాలా చారిత్రక ప్రాముఖ్యత నెలకొన్నది అది ఏమిటంటే భారతదేశంలో 2000 సంవత్సరాల పైగా మనువు రాసిన మనుస్మృతి గ్రంథం ఆధారంగానే భారతదేశ పాలన కొనసాగుతుండేది. ఆ మనుస్మృతికి మరొక పేరే మనుధర్మ శాస్త్రం.అట్టి మనుస్మృతిని ఆధారంగా చేసుకుని భారతదేశంలో హిందూవర్ణ వ్యవస్థలో ఉన్న 10% అగ్రవర్ణాలు అనగా మరి ముఖ్యంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు 90% ఉన్న శూద్రులైన అతిశద్రులైన పంచములైన బీసీ, ఎస్సీ, ఎస్టీలను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అనగ తొక్కుతూ, దోపిడీ చేసి మెజార్టీ ప్రజలైన దేశ నిర్మాతలైన మూలవాసులైన అణగారిన వర్గాలని అగ్రవర్ణాల కబంధహస్తాల్లో పెట్టుకుని పీడితులైన బీసీ ఎస్సీ ఎస్టీ లకు స్వేఛ్ఛా సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర హక్కులు లేకుండా బానిసలుగా వెట్టి చాకిరి చేసే మరమనుషులుగా చూశారు. ఆ మనుస్మృతి మూలంగా హిందూవర్ణ వ్యవస్థలోని 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు, అన్ని వర్గాల స్త్రీలకి చదువుకునే హక్కు లేదు. అగ్రవర్ణ స్త్రీలు వంటగదికి, పడకగదికి మాత్రమే పరిమితం చేశాయి మనస్మృతిలోని నిబంధనలు. అదేవిధంగా అగ్రవర్ణాలచేత దుఃఖితులైన బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాన్ని పాలించే హక్కు లేదు, ఖడ్గాని పట్టుకుని హక్కు లేదు, భూమిపై హక్కు లేదు ఇలా




సమస్త రంగాల్లో అణగారిన వర్గాలని వెట్టి చాకిరీ చేసే నిబంధనలు తప్ప ప్రజాస్వామ్య భావాలతో స్వేఛ్ఛా సమానత్వ సోదరభావంతో జీవించే హక్కు లేదు. మరి ఈ మెజార్టీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీల పని ఏంటి అంటే అగ్రవర్ణాలైన బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకి సేవ చేయడమే అణగారిన వర్గాల జీవన విధిగా మనుస్మృతి పేర్కొన్నది. అంతేకాదు పంచములైన దళితులని మనుస్మృతి ఘోరంగా శిక్షించింది. అది ఎలా అనగా దళితులకి మూతికి ముంత, ముడ్డికి చీపురు, మెడలో గంట, శరీరం అంతా కూడా మసి పూసి అందవికారంగా ఉండేలా చేసింది. అంతేకాదు దళితులు చదువుకునే హక్కు లేదు, బ్రాహ్మణులు చదివే వేదాలని వినిన, చదివిన ఏ రూపంలో జ్ఞానాన్ని అభ్యసించే ప్రయత్నం చేసిన దళితుల చెవులలో సీసం పోసి, నాలుక తెగ కోసి అనేక చిత్రహింసలకు గురి చేసింది నాటి అగ్రవర? హిందూ సమాజం. ఇలా శూద్రులైన బీసీ లకి, పంచములైన దళితులకి, ఆదివాసులకి ఉన్నటువంటి క్రూరమైన శిక్షలు ప్రపంచంలో ఏ మానవాళికి కూడా అలాంటి అరాచకపాలనని అందించలేదు ఆయా దేశ పాలకులు.

ఒక్క భారతదేశంలో మాత్రమే ఏ దేశంలో లేనట్టి మనుస్మృతి ఆధారంగా హిందూ మతంలోనే కుల వ్యవస్థని ఏర్పాటు చేసి అగ్రవరా?లు ప్రపంచ చరిత్రనే మరువలేని విధంగా మానవతా నైతిక విలువలకి మచ్చ తెచ్చే విధంగా అనాగరికమైన అప్రజాస్వామికమైన కఠిన నిబంధనలను అణగారిన వర్గాలను శిక్షించడానికి మనుస్మృతిలో అగ్రవర్ణ పాలకులు ఆనాడు పెట్టడం జరిగింది. ఇలాంటి దుర్భరమైన పరిస్థితులలో భారతదేశంలో ఉన్న అగ్రవర్ణ పురుషాదిత్య సమాజాన్ని దిక్కరించి అణగారిన వర్గాలని విముక్తి చేసి భారతీయ సమాజాన్ని ప్రజాస్వామీకరించడానికి పీడితులైన బీసీ ఎస్సీ ఎస్టీలకు మరియు అన్ని వర్గాల స్త్రీలకి స్వేఛ్ఛా సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలని ఇవ్వడానికి దేవుని వలె మానవ రూపంలో వచ్చిన వ్యక్తి ఒక్క డా. బాబా.సాహెబ్ భీమ్ రావు అంబేడ్కర్ మాత్రమే. క్రీస్తుపూర్వం లో ఉన్న బుద్ధుని ఆదర్శ విలువలని సామ్రాట్ అశోక మహారాజ్ పాలనని స్ఫూర్తిగా తీసుకొని ఛత్రపతి సాహు మహారాజ్ సహకారంతో మహాత్మా జ్యోతిరావు ఉద్యమ స్ఫూర్తితో అంబేద్కర్ తన జీవితకాలం ఎన్నో అవమానాలని, దాడులను ఎదుర్కొని భారతదేశానికి తిరుగులేనటువంటి సజీవమైన భారత రాజ్యాంగ గ్రంథాన్ని అందించి భారతదేశంలో మానవతా నైతిక విలువలకి ప్రజాస్వామ్యానికి ప్రాణం పోశాడు. అందులో భాగంగానే వేల సంవత్సరాలుగా భారతదేశంలో ఉన్న కుల, మత అసమానతలని రూపుమాపడానికి అడ్డుగా ఉన్నటువంటి మనువు రాసినటువంటి మనుస్మృతి గ్రంథాన్ని డిసెంబర్.25.1927లో మహాడ్ ఉద్యమంలో భాగంగా మహారాష్ట్రలో కాల్చిపడేసి ఆ విధంగా తన నిరసనను తెలియజేసి, హిందూ అగ్రవర? పాలకులు ఏర్పాటుచేసిన అసమానత వ్యవస్థని భూస్థాపితం చేశాడు. అందులో భాగంగానే 1946 లో భారత రాజ్యాంగ ప్రవేశికలోకి వెళ్లే వరకు అంబేద్కర్ అగ్రవర? పాలకులతో అలుపెరుగని విరోచితమైన పోరాటం చేసి విశ్వ మానవాళికి అవసరమయ్యే ఆదర్శవంతమైన భారత రాజ్యాంగాన్ని రచించి, తద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న మనుస్మృతిని కాలగర్భంలో కలిపాడు అంబేద్కర్. డిసెంబర్ 25 న మనుస్మృతి గ్రంథాన్ని తగలబెట్టి బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ఖండించి నేను చట్టాన్ని కాల్చలేదు బానిసత్వాన్ని అణచివేతని కాల్చి వేసినానని అంబేద్కర్ అభివరి?ంచాడు. అందులో భాగంగానే భారత రాజ్యాంగ రూపంలో ఆర్టికల్.14 ద్వారా సమానత్వాన్ని, ఆర్టికల్.15 ద్వారా వివక్షని, ఆర్టికల్.17 ద్వారా అంటారనితనన్ని అన్ని రంగాల్లో నిర్మూలించాడు. అంబేద్కర్ చేసిన మనుస్మృతి దహన దినమైన డిసెంబర్.25 న అంబేద్కరైట్ సంఘాలు ప్రతి సంవత్సరం మనుస్మృతి దహన దివాస్ గా జరుపుకుంటాయి. అంబేద్కర్ చేసిన ఇలాంటి ఎన్నో సాహసోపేత పోరాటాలు దళిత బహుజనలకి ప్రేరణనిచ్చాయి. అంబేద్కర్ చేసిన మనుస్మృతి దహనం అనేది అణచివేతకు వ్యతిరేకంగా మానవత్వాన్ని కాపాడడం కోసం ధర్మాన్ని కాపాడడం కోసం సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య రక్షణ కోసం చేసిన కార్యక్రమంగా చూడాలి తప్ప, అగ్రవర్ణాలకి అంబేద్కర్ వ్యతిరేకం కాదు. హిందూ అగ్రవర్ణాలు తీసుకొచ్చిన అణచివేతకి కుల,మత అసమానతలకి వెట్టి చాకిరికి అగ్రవరా?లు తీసుకొచ్చిన సైద్ధాంతిక అసమానత విలువలకి అంబేద్కర్ వ్యతిరేకిగా నేటి సమాజం చూడాలి.

అంబేద్కర్ ఉద్యమానికి కొనసాగింపులో భాగంగానే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తన తీసుకురావడానికి అది రాజ్యాధికారం ద్వారానే సాధ్యమవుతుంది కాబట్టి కాన్షీరాం అంబేద్కర్ భావజాలాన్ని ఉత్తరప్రదేశ్ కేంద్రంగా విజయం సాధించగా, తెలంగాణ రాష్ట్రంలో కూడా మహనీయులైన పూలే అంబేద్కర్ కాన్షీరాం ల ఉద్యమాన్ని పునర్జీవంపచేసి కొనసాగింపునిస్తూ భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పడం కోసం, ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డా. విశారదన్ ఎంమహారాజ్ అనేక పాదయాత్రలు, రథయాత్రలు చేస్తూ తెలంగాణలోని అన్ని సామాజిక వర్గ ప్రజలకి రాజ్యాంగ విశిష్టతని తెలియచెప్పుతూ, రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలనే తమ పార్టీ మేనిఫెస్టోగా పెట్టుకోని విశారదన్ మహారాజ్ గత 15 సంవత్సరాలుగా మహనీయుడైన అంబేద్కర్ భావజాలాన్ని తెలంగాణలోని గడపగడపకి, గుండె గుండెకి పరిచయం చేస్తూ భారత రాజ్యాంగమే భారతీయులకు హీరో అని తెలియజేస్తూ, దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను చెప్పడం కోసం ఐదు వేల కిలోమీటర్ల, పదివేల కిలోమీటర్ల, నేడు ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర పేరుతో సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వం కోసం విశారదన్ మహారాజ్ పూలే అంబేద్కర్ కాన్షీరాం ల ఉద్యమ సూర్తితో పోరాటం చేయడం గమనర్హం. అంతిమంగా అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగ మార్గంలోనే భారతీయుల జీవన విధానం ఉన్నది. ఇంకా లోతుగా చెప్పాలంటే నేడు భారత రాజ్యాంగమే భారతీయ సంప్రదాయంగా నడుస్తున్నది. కాబట్టి భారత రాజ్యాంగాన్ని మనం రక్షించుకుంటే రాజ్యాంగమే భారతీయ పౌరులకి కుల,మతాలకతీతంగా ఎటువంటి వివక్షతలు చూపకుండా ప్రతి పౌరునికి సామాజిక న్యాయం జరిగేలా అన్ని రంగాల్లో సమాన వాటా దక్కేలా భారత రాజ్యాంగం మనల్ని రక్షించుకుంటది. కాబట్టి అట్టి మహోన్నతమైన మహనీయులు అంబేద్కర్ మనకు గొప్ప కానుకగా ఇచ్చిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకి భారత రాజ్యాంగాన్ని అందివ్వడమే నేటి మన బాధ్యత ఇట్టి సత్యాన్ని కుల, మతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా, పార్టీలకతీతంగా మేధావులు విద్యావంతులు సామాన్య ప్రజలు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.



**పుల్లెంల గణేష్**
**ధర్మ సమాజ్ పార్టీ**
**బి స్టడీ, రీసెర్చ్ టీం రాష్ట్ర ఇంచార్జ్**
**9553041549**

# కార్యకారణ సిద్ధాంతంతో ప్రపంచాన్ని మార్చిన బుద్ధుడు

బుద్ధుడు ప్రపంచ చరిత్రలో కేవలం ఒక మతబోధకుడిగా లేదా ఆధ్యాత్మిక నాయకుడిగా మాత్రమే నిలిచిపోలేదు. ఆయన ఒక విశిష్టమైన వైజ్ఞానిక దార్శనికుడు. ఆయన చెప్పిన ఆలోచనలు కాలానికి అతీతంగా మానవ మేధస్సును ప్రభావితం చేశాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది తాత్వికులు, రచయితలు, రాజకీయ నాయకులు, సామాజిక సంస్కర్తలు, విప్లవకారులు బుద్ధుని బోధనల నుంచి ప్రేరణ పొందారు. అంతేకాదు, అనేక మంది శాస్త్రవేత్తలు, పరిశోధకులు కూడా ఆయన ఆలోచనల నుంచే తమ దారిని వెతుక్కున్నారు. బుద్ధుడు ప్రతిపాదించిన అనేక సిద్ధాంతాలలో అత్యంత కీలకమైనది కార్యకారణ సిద్ధాంతం. ఏ కార్యమైనా సరే దానికి తప్పకుండా ఒక కారణం ఉంటుందని, ఆ కారణాన్ని తెలుసుకున్నప్పుడే దాన్ని మార్చడం లేదా నివారించడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టంగా చెప్పారు. ఈ సూత్రమే ఆయనను వైజ్ఞానిక దృష్టితో ఆలోచించిన మహానుభావుడిగా నిలబెడుతుంది. రెండున్నర వేల సంవత్సరాల క్రితమే, మానవ విజ్ఞానం ఇంకా బాల్యదశలో ఉన్న కాలంలో, ఇటువంటి లోతైన ఆలోచనను ప్రతిపాదించడం అసాధారణమైన విషయం.



నేటి ఆధునిక శాస్త్ర ప్రపంచం మొత్తం ఈ కార్యకారణ సూత్రం చుట్టూనే తిరుగుతోంది. బుద్ధుడు ప్రపంచంలో దుఃఖం ఉన్నదని, దానికి కారణం ఉన్నదని, కారణం ఉన్నందున నివారణ కూడా సాధ్యమేనని చెప్పారు. ఈ ఆలోచనా ధోరణినే తర్వాతి కాలంలో కారల్ మార్క్స్ సామాజిక రంగానికి అన్వయించారు. ప్రపంచంలో పేదరికం, అసమానత, అణచివేత ఎందుకు ఉన్నాయో కారణాలను గుర్తించి, వాటిని తొలగించే మార్గాలను అన్వేషించడమే సమాజ మార్పుకు దారి తీస్తుందని ఆయన వివరించారు. ఆధునిక వైద్య శాస్త్రం కూడా ఇదే మార్గాన్ని అనుసరిస్తుంది. రోగం ఉంటే దానికి కారణం ఉంటుంది. ఆ కారణం సూక్ష్మజీవులు కావచ్చు, వంశపారంపర్య లక్షణాలు కావచ్చు, జీవనశైలి కావచ్చు. కారణం గుర్తిస్తే చికిత్స సాధ్యమవుతుంది. ఈ సూత్రమే వైద్యశాస్త్రానికి మూలం. ఇదే విధంగా భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం వంటి అన్ని శాస్త్రాలు కూడా కార్యకారణ సంబంధాల మీదనే ఎదిగాయి.

2.బౌద్ధమతం ప్రపంచ చరిత్రలో ఒక నిర్దిష్ట కాలంలో, నిర్దిష్ట భౌగోళిక పరిధిలో ప్రారంభమై, కాలక్రమంలో ఖండాంతరాలకు వ్యాపించిన ఒక మహత్తర ఆలోచనా ప్రవాహం. బౌద్ధమతం ప్రారంభమైన కాలం క్రీస్తుపూర్వం ఆరో శతాబ్దం. సుమారు క్రీస్తుపూర్వం 563 సంవత్సరంలో లుంబినిలో జన్మించిన సిద్ధార్థుడు, కఠిన తపస్సు తరువాత క్రీస్తుపూర్వం 528 ప్రాంతంలో బోధ్‌గయలో జ్ఞానోదయం పొందిన తర్వాత బుద్ధుడిగా ప్రసిద్ధి చెందాడు. జ్ఞానోదయం అనంతరం ఆయన మొదటి ఉపదేశాన్ని సారనాథ్‌లో ఇచ్చాడు. అదే సంఘటనతో బౌద్ధమతానికి అధికారిక ఆరంభం జరిగింది.

బౌద్ధమతంలో ప్రధానంగా నాలుగు ఆర్యసత్యాలు కేంద్రంగా ఉంటాయి. ప్రపంచంలో దుఃఖం ఉంది అనే అవగాహనతో బౌద్ధ తత్వం మొదలవుతుంది. ఆ దుఃఖానికి కారణం ఉందని, ఆ కారణం తృష్ణ అని, తృష్ణ నివారణతో దుఃఖ నివారణ సాధ్యమని, ఆ నివారణకు మార్గం ఉందని బుద్ధుడు వివరించాడు. ఆ మార్గమే అష్టాంగ మార్గం. సమ్యక్ దృష్టి, సమ్యక్ సంకల్పం, సమ్యక్ వాక్కు, సమ్యక్ కర్మాంతం, సమ్యక్ ఆజీవనం, సమ్యక్ వ్యాయామం, సమ్యక్ స్మృతి, సమ్యక్ సమాధి అనే ఎనిమిది అంశాలు కలసి అష్టాంగ మార్గంగా పిలవబడతాయి. వీటితో పాటు అనిత్యత, అనాత్మ, దుఃఖం అనే మూడు లక్షణాలు బౌద్ధ తత్వానికి పునాది.

బౌద్ధమత వ్యాప్తిలో అశోక చక్రవర్తి పాత్ర అత్యంత కీలకం. క్రీస్తుపూర్వం 268 నుంచి 232 వరకు పాలించిన అశోకుడు కళింగ యుద్ధానంతరం బౌద్ధమతాన్ని స్వీకరించి, దానిని రాజాశ్రయంతో ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేశాడు. ఆయన కాలంలోనే బౌద్ధమతం భారత ఉపఖండం నుంచి శ్రీలంకకు, మయన్మార్‌కు, థాయ్‌లాండ్‌కు, కంబోడియాకు, వియత్నాంనకు, చైనాకు విస్తరించింది. తరువాతి శతాబ్దాల్లో కొరియా, జపాన్ వంటి దేశాల్లో బౌద్ధమతం బలంగా స్థిరపడింది.

నేటి గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా బౌద్ధమత ప్రభావం సుమారు 155 దేశాలలో ఉంది. ప్రపంచ జనాభాలో సుమారు 6% నుంచి 7% వరకు ప్రజలు బౌద్ధమతాన్ని అనుసరిస్తున్నారు. సంఖ్యాపరంగా చూస్తే ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మందికి పైగా బౌద్ధులు ఉన్నారు. ఆసియా ఖండం బౌద్ధమతానికి ప్రధాన కేంద్రంగా ఉంది.

దేశాల వారీగా చూస్తే థాయ్‌లాండ్‌లో సుమారు 90% ప్రజలు బౌద్ధమతాన్ని అనుసరిస్తున్నారు. మయన్మార్‌లో ఈ శాతం సుమారు 87%. శ్రీలంకలో సుమారు 70% మంది బౌద్ధులు ఉన్నారు. కంబోడియాలో ఈ శాతం 95% వరకు ఉంటుంది. జపాన్‌లో బౌద్ధ ప్రభావం సాంస్కృతికంగా బలంగా ఉండగా సుమారు 35% నుంచి 40% ప్రజలు బౌద్ధ సంప్రదాయాలతో అనుసంధానమై ఉన్నారు. చైనాలో అధికారికంగా మత గణాంకాలు ప్రకటించకపోయినా సుమారు 18% నుంచి 20% వరకు ప్రజలు బౌద్ధ ఆచరణకు దగ్గరగా ఉన్నారని అంచనా. దక్షిణ కొరియాలో సుమారు 15% మంది బౌద్ధులు ఉన్నారు. వియత్నాంలో ఈ శాతం సుమారు 14%.

భారతదేశంలో బౌద్ధమతం జన్మస్థలం అయినప్పటికీ నేటి జనాభాలో బౌద్ధుల శాతం సుమారు 0.7% మాత్రమే. అయినప్పటికీ బౌద్ధ తత్వం భారతీయ ఆలోచనా సంప్రదాయంపై చూపిన ప్రభావం అపారమైనది. తర్కం, కారణాన్వేషణ, మానవ విలువలు, అహింస, కరుణ వంటి భావనలు భారతీయ సమాజంలో బౌద్ధ ప్రభావంతో బలంగా నాటుకుపోయాయి.

కాలక్రమంలో బౌద్ధమతం థెరవాదం, మహాయానం, వజ్రయానం వంటి ప్రధాన శాఖలుగా విభజించబడింది. థెరవాదం ప్రధానంగా శ్రీలంక, మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల్లో వ్యాప్తి చెందింది. మహాయానం చైనా, కొరియా, జపాన్ ప్రాంతాల్లో విస్తరించింది. వజ్రయానం టిబెట్, నేపాల్, భూటాన్ ప్రాంతాల్లో బలంగా స్థిరపడింది. ఈ మూడు శాఖల మధ్య ఆచారాల్లో భేదాలున్నప్పటికీ మూల సిద్ధాంతాలు ఒకటే.

బౌద్ధమత ప్రత్యేకత ఏమిటంటే ఇది అంధ విశ్వాసాల మీద ఆధారపడదు. దైవక ృపకంటే మానవ ప్రయత్నానికి ప్రాధాన్యం ఇస్తుంది. ప్రశ్నించడాన్ని, పరిశీలించడాన్ని, తార్కిక విశ్లేషణను ప్రోత్సహిస్తుంది. అందుకే బౌద్ధమతం మతంగా మాత్రమే కాకుండా ఒక జీవన విధానంగా, ఒక తాత్విక దృష్టికోణంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును పొందింది. ఇలా చూస్తే బౌద్ధమతం ప్రారంభమైన కాలం నుంచి నేటివరకు 2500 సంవత్సరాలకుపైగా గడిచినా, దాని సిద్ధాంతాలు ఇప్పటికీ ప్రాసంగికంగానే ఉన్నాయి. మానవ దుఃఖానికి కారణాలను గుర్తించి, వాటి నివారణకు మార్గాలు చూపిన ఈ తత్వం ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి జీవన మార్గదర్శకంగా నిలుస్తోంది.

**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం.**

## ప్రయత్నం

రోడ్డు నదిలా పారుతుంది ఉధృతంగా
ప్రళయంగా
చేపపిల్లల్లా ఈతనేర్వని
చిన్నపిల్లలు బడి నుండి వస్తూ పడి
కొట్టుకుపోతూ
ఎన్ఆర్ఎఫ్ మిత్రుడు చూసి
పహిల్వాన్ అయ్యాడు
బాహుబలి అయ్యాడు
మానవతాపూర్వక సహాయచర్యల్లో
భాగం అయ్యాడు
ప్రకృతి
శపిస్తున్న శాసిస్తున్న
విశ్వసనీయత సన్నగిల్లని ప్రయత్నమే గెలిచింది
అవిశ్రాంత కృషే విజయమై నిలిచింది
సత్యమేవ జయతే నిన్నమాట
శ్రమేవ జయతే నేటిబాట

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

### బంగ్లాదేశ్‌లో రాజకీయహింస

# పాకిస్తాన్ కుట్రనా.. అంతర్గత సంక్షోభమా!?

**బంగ్లాదేశ్‌లో రాజకీయహింస ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. పోలీసు చర్యలు, ఎన్నికలు, భారతదేశాన్ని దోషిగా చిత్రిస్తూ... భారత జోక్యం కోసం అక్కడి మూకలు ఎదురుచూపులు చూస్తున్నాయి. కొత్త కుట్రలకు పాకిస్తాన్ రెడీగా ఉంది.బంగ్లాదేశ్ అంతా అల్లకల్లోలంగా ఉంది. ముఖ్యంగా, భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుని, పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ కలిసి కొత్త ప్రాంతీయ ఉమ్మడి సంస్థను ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు ఇటీవల బయటపడ్డాయి. ఈ విషయం దేశ రాజకీయాలపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతోంది.**



**ప్రధాన సంఘటనలు:**

ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన సంఘటనలు చాలా తీవ్రమైనవి. ప్రముఖ యువనేత హత్య జూలై 2024లో సైనిక ఉద్యోగాల కోటాలు రద్దు కోసం చేసిన ప్రదర్శనల్లో ముఖ్యమైన పాత్ర పోషించిన, షారిఫ్ ఒస్మాన్ హదీ అనే యువ నాయకుడిని ముసుగు ధరించిన దుండగులు డిసెంబర్ 12, 2025న హత్య చేశారు.. ఈ హత్య బంగ్లాదేశ్ అంతటా తీవ్ర అల్లర్లకు దారితీసింది. భారత్ మీద దాడులు: ప్రదర్శనకారులు భారత డెప్యూటీ హై కమిషనర్ నివాసంపై ఇటుకలు విసిరి, పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించి, గుంపును చెదరగొట్టారు. మీడియా, సాంస్కృతిక సంస్థలపై దాడులు చేశారు. ముఖ్యంగా దేశంలోని ప్రముఖ వార్తాపత్రికలు 'ప్రాథోమ్‌ఆలో', 'ది డెయిలీ స్టార్' కార్యాలయాలపై ఘోరమైన దాడులు జరిగాయి. 1961లో స్థాపించబడి బెంగాలీ సంగీతం, సంప్రదాయాలను ప్రోత్సహించే ప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ 'ఛ్వాయనౌత్' పై దాడి జరిగింది, 55 సంవత్సరాల సాంస్కృతిక ఆర్కైవ్స్ తీవ్రంగా నష్టపోయాయి. మీడియా సంస్థలు, సాంస్కృతిక కేంద్రాలపై ఈ దాడులు ఏకీకృత బెంగాలీ గుర్తింపుపై దాడిగా పరిగణించారు. ఈ విషయంలో అంతర్జాతీయ సంస్థలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఐక్యరాజ్యసమితి హింసను నిందించి, నిష్పాక్షిక, సత్వర విచారణకు డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్‌లో శాంతి, శాంతియుత ఎన్నికల వాతావరణాన్ని కాపాడమని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేసింది.

**పాకిస్తాన్ పాత్రనా/ అంతర్గత సమస్యలా?:**

ప్రశ్నలు చాలా ఉన్నాయి. పాకిస్తాన్, చైనా బంగ్లాదేశ్‌తో కలిసి ఒక కొత్త ప్రాంతీయ సంస్థను ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నాయని సూచనలు ఉన్నాయి. పాకిస్తాన్ డెప్యూటీ ప్రధానమంత్రి ఇషాక్ దార్ చెప్పిన ప్రకారం, ఈ కొత్త సంస్థ దక్షిణ ఆసియాలో భారతదేశం ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించబడింది. షేక్ హసీనా పాలన తర్వాత బంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ సంబంధాలు మెరుగుపడ్డాయి, పాకిస్తాన్ ప్రధానమంత్రి 13 సంవత్సరాల తర్వాత బంగ్లాదేశ్ సందర్శించాడు. అయితే, బంగ్లాదేశ్ లోని ప్రస్తుత హింసకు ప్రత్యక్షంగా పాకిస్తాన్ ప్రేరేపించిందని చెప్పే స్పష్టమైన సాక్ష్యాలు అయితే లేవు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో నిశ్శబ్దంగా ఉంది. దేశం లోపల అంతర్గత రాజకీయ అస్థిరతే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అయినప్పటికీ, ఈ కొత్త ప్రాంతీయ ఒప్పందం దేశ లోపలి రాజకీయాలను ప్రభావితం చేయడానికి అవకాశాలు ఉన్నాయి.

**మేధావుల ఆందోళన**

బంగ్లాదేశ్ మేధావి వర్గం, సివిల్ సొసైటీ చాలా ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక స్వేఛలు, మీడియా స్వాతంత్ర్యం పై ఆంక్షలు: ప్రముఖ వార్తాపత్రికల కార్యాలయాలపై, సాంస్కృతిక సంస్థలపై జరిగిన దాడులు భావం వ్యక్తీకరణ స్వేఛపై దాడిగా భావించబడ్డాయి. భద్రతా పరిస్థితి దారుణంగా ఉంది : హత్యలు, భౌతిక హింస, దాడులు విస్తరిస్తున్నందున, మహిళలు, బాలికలకు వ్యతిరేకంగా లైంగిక హింస, హిందూ యువకుడిని లించ్ చేయడం వంటి సంఘటనలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి.

**భారతదేశానికి అర్థాలు**

బంగ్లాదేశ్‌లోని పరిస్థితి భారతదేశానికి కొత్త చిక్కులను సృష్టిస్తుంది. సరిహద్దు భద్రతా ముప్పుగా మారుతుంది .బంగ్లాదేశ్‌లో అస్థిరత సరిహద్దు వెంట భద్రతా దళాలకు సవాలుగా మారవచ్చు. ప్రాంతీయ భూగోళ రాజకీయాలను చూస్తే పాకిస్తాన్, చైనా, బంగ్లదేశ్ మధ్య కొత్త ప్రాంతీయ సంస్థను ఏర్పాటు చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. ఈ కుట్ర వల్ల భారతదేశ ప్రాంతీయ ప్రాబల్యానికి ముప్పుగా పరిగణించ బడుతోంది. సాంస్కృతిక సంబంధాలు క్షీణిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో ఉమ్మడి బెంగాలీ భాష, సంస్కృతి గుర్తింపు పై అనుమానాలు... సంస్కృతిపై దాడులు జరగడం విచారకరం. చివరిగా...బంగ్లాదేశ్‌లో హింస దేశ లోపల అంతర్గత రాజకీయ సంక్షోభం. ప్రాంతీయ శక్తుల పోటీ కారణంగా ఏర్పడింది. ఇది ఒక సంక్లిష్టమైన రాజకీయ పజిల్, దీనిలో పాకిస్తాన్ యొక్క ప్రాంతీయ ప్రయత్నాలు ఒక ముఖ్యమైన భాగం. బంగ్లాదేశ్ ప్రజలు, ముఖ్యంగా యువత, ప్రజాస్వామ్యం, ఉద్యోగాలు,సమ న్యాయం కోసం పోరాడుతున్నారు. దేశం ముందుకు సాగాలంటే, పారదర్శకమైన రాజకీయ ప్రక్రియ, అన్ని పార్టీలతో చర్చ జరగాలి. అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా విచారణ నిష్పాక్షికంగా జరిపించడం ముఖ్యం. బంగ్లాదేశ్‌లోని ప్రజలు, ముఖ్యంగా యువత భవిష్యత్తు రాజకీయ స్థిరత్వం, శాంతి కోసం ఎన్నికలు శాంతి యుతంగా జరగాలి. గెలిచిన పార్టీ ఇరుగుపొరుగు దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పుకోవటం అవసరం.



**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

## కడవేరుగు గ్రామంలో వనజీవి రామయ్య సినిమా యూనిట్ సందడి



**చేర్యాల, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో మన రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా వాసి వనజీవి రామయ్య తన జీవితాన్ని మొత్తం శ్రమించి కోటి మొక్కలను నాటి కేంద్ర ప్రభుత్వం చేత పద్మశ్రీ అవార్డు పొంది పేరుగాంచిన వ్యక్తిపై తన పేరు మీదనే వనజీవి రామయ్య అనే సినిమాను నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్ర వహిస్తూ నిర్మిస్తున్న ఈ చిత్రం చేర్యాల మండలంలోని కడవేరుకు గ్రామంలో చిత్రీకరణ యూనిట్ సందడి చేశారు. బుధవారం ఆ సినిమాలో హీరోగా కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నటుడు బ్రహ్మాజీతో పలు సన్నీ వేషాలు చిత్రీకరించారు. ఈ సందరరేగా చిత్రం సినిమా నటీ నటులకు గ్రామ సర్పంచ్ తాళపల్లి రమేష్ గుప్త సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి,గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు




**మహేశ్వరం, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ సురమోని లలిత కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిప్పలపల్లి గ్రామానికి పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్ పాలన త్వరలోనే రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, చిప్పలపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర లావణ్య ప్రవీణ్, వార్డు సభ్యులు యాదగిరి, హరికృష్ణచారి, కవిత సురేష్, బాలకృష్ణ, మానస నర్సింహ, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నర్వ గురుకుల విద్యార్థినుల ఎంపిక



**మక్తల్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** నారాయణపేట స్థానిక సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో నర్వ బీసీ వెలౌరే గురుకుల పాఠశాల విద్యార్థినులు అదుతే ప్రతిభ కనబరిచారు. ఫిజికల్ డైరెక్టర్ టి. అవంతి పర్యవేక్షణలో శిక్షణ పొందిన 8 మంది విద్యార్థినులు (కె. సంగీత, ఎం. రేవతి, ఎల్. మౌనిక, సి. శ్రీ వర్షిని, కె. హారిక, ఎం. చామంతి, టి. తేజశ్రీ, పిడి అవంతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 26 నుండి 29 వరకు వరంగల్ జిల్లా పర్వతగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందరరేగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం, ప్రిన్సిపాల్ రేవతి విద్యార్థినులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అలాగే ఇటీవల మేడ్చల్‌లో జరిగిన జూనియర్ రింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్న కె. అంజలి, పి. ప్రణిత, వై. దివ్యశ్రీ, జి. ఐశ్వర్యలను కూడా ఈ సందరరేగా గౌరవించారు. విద్యార్థినుల ప్రతిభకు సహకరించిన పిడి టి. అవంతిని, లెక్చరర్ ఝాన్సీ, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా కొనియాడారు.

## శంషాబాద్‌కు ప్రత్యేక కార్పొరేషన్ జోన్ హెూదా ఇవ్వాలి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** శంషాబాద్‌కు ప్రత్యేక కార్పొరేషన్ జోన్ హెూదా ఇవ్వాలి: సీపీఐ శంషాబాద్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేయడం అన్యాయమని, వెంటనే నాలుగు డివిజన్లతో ప్రత్యేక కార్పొరేషన్ జోన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం శంషాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నర్ర గిరి మాట్లాడుతూ, అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్ వంటి కీలక మౌలిక సదుపాయాలు ఉన్న శంషాబాద్‌కు ప్రత్యేక హెూదా అవసరమని స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రత్యేక జోన్ లేకపోవడం వల్ల అభివ ృద్ధి కుంటుపడుతోందని, ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా నూతన పాలక వర్గం పని చేయాలి

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల, డిసెంబరు 24 (జనంసాక్షి) :** ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా నూతన పాలక వర్గం పని చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ బలపర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు పట్టణ కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ.కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందరరేగా ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ. మాట్లాడుతూ... గ్రామాల్లో బీజేపీపై రోజు రోజుకు నమ్మకం పెరుగుతుందన్నారు. రానున్నా ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో సైతం బీజేపీ అభ్యర్థులు ఆత్యదికంగా గెలుపోందే విధంగా ప్రతి కార్యకర్త ముందునుంచే పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏర్పాడిన గుంతలను పూడ్చివేసేందుకు నెలరోజుల్లో రోడ్ల గుంతలను పూడ్చివేసే భాద్యత సర్పంచ్ లకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఇది వరకు ఉన్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హమి పథకం పేరు మార్చడమే కాకుండా జీరామ్ జీ అని పేరుపెట్టి నూతన చట్టం కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ నూతన చట్టంతో 125 రోజుల పనిదినాలను పెంచడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నడు లేనివిధంగా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని 200 సీసీ రోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాల అభివ ృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలను రాష్ట్రం ప్రభుత్వం తామే ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తుందని ఆరోపించారు. అంతరం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...చేవెళ్ల నియోజకవర్గంలో పెద్ద మెత్తంలో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారని చెప్పారు. నూతన సర్పంచ్ ఎలాంటి పక్షపాతం లేకుండా ధర్మం కోసం నవసమాజ నిర్మాణం కోసం పని చేయాలని నూతన సర్పంచ్ లకు సూచించారు. బీజేపీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ మరింతగా విజయఢంకా మోగించాలని పిలుపునిచారు.



అనంతరం ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పలువురు బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లా రెడ్డి, రాములు, కంజర్ల ప్రకాశ్, చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తేల్లి అనంత రెడ్డి, జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, డా.మల్లారి వైభవ్ రెడ్డి, శంకర్ గౌడ్, మాణిక్య రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, చంద్రకాంత్, వాసుదేవ్ కన్నా, శేఖరౌడ్, ఆంజనేయులుగౌడ్, దయాకర్, రాంచంద్రయ్య, దయాకర్, క్రిష్ణారెడ్డి, నాగరాజు గౌడ్, నియోజకవర్గంలోని అయా గ్రామాల నూతన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిన సరిహద్దు గ్రామం

- దశాబ్దాలుగా బీటీకి నోచుకోని గణేష్ పూర్ గ్రామ రోడ్డు
- తరచుగా టెండర్లు.. ప్రారంభానికి నోచుకోని పనులు

**న్యాల్‌కల్, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** తెలంగాణ – కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు గ్రామం గణేష్ పూర్. స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన, ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పడిన ఆ పల్లె గ్రామం నేటికీ బీటి రోడ్డుకు మాత్రం నోచు కోలేకపోయింది. ప్రభుత్వాలు, పాలకులు మారిన దశాబ్దాలుగా బీటీ రోడ్డు నిర్మాణం గ్రామస్తులకు అందని ద్రాక్షగానె మారింది. తరచుగా టెండర్లు వేయడం.. పనులు చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించడం సర్వసాధారణంగా మారింది. వివిధ అవసరాల కోసం బీదర్, జహీరాబాద్, న్యాల్ కల్, తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించే గ్రామస్తులు, వాహన చోదకులు, ప్రయాణికులు అనునిత్యం నానా అవస్థలకు గురవుతున్నారు.

### కంకరతేలి ప్రమాదకరంగా మారిన రోడ్డు

జహీరాబాద్ – బీదర్ రోడ్డు, హుస్సెల్లి, గణేష్ పూర్ ప్రధాన కూడలి నుండి గణేష్ పూర్ గ్రామానికి వెళ్లి దాదాపు రెండు కిలోమీటర్ల మేర పంచాయతీ రోడ్డు పెను ప్రమాదకరంగా మారింది. కంకరతేలి, రోడ్డు చిద్రమై ప్రయాణికులు, వాహన



చోదకులు తరచుగా ప్రమాదాల బారినపడి గాయాల పాలవుతున్నారు. అనునిత్యం పదుల సంఖ్యలో ఎర్రరాయిని తరలించే లారీలు, ట్రాక్టర్ల రాకపోకలతో రోడ్డు మరి దారుణంగా మారింది. పాలకులు, అధికారులకు పలుమార్లు విన్నవించి ఆందోళన చేపట్టిన దశాబ్దల కాలంగా గణేష్ పూర్ రోడ్డు.. బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్ట లేకపోవడంతో స్థానిక ప్రజానికం.. పాలకులు, అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తరచుగా హామీలు ఇవ్వడం, టెండర్లు వేయడం, త్వరలోనే పనులు అంటూ కాలయాపన చేయడం ఎంత మాత్రం సరికాదని వాపోతున్నారు. పాలకులు, అధికారులు దృష్టి సారించి రోడ్డును.. బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని కోరారు.

## మెదక్ చర్చ్ వద్ద క్రిస్మస్ బందోబస్తు

- అదనపు ఎస్పీ మహేందర్



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** మెదక్ పట్టణంలోని ప్రసిద్ధ మెదక్ చర్చ్ వద్ద క్రిస్మస్ పండుగ సందరరేగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ విస్త ృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ బందోబస్తు ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఈ రోజు స్వయంగా పరిశీలించారు. చర్చ్ పరిసర ప్రాంతాలు, ప్రధాన ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, రహదారులపై అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమీక్షించి, విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, మహిళలు, వ ృద్ధులు, చిన్నారుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు.

క్రిస్మస్ వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, శాంతి వాతావరణం లో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ కోరారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ శైలందర్, ఎసై లు సిబ్బంది ఉన్నారు.

## లచ్చానాయక్ తండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పట్టాలి

- లచ్చానాయక్ తండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పట్టాలి
- రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య

**మోమిన్‌పేట, డిసెంబర్ 23 (జనం సాక్షి) :** మోమిన్‌పేట మండలంలోని ఆదర్శ గ్రామంగా లచ్చా నాయక్ తండా గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివ ృద్ధి పట్టాలని అభివ ృద్ధి కోసం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తానని రాజకీయాలకతీతంగ గ్రామా అభివ ృద్ధికి గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శులు వాటి సభ్యులు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేస్తే మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష?య్య పేర్కొన్నారు బుధవారం మొమిన్ పేట మండలం లచ్చా నాయక్ తండ గ్రామ సర్పంచ్ చౌహన్ లక్ష్మి బాయ్ రాజు ఉప సర్పంచ్ చౌహన్ లక్ష్మీ చరణ్ రాథోడ్ వార్డు సభ్యులతో సహా నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందరరేగా రాళ్లగుడుపల్లి నా సొంత గ్రామం లచ్చా నాయక్ తండా కూడా నా సొంత గ్రామమే నా గ్రామాలను అభివృద్ధి



పరచుకునేందుకు ఎన్ని నిధులైన రప్పించి అభివ ృద్ధి పరుస్తానని గ్రామ పిల్లలకు మాట ఇచ్చాడు గ్రామంలో దేవాలయాల నిర్మాణానికి సిసి రోడ్ల నిర్మాణానికి పాఠశాల అదనపు గదులకు గ్రామపంచాయతీ కార్యాలయానికి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ వివిధ పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ లలితా భాయ్ గ్రామపెద్దలు పంచాయతీ చరణ్ రాథోడ్ గణపతి చందర్ జగదీష్ యువజన సంఘాల సభ్యులు వివిధ పార్టీల నాయకులు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ను కలిసిన వారిలో ఉన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

**పటాన్‌చెరు, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా క్రిస్మస్ పర్వదినం పరిష్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి కేకును పంపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. శాంతికి, ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్లకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్, పాస్టర్లు అబ్రహం, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




# మానవులందరూ ధర్మంగా జీవించాలి

**కడ్తాల్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ వీడియా ఆధ్యాత్మిక సందేశాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.నాలుగో రోజు ధర్మదేవత అనే అంశంపై సందేశం విన్పించారు. ఈ సృష్టి మొత్తం ధర్మదేవతతో నడిపించబడుతుందని తెలిపారు. ధర్మాన్ని తెలుసుకున్న వారంత ధర్మదేవతగా తయారువుతారన్నారు. ఆధర్మాన్ని కొంత వరకు సహించడం కూడా ఒక ధర్మమని తెలిపారు. ధర్మదేవత కొంత వరకు ఆధర్మాన్ని సహిస్తుందని, అయితే మితిమీరితే శిక్షిస్తుందని స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరూ ధర్మంగా జీవించాలని కోరారు. అలాగే ప్రయోగం అనే అంశం గురించి వివరించారు.ఏది కూడా గుడ్డిగా నమ్మకూడదని ప్రయోగం చేసి నమ్మాలని సూచించారు. ప్రయోగం, అనుభవం, వ్యక్త పరిచడం అనే మూడు ద్వారా మనం పురోగతి చెందుతామని, వికాసం చెందుతామని తెలిపారు.

ధ్యానంలో మనుసు ఎప్పుడైతే శూన్యమవుతుందో మనని మనం తెలుసుకోగల్గుతామన్నారు. బెంగుళూరు పిరమిడ్ వ్యాలీ ఇంటర్నేషనల్ నిర్వాహకులు శ్రేయన్స్ దాగా పేర్కొన్నారు. ప్రీతీజీ ధ్యాన మహాయాగంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడిన ఆయన మనం అనవసరమైన వాటిపైన ద ృష్టి పెడుతూ మన ఎనర్జీని కోల్పోతున్నామని తెలిపారు.మనం దేనిపైన అయితే ద ృష్టి పెడుతామో ఆదే జరుగుతుందని వివరించారు. కష్టాలు, సవాళ్లు వస్తే ఆందోళన చెందకుండా పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.మనం ఏదైన ఇతరుల నుంచి ఆశించి ఆది లభించకపోతే మనలో వ్యతిరేక ఆలోచనలు పెరుగుతాయని అందుకే ఎవరి నుంచి కూడా ఏది ఆశించకూడదని స్పష్టం చేసారు.

### సంగీతా కళాకారుడు సంజయ్ సింగికి సన్మాన కార్యక్రమం..

తన సంగీత నాధ్య ధ్యానంతో ధ్యానులను విశేషంగా అలరిస్తున్న సంగీతకళాకారుడు సంజయ్ సింగి బ ృందాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,ఫౌండర్ బుద్ద సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ పి.చంద్రశేఖర్,మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

### పీఎంసీ క్యాలెండర్,ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ..




పత్రీజీ ధ్యాన మహాయాగంలో పీఎంసీ న్యూఇయర్ క్యాలెండర్,ను మాస్టర్ శ్రేయన్స్ దాగా చేతుల మీదుగా ఆవిష్కరించారు. 8 సంవత్సరాల పీఎంసీ చరిత్రపై రూపొందించిన పీఎంసీ సావనీర్ ను ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు.ధ్యానమాత ృత్వం పుస్తకం సంగీతకళాకారుడు సంజయ్ కింగి ఆవిష్కరించగా,పత్రీజీ ధ్యానమ ృతం పుస్తకాన్ని విజయభాస్కర్ రెడ్డి విడుదల చేసారు.బాలవికాస్ సాంగ్,ను విష్కరించారు.

# జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగును విస్తరించండి

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల అంశంపై ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి ప్రభుత్వం నుంచి 3500 ఎకరాల విస్తీర్ణం లక్ష్యం నిర్దేశించబడిందని చెప్పారు. కానీ సంబంధిత శాఖల అధికారులు సరైన విధంగా దృష్టి సారించకపోవడం కారణంగా లక్ష్యాలను చేరుకోలేకపోతున్నట్లు చెప్పారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి 5 ఎకరాల పైబడి భూమి కలిగి ఉండి బోరు సదుపాయం ఉండి, ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కలిగి ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సదరు రైతులను గుర్తించి వారి జాబితాను ఉద్యాన శాఖకు అప్పగించాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిచేయాలని ఆదేశించారు. వరి కన్నా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా రైతులు ఆ పంటకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రియునిక్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న ఫ్యాక్టరీ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని సదరు కంపెనీ అధికారులను కలెక్టర్ నిలాదీశారు. వ్యవసాయ శాఖ ఏడి దామోదర్, విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఎంఏవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**బ్యాంకు డిపాజిట్ల డబ్బులు తిరిగి పొందవచ్చు**

పదేళ్లుగా క్లెయిమ్ చేయకుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజిట్ల డబ్బులు తిరిగి పొందేందుకు ఆర్బిఐ కల్పించిన అవకాశాన్ని ప్రజలందరికి తెలియజేసి సద్వినియోగ పరుచుకునేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో మీ డబ్బు మీ హక్కు శిబిరాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈ కార్యక్రమానికి ఆర్బిఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్యతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదేళ్లుగా క్లెయిమ్ చేయకుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజిట్లు, బీమా, మ్యూచువల్ ఫండ్, స్టాక్ మార్కెట్ షేర్ తదితర డబ్బులు తిరిగి పొందేందుకు ఆర్బిఐ ఖాతాదారులకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బ్యాంకర్లు కూడా ఈ విషయంపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి క్లైమ్ చేయని ఖాతాలోని ఆక్టివేట్ చేసుకునే విధంగా తెలియజేయాలన్నారు.ఈ సందర్భంగా వివిధ బ్యాంకర్లు కలెక్టర్ సమక్షంలో క్లైమ్ చేయని ఖాతాల సరైన హక్కుదారులకు పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ స్టాల్స్ ను సందర్శించి బ్యాంకర్లకు క్లెయిమ్ చేయని ఖాతాల విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆశీష్ రంజన్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కృష్ణమూర్తి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సి శ్రీనివాస్, డిసిసిబి చీఫ్ మేనేజర్ భూపాల్ రెడ్డి, వనపర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ చూపినందుకు జిల్లా పోలీసులకు రివార్డులు



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ పోలీస్ శాఖకు సంబంధించిన అన్ని రకాల దస్త్రాలు అంతర్జాలంలో నమోదు చేసిన విషయంలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి రాష్ట్రవ్యాప్తంగా 171 మందిని ఎంపిక చేసి రివార్డులు ప్రకటించడం జరిగింది, ఇందులో జిల్లాకు చెందిన నలుగురు పోలీస్ సిబ్బందికి రివార్డులు రావడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఐటి సమన్వయకర్తగా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ నరసింహ, ఐటీ కోర్ టీం సభ్యుడిగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నాగార్జున తో పాటు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కు చెందిన టెక్నికల్ టీం రైటర్ హరిలాల్ నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కి చెందిన టెక్నికల్ టీం రైటర్ హనుమంతు నాయక్ కి హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అదనపు డీజీ శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. వీరి అందరిని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందనలు మరియు ప్రశంసలు తెలియజేయడం జరిగింది.

## ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభ పోస్టర్ల విడుదల



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** అఖిల భారత విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో జనవరిలో 3,4,5 శంషాబాద్ లో జరిగే ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభ పోస్టర్లను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మరియు అధ్యాపకులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ, శంషాబాద్ లో జరిగే 44వ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయాలి ప్రతి ఒక్క ఏబీవీపీ కార్యకర్తలు మరియు విద్యార్థులు ఈ రాష్ట్ర మహాసభలో పాల్గొనాలని విజయవంతం చేయగలరని ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుధాకర్, కృష్ణ, మల్లేష్, ఏబీవీపీ నాయకులు నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, జిల్లా కేలో భారత్ కన్వీనర్ రమేష్, నగర సంయుక్త కార్యదర్శి శివ, మల్లేష్, గర్ల్స్ ఇంచార్జ్ కీర్తన, లావణ్య, దేవిక విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా సమూల మార్పులు

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** విద్య ద్వారానే వ్యక్తి జీవితంలో సములమైన మార్పులు జరుగుతాయని కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. చేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం,చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మొత్తం 38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు. అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. వచ్చే సంవత్సరానికి నియోజకవర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాల అమలైతున్నై అన్నారు. పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి గారితో నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమం మొదలవుతుందన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు, పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ఇటీవల కురిసిన భారి



వర్షాలకు పల్లెల్లో, తండాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు, కరెంటు సమస్యలు, మంచినీటి సమస్యలు అంగన్వాడి సమస్యలు ఉన్నాయని, దుబ్బాక నియోజకవర్గం కోసం ప్రత్యక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, తాసిల్దార్ ఆర్ ఐ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ ద్వారా అభివృద్ధి సాధించాలి



**తూప్రాన్, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** కుట్టు శిక్షణ పొందిన మహిళలు అభివృద్ధి సాధించాలని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఉన్న పడాలపల్లి గ్రామంలో జల జీవన ఉమెన్ ఎంపవర్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షలను, సబ్సిడీలో మిషిన్ ఇస్తూ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. ఇందులో భాగంలో పడేపల్లి మరియు తూప్రాన్ సంబంధించి 40 మంది విద్యార్థులు శిక్షణను పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూటర్ మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ నేర్చుకుని వదిలేయకుండా దీనివలన ప్రతి ఒక మహిళ జీవనోపాధిని నెలకొల్పు కోవాలని మరియు మెప్మా ఆధ్వర్యంలో వచ్చే యూనిఫామ్స్‌ని కుట్టాలని ఆ యూనిఫామ్స్ అనేవి ఇప్పుడు నేర్చుకున్న సభ్యులకు అందే విధంగా చూస్తానని చెప్పారు. మాజీ కౌన్సిలర్ అరుణ మేడమ్ మాట్లాడుతూ గ్రామంలో మహిళలకు టైలరింగ్ నేర్పించడం వల్ల మహిళలకు ఒక జీవన ఉపాధి కలిగిందని అన్నారు. జల జీవన్ సంస్థ సీఈఓ రవికుమార్ సార్ మాట్లాడుతూ ఇది మహిళలకు జీవనోపాధి కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని నడుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్-అరుణ వెంకట్ గౌడ్ జల జీవన సంస్థ సీఈవో-రవి కుమార్, డిస్టిక్ కోఆర్డినేటర్-శిల్ప ట్రైనర్స్ రవళి శ్రీలత, 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి

**• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్**

**జడ్చర్ల, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గురుకుల వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ డిమాండ్ చేశారు. జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్‌లో బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ గురుకుల, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జడ్చర్ల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా హిమేష్, కార్యదర్శిగా సన్నీలతోపాటు 16 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్, గర్ల్స్ రాష్ట్ర కోకన్వీనర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును విస్తరించండి

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల అంశంపై ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి ప్రభుత్వం నుంచి 3500 ఎకరాల విస్తీర్ణం లక్ష్యం నిర్దేశించబడిందని చెప్పారు. కానీ సంబంధిత శాఖల అధికారులు సరైన విధంగా దృష్టి సారించకపోవడం కారణంగా లక్ష్యాలను చేరుకోలేకపోతున్నట్లు చెప్పారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి 5 ఎకరాల పైబడి భూమి కలిగి ఉండి బోరు సదుపాయం ఉండి, ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కలిగి ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని



ఆదేశించారు. సదరు రైతులను గుర్తించి వారి జాబితాను ఉద్యాన శాఖకు అప్పగించాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిచేయాలని ఆదేశించారు. వరి కన్నా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా రైతులు ఆ పంటకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రియునిక్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న ఫ్యాక్టరీ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని సదరు కంపెనీ అధికారులను కలెక్టర్ నిలాదీశారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయకపోతే రైతుల్లో సాగు చేసేందుకు భరోసా ఏ విధంగా కనిపించగలమని ప్రశ్నించారు. త్వరితగతిన ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా కంపెనీ యాజమాన్యానికి తెలియజేయాలని సూచించారు.అదేవిధంగా రైతులు రబీ సీజన్లో దొడ్డు రకం ధాన్యం వేయకుండా సన్న రకం ధాన్యానికి బోనస్ సదుపాయం ఉందని తెలియజేసి సన్న రకం వరి ధాన్యాన్ని సాగు చేసే విధంగా సూచనలు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఏడి దామోదర్, విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఎంఏవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో సమగ్ర అభివృద్ధిపై సమీక్ష

**హుస్నాబాద్, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** హుస్నాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ అభివృద్ధిపై కీలక విషయాలను వెల్లడించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వంటి అంశాలపై అన్ని శాఖల అధికారులతో మండల స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు రెండు రోజులపాటు సమీక్షా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా అధికారుల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులతో చర్చలు జరిపామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల వరకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని, సిబ్బంది కొరతపై విద్యాశాఖ అధికారులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి 43 రైతు వేదికల పరిధిలో మండల వ్యవసాయ అధికారులతో సమావేశాలు నిర్వహించి, ఇరిగేషన్ ట్యాంకుల్లో చేపల విత్తనం, సాగునీటి సరఫరా తదితర అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. ఎంఈవోల ద్వారా పాఠశాలల మౌలిక




సదుపాయాలు, విద్యా సంబంధిత సమస్యలపై సమీక్ష జరిపినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు, వేలాడుతున్న కేబుల్స్ వంటి అంశాలపై కూడా చర్చించినట్లు తెలిపారు. మండలాల వారిగా ఎమ్మార్వోలు, ఎంఈవోలు, ఎంపిడివోలు, ఏఎంవోలతో అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలపై నివేదికలు అందజేస్తారని, అలాగే గ్రామ కార్యదర్శులు, విలేజ్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, హెడ్‌మాస్టర్లతో సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయి నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ తాగునీరు, రోడ్ల సమస్యలపై అధికారులు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శించారు. అయితే ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద హుస్నాబాద్ నియోజకవర్గంలో 3,500 ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరు పొందిన వారు జాప్యం చేయకుండా ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, ఇల్లు కట్టిన వెంటనే వారం రోజులలోపు బిల్లు చెల్లిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఇళ్ల మంజూర్లు కూడా జరుగుతాయని చెప్పారు. హుస్నాబాద్ గ్రామీణ నియోజకవర్గంలో వెటర్నరీ స్కీమ్, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పథకం అమలు చేయాలని ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల పనులు పూర్తి చేస్తున్నామని, సర్వాయి పాపన్న కోట అభివృద్ధి, మహాసముద్రం గండి ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, కొత్త చెరువు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల నుంచి గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామని, వాటిపై జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించి పరిష్కార చర్యలు చేపడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఐటీ వ్యవస్థల్లో ఉత్తమ ప్రతిభకు పోలీస్ సిబ్బందికి ప్రశంసలు

**• జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**



**మెదక్, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** మెదక్ జిల్లా పోలీస్ సిబ్బంది సీసీటీ ఎన్ఎస్ / ఐటీ ఆధారిత వ్యవస్థల అమలులో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు, హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా కామెండేషన్ లెటర్స్ మరియు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా నుంచి ఐటీ కోర్ టీం సభ్యులు అనిల్, ఆర్. అమరనాథ్, టెక్ టీం రైటర్స్ మౌనిక, రాజు తమ సమర్థవంతమైన, నిబద్ధతతో కూడిన సేవలకు గాను ప్రశంసా పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరచాలని సూచించారు. ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, జిల్లా పోలీస్ విభాగంలో డిజిటల్ పరిపాలనకు మరింత బలాన్ని ఇస్తాయని ఆయన తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 24(జనంసాక్షి):** జనవరి 28 నుండి 31 వరకు ములుగు జిల్లా మేడారం లో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క సాలమ్మ జాతర నేపథ్యంలో జిల్లాలో భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, నల్లబెల్లి మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముందస్తు ప్రణాళికతో సమర్థవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గత మేడారం అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం మేడారం జాతర సందర్భంగా భక్తుల రాకపోకలకు అనువుగా తాత్కాలిక ఆర్‌టీసీ బస్టాండ్ ఏర్పాటు కోసం క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. లక్ష్మీపురం పరిధిలోని ఎస్ఎన్ఎం క్లబ్ మరియు ఓ సిటీ గ్రౌండ్‌లను సందర్శించి, బస్టాండ్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ సునీత, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, ఆర్డీఓ సుమా, డిపిఓ కల్పన,జిల్లా ఫైర్ అధికారి రెడ్డి, ఆర్‌టీసీ డిఎం ధరమ్ సింగ్ కుడా పిఓ అజిత్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం

- కన్నెపల్లిలో సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క





**ములుగు ప్రతినిధి -ఎస్ఎస్ తాడ్వాయి, డిసెంబర్ 24(జనంసాక్షి).:** గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం లోని కన్నేపల్లి గ్రామంలో వృద్ధులకు, గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన కన్నేపల్లి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు, స్వేటర్లు పంపినీ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, తహసిల్దార్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయం చేయడంలో మంత్రి ఫెయిల్

- సొంత ఇలాకాలోనే అడ్డగోలుగా విమర్శలు
- మంత్రి ముందే గొల్లుమన్న బాధితులు
- శ్రీధర్ బాబు నియోజకవర్గంలో అసంతృప్తి సెగలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను, సర్పంచ్ అభ్యర్థులను సమన్వయం చేయడంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తన సొంత నియోజకవర్గంలో ఫెయిల్ అయ్యారు. సొంత ఇలాకాలో అడ్డగోలుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది బాధితులు మంత్రి ముందే గొల్లుమని తమ ఆవేదనను వెలి బుచ్చారు. ఈ విషయం ఎక్కడ పెద్దదవుతుందని గ్రహించి, ఓ బాధితుని ఇంట్లోకి వెళ్లిన మంత్రి ఇంటర్నల్ గా మాట్లాడే విషయం అని చెప్పి స్థానికంగా ఉన్న జర్నలిస్టులను బయటకి పంపించేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంథని నియోజక వర్గానికి చెందిన ఐదు మండలాలున్నాయి. కాగా జిల్లాలోని మహాదేవపూర్, కాటారం మండలాల్లో బుధవారం మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించారు. తన స్వగ్రామమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలో మంగళవారం రాత్రి బస చేసిన మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఉదయాన్నే మహాదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు స్థానికంగా మాట్లాడారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయానికి మండపం నిర్మాణానికి కృషి చేస్తానని, దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తామనీని, ఈ ఏడాది కూడా పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అప్పటికే కాంగ్రెస్ పార్టీ నేతలు అందుబాటులో ఉండగా మంత్రి శ్రీధర్ బాబు కొద్దిసేపు వారతో ముచ్చటించారు. స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకుంటూ, అందరి అభిప్రాయాలను తెలుసుకుంటూ గడిపారు. ఈ సందర్భంగా మాలాధారణలో ఉన్న మహాదేవపూర్ మాజీ జడ్పిటిసి గుడాల అరుణ భర్త శ్రీనివాస్ మంత్రితో తన ఆవేదనను వెల్లగక్కారు. కొంతమంది కావాలని ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తమను ఓడించారని చెప్పారు. తనకు నటించడం రాదని, సొంతపార్టీలోని కొంతమంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి తన ఓటమికి కారకులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోని కొంతమంది ముఖ్య నేతలు ఎలా వ్యవహరించాలో తెలియదని, మరికొంతమంది పనిగట్టుకొని తనను మోసం చేశారని తెలియజేశారు. వారిలాగా నటించడం రాదని, ముక్కుసూటిగా వెళ్తున్నానని తేటతెల్లం చేశారు. కొంతమంది మాత్రం అదే పనిగా నమ్మకద్రోహం చేస్తూ ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. ఈ విషయాలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించి గుడాల శ్రీనివాస్ ను మందలించారు. అలా మాట్లాడకూడదని మండిపడ్డారు. అనంతరం గుడాల శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా మాట్లాడారు. గుడాల అరుణ శ్రీనివాస్ లను ఓదార్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వారి ఇంటి వద్ద ఉన్న జర్నలిస్టులను బయటకు పోవాలని ఇది ఇంటర్నల్ గా మాట్లాడే సమస్య అని చెప్పడంతో అక్కడి నుండి స్థానిక విలేకరులు బయటకి వెళ్లిపోవడం గమనార్హం. ఏది ఏమైనా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మంథని నియోజకవర్గ పరిధిగ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మంత్రి ఇలాకా లో గల గ్రామాల్లో సొంత పార్టీలోనే విమర్శలు వెల్లువెత్తడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఒకే గ్రామం నుండి ఇద్దరు పోటీ పడడం వల్ల, పార్టీలోని కొంతమంది నష్టపోవడమే కాకుండా అసంతృప్తి పెరిగిందనేది స్పష్టం అవుతుంది. ముందుగానే ఆయా గ్రామాల్లో పరిస్థితిలను తెలుసుకొని, సమన్వయం చేసి ఇలాంటి నష్టాలు జరగకుండా చూడాల్సిన మంత్రి అవేమి పట్టించుకోకుండా వ్యవహరించడంతో గ్రామాల్లో రెబల్ అభ్యర్థుల బెడద పెరిగి, సొంత పార్టీ అభ్యర్థులకే తీవ్రంగా నష్టం వాటిల్లిందనే చర్చలు ఈ ప్రాంతంలో వెలువడుతున్నాయి.

## కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలి

- లేదంటే యూనివర్సిటీలో ఆందోళనలు చేపడతాం
- హనుమకొండ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్




**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 1000, కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రోజున యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి అధ్యక్షతన యూనివర్సిటీ అధ్యక్షులు చెన్నూరి సాయి కుమార్ వహించారు ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా యూనివర్సిటీ తర్వాత రాష్ట్రంలో రెండవ అతి పెద్ద యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ అని అన్నారు ఈ కాకతీయ యూనివర్సిటీలో ఎంతో మంది మేధావులు చదువుకొని దేశంలో గొప్ప స్థాయి లో ఉన్నారన్నారు ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీ అనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందుల్లో కూరుకుపోయింది అన్నారు విద్యార్థులకు సరిపడా హాస్టల్స్ భవనాలు లేవన్నారు అలాగే విద్యార్థులు చదువుకునే డిపార్ట్మెంట్ భవనాలు కొన్ని శిథిల వ్యవస్థలో ఉన్నాయన్నారు అలాగే విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్స్ కూడా లేవన్నారు కొన్ని ల్యాబ్స్ ఉన్న పనిచేయడం లేదన్నారు యూనివర్సిటీలో రహదారులు పలుచోట్ల బాగులేవు అలాగే ఇంజనీరింగ్ విద్యార్థులు డిపార్ట్మెంట్కు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం డిపార్ట్మెంట్స్ కి నడిచి వెళ్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు మల్లేష్ సూరాజ్ రాహుల్ ప్రణయ్ రఘు రవితేజ సమ్మయ్య శీను రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## సమన్వయంతో జాతరను విజయవంతం చేద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేసి మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర ను విజయవంతం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. జనవరి చివరి వారంలో ప్రారంభమయ్యే మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర వరంగల్ పోలీస్ కమిషనర్కు ట్రాఫిక్ బందోబస్త్ బాధ్యతలు అప్పగించడంతో, వరంగల్ సీపీ కమిషనరేట్ కు చెందిన డిసిపి, అదనపు డిసిపి ఏసీపీ లతో హన్మకొండ జిల్లా కేంద్రం నుండి జాతర జరిగే ప్రదేశం జరిగే ప్రధాన రోడ్డు మార్గాన్ని సీపీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ మార్గం లో వాహన పార్కింగ్, హోల్డింగ్, ట్రాఫిక్ సమస్య లు తలెట్టే ప్రదేశాల్లో ఏర్పాటు బందోబస్త్ సీపీ క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపారు. అనంతరం సీపీ గట్టమ్మ గుట్ట వద్ద ఆర్టీసీ బస్సు లు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్ ప్రదేశాలతో పాటు,జాతర ప్రదేశాన్ని చేరుకునే మార్గాలు, అలాగే ట్రాఫిక్ సమస్య తలెట్టినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలపై సీపీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న సీపీ

బుధవారం ఉదయం మేడారం కు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సమ్మక్క -సారలమ్మ లను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. సీపీ వెంట ములుగు ఎస్పీ సుధీర్ కేకన్, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, ములుగు ఓ. ఎస్. డి శివం ఉపాధ్యాయ, అదనపు డిసిపి ప్రభాకర్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, సతీష్ బాబు, ములుగు డి. ఎస్పీ రవీందర్ తో ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 24 (జనం సాక్షి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు హృదయపూర్వకంగా క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ పండుగ ద్వారా ప్రపంచానికి శాంతి సందేశం అందిందని, మానవత్వం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అందరికీ గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రధాన చర్చిలకు ఒక్కొక్కటికి రూ.1,00,000 చొప్పున మొత్తం రూ.2 లక్షల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు క్రిస్మస్ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు దోహదపడతాయని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని 50 చర్చిలకు సుందరీకరణ, అలంకరణ పనుల నిమిత్తం ఒక్కొక్క చర్చికి రూ.30,000 చొప్పున నిధులు కేటాయించినట్లు చెప్పారు. మతాల మధ్య ఐక్యత, సామరస్యమే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపని, ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడమే నిజమైన అభివృద్ధికి సంకేతమని అన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా వరంగల్ పశ్చిమ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధి నిండాలని కోరుకుంటూ, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారానికి డిజిటల్ జస్టిస్

- గ్రామీణ స్థాయి నుంచి చైతన్యం అవసరం
- జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి





**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 24 (జనంసాక్షి):** వినియోగదారులకు సులభతరమైన సత్వరమైన న్యాయ పరిష్కారాన్ని అందించే దిశగా ప్రభుత్వాలు పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టాయని, దీనిలో భాగంగానే డిజిటల్ జస్టిస్ ద్వారా కేసుల పరిష్కారం చేపడుతున్నారని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. బుధవారం. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో "డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా వినియోగదారుల సమస్యల పరిష్కారం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ వినియోగదారుల కోర్టులలో దాఖలు చేస్తున్నప్పటికీ చాలాకాలంగా పెండింగ్ లో వివిధ కారణాలతో ఉంటున్నాయన్నారు. అనవసర జాప్యం తగ్గించి సులభతరమైన విధానంలో త్వరితగతిన వినియోగదారుల సమస్యలు, కేసులు పరిష్కరించేందుకు డిజిటల్ న్యాయవ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు . ఇందులో ఉత్పత్తులు, సేవలలో లోపాలను ఎదుర్కొన్న వారు మోసపోయిన, నష్టపోయిన వినియోగదారులు తమ ఇంటి నుంచే ఆన్లైన్లో డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా కేసు నమోదు చేయవచ్చన్నారు నోటీసులు జారీ, విచారణ ప్రక్రియ, తీర్పుల వెల్లడి అంతా కూడా ఆన్లైన్లో జరుగుతుందన్నారు దీని ద్వారా కేసుల పురోగతి పెరుగుతుందన్నారు.

జిల్లా పౌరసఫరాల అధికారి కిష్టయ్య మాట్లాడుతూ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు అందించినటువంటి సమాచారాన్ని ఆధారంగా చేసుకుని జిల్లాలో వినియోగదారుల సత్వర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియా, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, సీసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం సహకరిస్తున్న తీరును కొనియాడారు. మహిళా సంఘాలకు ప్రత్యేకంగా వినియోగదారుల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల క్లబ్బుల ఏర్పాటుకు అధికార యంత్రాంగం సహకరించాలన్నారు. వినియోగదారుల హక్కులు బాధ్యతలను గుర్తించి ప్రతి ఒక్కరు ముందుకు సాగడం ద్వారా మార్కెట్లో జరుగుతున్న నష్టాలను నివారించుకో వచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, ఉద్యానవన శాఖ, పరిశ్రమల శాఖ అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ, తోట పూర్ణచంద్రావు , సారంగం, వసంత, వెంకటస్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, చౌక ధరల దుకాణాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అడిషనల్ కలెక్టర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.




## జీరామ్‌జీ చట్ట ప్రతులు దగ్ధం

- అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకేఎంఎస్) నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

**నిర్మల్ డిసెంబర్ 24 (జనం సాక్షి) :** ప్రజల ఉపాధి ని దెబ్బతిసే కొత్త ఉపాధి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకేఎంఎస్) నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం భైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జీ రాంజీ చట్ట ప్రతులని వారు దహనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఉపాధి పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్తగా జి రామ్ జి చట్టాన్ని తీసుకొని రావడం దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ఉపాధిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీయడమేనని విమర్శించారు. చట్టం లో పని హక్కుని తీసి వేయడం, 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయించడం, రానున్న రోజుల్లో చట్టాన్ని, ఉపాధి హక్కుని రద్దు చేయడమేనని పేర్కొన్నారు.ఉపాధి పథకానికి నిధులను ప్రతి సంవత్సరం తగ్గిస్తూ వస్తున్నాడని విమర్శించారు.. ఉపాధి చట్టాన్ని చేయడం కోసం గతంలో వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాన్ని, జీ రామ్ జీ చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని, మెరుగైన ఉపాధి చట్టాన్ని సాధిస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో (ఎఐకేఎంఎస్) జిల్లా నాయకులు దీనజీ, గంగాధర్, సాయినాథ్, బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి




**నిర్మల్ బ్యూరో, డిసెంబర్24 (జనంసాక్షి) :** ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కొరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండవ రోజుకు చేరుకున్నాయి.దీక్ష శిబిరాన్ని వివిధ ఉద్యోగ సంఘాలు, ప్రజాసంఘాల, నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నాకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంపూర్ణ మద్దతు ఉంటుందని అసంఘం జిల్లా అధ్యక్షులు డా.,రామకృష్ణ గౌడ్ అన్నారు. జర్నలిస్టులు సమాజానికి అద్దంలాంటివారని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యతాయుతమైన వృత్తిలో వారు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి జర్నలిస్టులు నేడు తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రచయితల సంఘ కన్వీనర్ జాదవ్ పుండలికరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకు సంబంధించిన జీవోలు ఉన్నాయని చెబుతూ సంవత్సరాల తరబడి కాలయాపన చేయడం తగదని విమర్శించారు. జీవోలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాల రూపంలో అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులు పోషించిన కీలక పాత్రను ప్రభుత్వం మరచిపోకూడదని, ఉద్యమ స్వరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు కీలకమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పీఆర్టియు జిల్లా అధ్యక్షులు నరేంద్ర బాబు,విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసీ లింగన్న, పోలీస్ బీమేష్,జర్నలిస్టులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
25 డిసెంబర్ 2025

# తెలంగాణలో ఎస్‌బీఐ బహుమితీయ పురోగతి

- హౌసింగ్ ఫైనాన్స్, బ్రాంచ్ విస్తరణ, కమ్యూనిటీ చొరవ
- ఎస్‌బీఐ హైదరాబాద్‌లో 3 రోజుల మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో

**హైదరాబాద్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** దేశంలోనే అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్‌లో మూడు రోజుల మెగా ప్రాపర్టీ ఎక్స్‌పోను ప్రారంభించడం, రాష్ట్రవ్యాప్తంగా 16 కొత్త శాఖల వర్చువల్ ప్రారంభోత్సవం, ఎస్ బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు హైదరాబాద్ పర్యటన సందర్భంగా 'ఎస్బీఐ అరిసా ల్యాబ్'తో సహా బహుళ కమ్యూనిటీ కార్యక్రమాల ప్రారంభంతో తెలంగాణలో ఒక ప్రధాన బహుమితీయ పురోగతిని సాధించింది. ప్రముఖ డెవలపర్లు, కాబోయే గృహ కొనుగోలుదారులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి డిసెంబర్ 19 నుండి 21, 2025 వరకు ఎస్ బీఐ హైదరాబాద్ సర్కిల్ మాదాపూర్‌లో మెగా ప్రాపర్టీ ఎక్స్‌పోను నిర్వహించింది. ఇప్పుడు దాని ఆరవ సంవత్సరంలో, ఎక్స్‌పో భారతదేశ హౌసింగ్ ఫైనాన్స్ పర్యావరణ వ్యవస్థలో కీలక సహాయకారిగా ఎస్ బీఐ పాత్రను బలోపేతం చేస్తుంది. ఈ కార్యక్రమంలో, ఎస్ బీఐ రియల్ ఎస్టేట్ ఆటగాళ్లతో కార్పొరేట్ సంబంధాల కోసం అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. 100 కోట్ల విలువైన బిల్డర్ ఫైనాన్స్ మంజూరు లేఖను అందజేసింది. ఎక్స్‌పోను ప్రారంభించిన ఎస్ బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు సెట్టి డెవలపర్లను పారదర్శకతను కొనసాగించాలని, నిర్మాణ ఖర్చులను తగ్గించడానికి వినూత్న మార్గాలను అన్వేషించాలని కోరారు, యువ భారతీయులు ఎక్కువగా ఇళ్లను సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నందున స్థోమత చాలా కీలకమని నొక్కి చెప్పారు. చైర్మన్ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.రాధాకృష్ణన్ సమక్షంలో తెలంగాణ అంతటా 16 కొత్త ఎస్బీఐ శాఖలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో



హైదరాబాద్ సర్కిల్‌లో 48 శాఖలను ప్రారంభించాలని ఎస్బీఐ యోచిస్తోందని అన్నారు. చైర్మన్ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'ఎస్బీఐ అరిసా (ఏఐ, రోబోటిక్స్, ఐయోటి ఫర్ స్మార్ట్ అగ్రికల్చర్) ల్యాబ్'ను ప్రారంభించారు. ఎస్బీఐ ఫౌండేషన్ గ్రామ్ సేవా వర్టికల్ కింద ఏజీహెచ్ యూబీ ఫౌండేషన్ భాగస్వామ్యంతో స్థాపించబడిన ఈ ల్యాబ్, స్మార్ట్ వ్యవసాయంలో శిక్షణ, పరిశోధన, అభివృద్ధికి కేంద్రంగా పనిచేయడం, సాంకేతికత ద్వారా రైతులు, వ్యవసాయ వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



**నేరేడుచర్ల, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నేరేడుచర్ల లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సంఘటనకు కారకులైన పోలీసులు కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ,జిల్లా ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య మాదిగ, నడిగూడెం మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ ,మాట్లాడుతూ పోలీస్ ఉన్నంత అధికారులు ఈ విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి కారకులైన వారిని సస్పెండ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు మచ్చ శీను, వడ్లమూడి ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మిడతపల్లి శ్రీను, వికలాంగుల సంఘం నాయకులు పల్లెపంగు వెంకటయ్య, శ్రీరాములు, వెంకన్న, పాల్గొన్నారు.

# సిమెంట్ క్లస్టర్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి



**కోదాడ, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** సిమెంట్ క్లస్టర్ కార్మికుల సమస్యలు పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ పట్టణం లో సిమెంట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం లేబర్ అధికారి ఎన్ శేషారత్నంకు మెమోరాండం ఇవ్వటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న షెడ్యూల్ పరిశ్రమలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 49 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లనుఅమలు చేయాలని పార్లమెంట్లో తీర్మానం చేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, వారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉండంగా సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్మానం చేసిన నేటికీ ఏ ఒక్క ప్రభుత్వం కూడా అమలు చేయలేకపోయిందని వారన్నారు. రాష్ట్రంలో షెడ్యూలు పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం ఉద్యమాలు చేస్తుందని, వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సిమెంటు క్లస్టర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్, సిఐటియు కోదాడ పట్టణ కార్యదర్శి, ఎం ముత్యాలు, ఎల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ బర్డ్ బ్లాక్ -2 ఉపగ్రహ ప్రయోగం వీక్షించిన కోదాడ విద్యార్థులు



**కోదాడ, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, అమెరికా సంయుక్తంగా ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరు జిల్లా లో శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ప్రయోగించిన బ్లూ బర్డ్ బ్లాక్ -2 ఉపగ్రహం ప్రయోగించడం జరిగింది. సూర్యాపేట జిల్లా కోదాడ తేజ విద్యాలయ చెందిన 42 మంది విద్యార్థులు అధ్యాపక బృందంతో కలిసి ప్రత్యక్షంగా వీక్షించడం జరిగిందని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.

# సీతారామ ప్రాజెక్ట్ కాలువలతో రైతులకు మహర్దశ

- ఉప కాలువలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే
- ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై శీతాకాల సమావేశాల్లో నిర్ణయం

**చంద్రుగొండ, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలవ నుండి చంద్రుగొండ మండలంలోని రైతుల పొలాలకు ఉపకాలవల ద్వారా పుష్కలంగా నీరు అందించే కార్యక్రమానికి అంకురార్పణ చేయడం జరిగిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలియజేశారు. బుధవారం చంద్రుగొండ మండలంలోని బెండా లపాడు సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి ఉపకాల్వలకు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే జిల్లాలోని రైతులకు ప్రతి ఆయకట్టుకు నిరందించే కార్యక్రమంలో భాగంగా సీతారామ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తూ డిస్ట్రిబ్యూటర్ కాలువల ద్వారా చంద్రుగొండ మండలంలోని చంద్రుగొండ పంచాయతీలో 887 ఎకరాలకు గుర్రాయిగూడెం పంచాయతీలోని 943 ఎకరాలకు మద్దుకూరు పంచాయతీలో 464 ఎకరాలకు రావికంపాడు పంచాయతీలో 676 ఎకరాలకు మొత్తం 2964 ఎకరాలకు కాలువల ద్వారా నీటిని కాలువల ద్వారా సరఫరా చేస్తున్నామని తెలిపారు. శీతాకాల సమావేశాల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలపై నిర్ణయం ఈనెల 29న శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై



నిర్ణయం తీసుకుంటుందని ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ఆయన ఖండిస్తూ బీసీలకు 42% రిజర్వేషన్ అందించాలని ఉద్దేశంతోనే వేచి చూడడం జరిగిందని శీతాకాల సమావేశాల్లో ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈ ఈ బి కృష్ణ, డి ఈ రాంబాబు ఏఈలు రమేష్ దయాకర్లతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, ఫజల్ బక్ష్, వివిధ పంచాయతీల సర్పంచులు రైతులు, సంక శంకర్, బుంగ శ్రీను, ఇమ్రాన్, బోయిన భోగి కోటేశ్వరావు, గుగులోతు రాములు, కిరణ్ రెడ్డి, ఇంజం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ యువతుల వివాహాలకు వస్తువుల వితరణ



**ఖమ్మం టౌన్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** ఇరువురు పేద, అనాధ వివాహాలకుగాను ఆవామే హింద్ అండ్ వెల్ఫేర్ చారిటబుల్ ఫౌండేషన్, ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం నగరం కు చెందిన పేద, అనాధ యువతి వివాహానికి గాను మంచం, పరుపులు మొత్తం సెట్, 25 వేల రూపాయల వ్యయంతో కూడిన దీనిని నేరుగా షాపు నుండి సంబంధిత వ్యక్తులకు అందజేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణం సమీపంలో గల పెనగడప గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి గాను సుమారు పదివేల రూపాయలు విలువగల డబుల్ డోర్ బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ ఖర్చులను కూడా ఈ రెండు సంస్థలు భరించి, లబ్ధిదారులకు వీటిని పంపిణీ చేశారు. అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ చేతులు మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ తో కలిపి వీటి విలువ 38 వేలకు చేరుతుందని, ఈ సంవత్సరం (2025)లో ఆవామే సంస్థ ఆధ్వర్యంలో 8 వివాహాలకు వితరణ , ఐదుగురు పేద పేషెంట్లకు ఆర్థిక సహాయం, పేద విద్యార్థుల చదువులకు కూడా విచారణ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. పెద్దలు, దాతలు ఈ విషయంలో తమ దాతృత్వ గుణాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

# అలంకారప్రాయంగా చండూరు మార్కెట్ సౌకర్యాలు

- పట్టించుకోని అధికారులు..!
- నిరుపయోగంగా తాగునీటి ట్యాంకులు, మరుగుదొడ్లు
- కనీస సౌకర్యాలు లేక అన్నదాతల అవస్థలు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులు

**చండూరు, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** చండూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో అన్నదాతల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. రైతుల సౌకర్యార్థం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సదుపాయాలు నేడు నిరుపయోగంగా మారినా.. వాటిని బాగు చేయించాల్సిన నాథుడే కరువయ్యాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలు..**

మార్కెట్ యార్డులో రైతులు, హమాలీల దాహార్తిని తీర్చడానికి నిర్మించిన మంచి నీటి ట్యాంకులు, వారి అవసరాల కోసం కట్టిన మూత్రశాలలు, స్నానపు గదులు ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా ఉన్నవి కాస్తా నిర్వహణ లోపంతో కంపు కొడుతుండటంతో రైతులు వాటి దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోతున్నారు. తాగునీటి ట్యాంకులు ఉన్నా.. అందులో చుక్క నీరు లేక అవి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి.

**పట్టించుకోని పాలకవర్గం..**

మార్కెట్ యార్డు అభివృద్ధిని గాలికి వదిలేసి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ చోద్యం చూస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం రైతుల సంక్షేమం గురించి మాట్లాడే నాయకులు, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను




మాత్రం పరిష్కరించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మార్కెట్ యార్డ్ కు వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ, రైతులకి కనీస సౌకర్యాలు కల్పించడంపై లేకపోవడం గమనార్హం.

**రైతుల ఇబ్బందులు..**

దూర ప్రాంతాల నుండి ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను విక్రయించడానికి వచ్చే రైతులు, మార్కెట్ లో కనీసం తాగడానికి గుక్కెడు నీళ్లు లేక, కాలకృత్యాలు తీర్చుకోవడానికి సరైన వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ స్పందించి, వెంటనే శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్లు, స్నానపు గదులకు మరమ్మతులు చేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా..

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** గ్రామానికి అధిక నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం జనంపల్లి నూతన సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని తనవంతుగా గ్రామానికి అధిక నిధులు మంజూరు చేస్తానని, ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తప్పక నెరవేరుస్తానని, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీడీవో రాములు, రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ నాయకులు నంద్యాల బిక్షం రెడ్డి, జినుకల ప్రభాకర్, ఎండి జమీరుద్దీన్, రేఖ యాదయ్య, వేమవరం సుధీర్ బాబు, పోషబోయిన మల్లేష్, అక్కెనపల్లి సైదులు, పులి బిక్షం, నడిగోటి సైదులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని తక్షణం ఇవ్వాల్సిందే..

- ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ డిమాండ్



**ఖమ్మం, డిసెంబర్ 24 (జనం సాక్షి) :** ఎం.పీ.జే జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన అబ్దుల్ మజీద్ షోయబ్‌ను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్‌హెచ్-2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో జర్నలిస్టు నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను వినతి పత్రం ద్వారా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై స్పందించిన అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన, 23.02 ఎకరాల (రెండు కుంటలు) భూమిని ఎలాంటి నిర్లక్ష్యం, కాలయాపన లేకుండా తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం.పీ.జే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం టి.డబ్ల్యూ.జే.ఎఫ్ (హెచ్- 2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ, సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలను జాప్యం చేయడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్, జర్నలిస్టుల డిమాండ్ పూర్తిగా న్యాయమైనదని, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎం.పీ.జే సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నాయకులు కప్పల మధు, ఎం.పీ.జే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిమ్, జిల్లా కార్యదర్శి రజబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

- దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి
- జనవరి 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ఖమ్మం టౌన్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** భారతదేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని ఎన్డీఏ ప్రభుత్వం ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిన్నటి వరకు స్వదేశ పౌరులపైనే మావోయిస్టుల పేరుతో యుద్ధం చేసిన బిజెపి ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని అరెస్టులు చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పగడాల మల్లేష్ -అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మతం, కులం పేరుతో దేశ ప్రజలను విభజిస్తూ రాముడి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ దేశాన్ని ఒక సంక్లిష్ట స్థితికి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థను బిజెపి విధానాలు తీవ్రంగా దెబ్బతీశాయని పెరుగుతున్న ఆర్థిక అంతరాలు దేశ భవిష్యత్తుకు పెనుముప్పుగా మారనున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను ప్రైవేటు



వ్యక్తులకు దోచిపెడుతున్న బిజెపి అర్బన్ నక్సల్స్ పేరుతో తనను ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేసి జైళ్లలో పెట్టాలని ప్రయత్నిస్తున్న క్రమంలోనే ఇన్నయ్య అరెస్టు జరిగిందన్నారు. ఇటువంటి అరెస్టులను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని కూనంనేని హెచ్చరించారు. బిజెపి అనుకూలురైన సంపన్న వర్గాల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణతో ముందుకెళ్తామని కూనంనేని తెలిపారు.

పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 26న వాడ వాడలా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఉత్సహపూరిత వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాలను జరపడంతో పాటు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలన్నారు. -జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రిక సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్నారని కూనంనేని తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసే రీతిలో ఊరూవాడ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామగ్రామానికి, ఇంటింటికి శతాబ్ది ఉత్సవ ముగింపు సమాచారాన్ని చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ధ సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారని దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ చారిత్రిక ఉత్సవ బాధ్యతను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ స్వీకరించడం -అభినందనీయమని అదే రీతిలో ఏర్పాట్లు జరగాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## హౌసింగ్ మార్కెట్‌లో మందగమనం

**న్యూఢిల్లీ:**దేశంలోని ప్రధాన నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఊహించని మందగమనాన్ని ఎదుర్కొంటోంది. 2025 సంవత్సరం ముగింపు నాటికి భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల్లో గృహ విక్రయాలు గణనీయంగా పడిపోయాయి.ప్రాప్‌ఈక్విటీ అనే రియల్టీ సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం, 2025 నాలుగో త్రైమాసికంలో మొత్తం 98,019 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 16 శాతం క్షీణత నమోదైంది. ముఖ్యంగా 2021 మూడో త్రైమాసికం తర్వాత నమోదైన అత్యల్ప విక్రయాల వాల్యూమ్ ఇదే కావడం గమనార్హం.మొత్తం మార్కెట్ డీలా పడినా నవీ ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లు మాత్రం సానుకూల వృద్ధిని కనబరిచాయి. నవీ ముంబై అమ్మకాల్లో 13 శాతం వృద్ధిని నమోదు చేసి స్టార్ పర్ఫార్మర్‌గా నిలిచింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ 4 శాతం వృద్ధితో నిలకడను చాటుకుంది. అయితే, మిగిలిన ఏడు ప్రధాన నగరాల్లో అమ్మకాలు ఏకంగా 31 శాతం వరకు పడిపోయాయి.

ప్రధాన నగరాల్లో అమ్మకాల పరిస్థితి


బెంగళూరు: 15,603 యూనిట్ల విక్రయాలతో గతంతో పోలిస్తే 7 శాతం క్షీణతను చూసింది.హైదరాబాద్: ఇక్కడ కూడా అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి.పుణె: అత్యధికంగా 31 శాతం క్షీణతతో 15,788 యూనిట్లకు పడిపోయింది.చెన్నై, కోల్‌కతా: వరుసగా 16 శాతం వార్షిక క్షీణతను నమోదు చేశాయి.

ప్రీమియం ఇళ్ల వైపు మొగ్గు

అమ్మకాలు తగ్గినప్పటికీ డెవలపర్ల ఆదాయం, ఇళ్ల విలువల విషయంలో ఆసక్తికర మార్పు కనిపిస్తోంది. 2023లో 4.81 లక్షల ఇళ్ల లాంచ్ విలువ రూ.6.3 లక్షల కోట్లుగా ఉంటే, 2024లో లాంచ్ అయిన ఇళ్ల సంఖ్య (4.11 లక్షలు) తగ్గినప్పటికీ, వాటి విలువ మాత్రం రూ.6.8 లక్షల కోట్లకు పెరిగింది. ఇది కొనుగోలుదారులు, డెవలపర్లు లగ్జరీ/ప్రీమియం విభాగం వైపు మళ్లుతున్నారని స్పష్టం చేస్తోంది.

తగ్గిన సరఫరా

కేవలం అమ్మకాలే కాకుండా కొత్త ప్రాజెక్టుల ప్రారంభం కూడా ఈ త్రైమాసికంలో 10 శాతం తగ్గి 88,427 యూనిట్లకు చేరుకుంది. పెరిగిన నిర్మాణ వ్యయం, మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితి వల్ల డెవలపర్లు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్‌లో కొత్త ప్రాజెక్టుల సరఫరాలో వరుసగా 16%, 7% మేర తగ్గుదల నమోదైంది.



# రూపాయికి రక్షణ

### అవసరమైన చర్యలు చేపడుతూ రక్షణ కవచంలా నిలుస్తున్న ఆర్‌బీఐ

**భారత రూపాయి విలువ గత కొన్ని నెలలుగా ఒత్తిడికి లోనవుతోంది. అందుకు అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి, అమెరికా వాణిజ్య సుంకాల పెంపు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ..వంటివి చాలా కారణాలున్నాయి. ఈ క్రమంలో రూపాయి మరింత నేలచూపులు చూడకుండా ఉండేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చురుకైన చర్యలు చేపట్టింది.ప్రస్తుతం (డిసెంబర్ 2025 నాటికి) భారత రూపాయి విలువ అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రక కనిష్ట స్థాయిలకు చేరుకుంది. ఇటీవలి కాలంలో రూపాయి విలువ రూ.91 మార్కును తాకి స్వల్పంగా పుంజుకుంది. ఈ తీవ్ర ఒడిదుడుకులను అరికట్టడానికి ఆర్‌బీఐ తన వద్ద ఉన్న విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఉపయోగించి మార్కెట్‌లో డాలర్లను విక్రయిస్తోంది.**




**న్యూఢిల్లీ:**తాజా అధికారిక సమాచారం ప్రకారం, రూపాయి విలువను కాపాడేందుకు ఆర్‌బీఐ భారీ స్థాయిలో డాలర్లను విక్రయించింది. అక్టోబర్ నెలలో నికరంగా 11.9 బిలియన్ డాలర్లను బహిరంగ మార్కెట్‌లో విక్రయించింది. రూపాయి విలువ రూ.89 మార్కును దాటకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టింది. కానీ అంతర్జాతీయ పరిస్థితులు దృష్ట్యా రూపాయి విలువ రూ.91కు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ వరకు ఆర్‌బీఐ దాదాపు 34.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2.91 లక్షల కోట్లు) విలువైన డాలర్లను అమ్మి రూపాయి పతనాన్ని అడ్డుకుంది. డిసెంబర్ 12, 2025 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 688.95 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సెప్టెంబర్ 2024లో ఉన్న 704 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయి నుంచి కొంత తగ్గినప్పటికీ, ఇప్పటికీ ఇవి దేశానికి పటిష్టమైన రక్షణను కల్పిస్తున్నాయి.

**రూపాయి బలహీనపడటానికి కారణాలు**


ట్రంప్ ప్రభుత్వ సుంకాల పెంపు భారత ఎగుమతులపై ప్రభావం చూపడం రూపాయి బలహీనతకు ఒక కారణం. ఈ ఏడాది విదేశీ మదుపరులు భారత మార్కెట్ల నుంచి సుమారు 17 బిలియన్ డాలర్లను వెనక్కి తీసుకోవడం రూపాయిపై ఒత్తిడి పెంచింది.అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరల పెరుగుదల వల్ల మన దేశం ఎక్కువ డాలర్లను చెల్లించాల్సి రావడం రూపాయి విలువను తగ్గిస్తోంది.

ఆర్‌బీఐ చర్యల పర్యావసానాలు

రూపాయి ఒక్కసారిగా పడిపోతే దిగుమతి చేసుకునే వస్తువుల (పెట్రోల్, ఎలక్ట్రానిక్స్) ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగే అవకశం ఉంది. ఆర్‌బీఐ జోక్యం వల్ల ఈ ధరలు అదుపులో ఉంటాయి. రూపాయి విలువ మరీ అస్థిరంగా ఉంటే విదేశీ పెట్టుబడిదారులు ఆందోళన చెందే ప్రమాదం ఉంటుంది. ఆర్‌బీఐ నియంత్రణ వారిలో నమ్మకాన్ని పెంచుతుంది.


**ప్రతికూలతలు**

డాలర్లను విక్రయించడం వల్ల దేశ విదేశీ మారక నిల్వలు క్రమంగా తగ్గుతాయి. ఇది భవిష్యత్తులో వచ్చే ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కోవడంలో ఆటంకం కావచ్చు. ఆర్‌బీఐ డాలర్లను అమ్మడం వల్ల మార్కెట్‌లో నగదు లభ్యత తగ్గుతుంది. దీన్ని సర్దుబాటు చేసేందుకు ఆర్‌బీఐ ఇటీవల రూ.2.90 లక్షల కోట్ల లిక్విడిటీ లభ్యత చర్యలను ప్రకటించింది.భారత రూపాయి ఒడిదుడుకులకు లోనవుతున్నప్పటికీ, ఆర్‌బీఐ తన వద్ద ఉన్న అపారమైన విదేశీ మారక నిల్వలతో రక్షణ గోడలా నిలుస్తోంది. కేవలం రూపాయి విలువను పెంచడం కంటే, మార్కెట్‌లో తీవ్రమైన అస్థిరత లేకుండా చూడటమే ఆర్‌బీఐ ప్రధాన లక్ష్యమని గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు కుదిరితే రూపాయి మళ్లీ పుంజుకునే అవకాశం ఉంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగడం, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి కారణం. రిలయన్స్, ఐసీఐసీఐ వంటి ప్రధాన స్టాక్స్‌లో విక్రయాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, ఐటీ షేర్లలో అమ్మకాలు కొనసాగాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం మార్కెట్లకు సెలవు కావడంతో ట్రేడింగ్ యాక్టివిటీ కూడా అంతంతమాత్రంగానే ఉంది.సెన్సెక్స్ ఉదయం 85,533.11 పాయింట్ల (క్రితం ముగింపు 85,524.84) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు లాభాల్లో కొనసాగినప్పటికీ.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 85,342.19 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 116.14 పాయింట్ల నష్టంతో 85,408.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 35.05 పాయింట్ల నష్టంతో 26,142.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.78గా ఉంది.




## చిట్టి బ్యాంకులు.. గట్టి బ్యాంకులు!




**ముంబై:**బ్యాంకులు నిత్య అవసరాలు. ప్రజల దైనందిన ఆర్థిక కార్యకలాపాలు బ్యాంకుల మీద ఆధారపడే సాగుతున్నాయంటే అతిశయోక్తి కాదు! దేశంలో ఇటు ప్రభుత్వ రంగ బ్యాంకులతోపాటు అటు ప్రైవేటు రంగంలోనూ పెద్ద కమర్షియల్ బ్యాంకులతోపాటు పేమెంట్ బ్యాంకులని, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులని వివిధ రకాల బ్యాంకులు సేవలు అందిస్తున్నాయి.దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో పేమెంట్ బ్యాంకులు చిన్న ఫైనాన్స్ బ్యాంకులు పెద్ద బ్యాంకులు / యూనివర్సల్ బ్యాంకులు అని రకాలు ఉంటాయి.వీటిలో చిన్న లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులు వంటి ప్రాథమిక సేవలు అందించేవి పేమెంట్ బ్యాంకులు. వీటికి రుణాలు ఇచ్చే అవకాశం ఉండదు. ఉదాహరణకు ఫినో పేమెంట్స్ బ్యాంక్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్.. వంటివి.చిన్న ఫైనాన్స్ బ్యాంకులు చిరు వ్యాపారులు, రైతులు, తక్కువ ఆదాయ వర్గాలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తుంటాయి. అయితే పరిమిత కార్యకలాపాలకే అనుమతి ఉంటుంది. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్? బ్యాంక్ వంటివి ఉదాహరణలు.ఇక పెద్ద బ్యాంకులు.. వీటినే యూనివర్సల్ బ్యాంకులు అని వ్యవహరిస్తుంటారు. ఇవి వ్యక్తులకు, కార్పొరేట్లకు, పరిశ్రమలకు పూర్తి స్థాయి బ్యాంకింగ్ సేవలు అందిస్తాయి. ఉదాహరణకు ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి సంస్థలు.ఆయా బ్యాంకులు తమ సేవలను విస్తృతపరుచుకుంటూ కాలక్రమంలో అప్‌గ్రేడ్ అయ్యేందుకు కేంద్ర బ్యాంకు ఆర్బీఐకి దరఖాస్తు చేస్తుంటాయి.

# పర్యాటకంపై వైపు వడివడిగా..

### సౌదీ అరేబియాలో 'యూనివర్సల్ స్టూడియోస్' మెగా థీమ్ ప్రాజెక్ట్..




**రియాద్:**ప్రపంచ పర్యాటకాన్ని ఆకర్షించేలా సౌదీ అరేబియాలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పట్టాలెక్కబోతోంది. వివిధ దేశా ల్లోని పర్యాటకులను అలరించే 'యూనివర్సల్ స్టూడి యోస్' థీమ్ పార్క్ ఇప్పుడు సౌదీలో ఏర్పాటు కానుంది. రియాద్ సమీపంలోని ఖిద్దియా ఈ ప్రాజెక్టుకు వేదిక కానుంది.వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికల ప్రకారం, యూనివర్సల్ స్టూడియోస్ మాతృ సంస్థ కామ్ కాస్ట్ ప్రతినిధులు ఈ థీమ్ పార్క్ ఏర్పాటుకు సంబంధించి సౌదీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు. కామ్ కాస్ట్ సీఈఓ బ్రియాన్ రాబర్ట్స్ ఇటీవల స్వయంగా ఖిద్దియా సైట్‌ను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రాథమిక దశలో ఉందని, నిర్మాణానికి సంబంధించి తుది అనుమతులు రావాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

**334 చదరపు కిలోమీటర్లు**

ఈ థీమ్ పార్క్ ఏర్పాటు కానున్న ఖిద్దియా ప్రాజెక్ట్ విస్తీర్ణం 334 చదరపు కిలోమీటర్లుగా ఉందని అంచనా. ఇది ఫ్లోరిడాలోని ప్రఖ్యాత డిస్నీ వరల్డ్ కంటే రెండున్నర రెట్లు పెద్దది కావడం గమనార్హం. ఏటా 4.8 కోట్ల మంది సందర్శకులను ఆకర్షించడం దీని లక్ష్యం. ఇది పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే సౌదీ జీడీపీకి సుమారు 4.5 బిలియన్ల డాలర్ల అదనపు ఆదాయం సమకూరుతుంది.

**పర్యాటక రంగంలో దూసుకుపోతున్న సౌదీ**

సౌదీ అరేబియా తన ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం కేవలం చమురుపైనే ఆధారపడకుండా వైవిధ్యీకరించాలని చూస్తోంది. గతేడాది 10 కోట్ల మందికిపైగా సందర్శకులు సౌదీని సందర్శించారు. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 6.09 కోట్ల మంది పర్యాటకులు రావడం గమనార్హం. 2030 నాటికి ఏడాదికి 15 కోట్ల మంది పర్యాటకులను రప్పించాలని సౌదీ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ లక్ష్యంగా పెట్టుకుంది.

## ఉస్మాన్ హాదీ హత్య అందుకే..?

ఢాకా:బంగ్లాదేశ్ ప్రస్తుతం హింసతో అట్టుడుకిపోతుంది. ఇటీవల అక్కడ రాడికల్ నేత ఉస్మాన్ హాదీ మరణంతో అక్కడ అక్కడి మతతత్వ శక్తులు ఆదేశంలోని హిందువులే టార్గెట్‌గా దాడులు చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఇటీవలే హత్యకు గురైన ఉస్మాన్ హాదీ సోదరుడు అక్కడి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో జరిగే ఎన్నికలను ప్రక్కదోవ పట్టించేందుకు యూనస్ ప్రభుత్వమే ఉస్మాన్‌ని హత్య చేయించిందని ఆరోపించారు.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై ప్రస్తుతం దేశవ్యాప్త చర్చ నడుస్తోంది. స్టూడెంట్ లీడర్ ఉస్మాన్ హాదీ మరణం తర్వాత ఆ దేశంలోని మతతత్వ శక్తులు భారత్‌పై పగ పెంచుకున్నాయి. ఈ సంద ర్భంలోనే అక్కడ



నివసిస్తున్న దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని అక్కడి అల్లరిమూకలు తీవ్రంగా కొట్టిచంపారు. అనంతరం మరో హిందూ కుటుంబంపై దాడి చేయగా వారు తృటిలో తప్పించుకున్నారు. ఈ ఘటనలతో భారత్‌లో నిరసనలు మిన్నంటాయు ఢిల్లీలోని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ కార్యలయాన్ని వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ముట్టడించారు.అయితే ఇటీవల జరిగిన ఉస్మాన్ హాదీ హత్యపై ఆయన తమ్ముడు ఒమర్ హాది సంచలన ఆరోపణలు చేశారు. బంగ్లాదేశ్ ప్రభుత్వమే ఎలక్షన్లని తప్పుదారి పట్టించాలనే ఉద్దేశంతో ఉస్మాన్ హాదీని హత్య చేయించిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లోని షాబాద్‌లో ఉస్మాన్ మృతి సంతాపంగా ర్యాలీ నిర్వహించారు అందులో అతన సోదరుడు మాట్లాడుతూ. "మీరే ఉస్మాన్ హాదీని చంపిం చారు. ఇప్పుడు అతని చావు పేరుతో ఎన్నికలకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు.నా సోదరుడు ఎన్నికలు జరగాలని కోరుకున్నాడు. ఆయన నిర్ణయాన్ని గౌరవించి ఎన్నికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి" అని ఒమర్ తెలిపారు.ఉస్మాన్ హాదీ విదేశీ శక్తులకు తలొగ్గడానికి నిరాకరించాడని అందుకే ఆయనను కుట్రపన్ని హత్య చేయించారని తెలిపారు. అతని చావుకు కారణమైన వారు ఏదో ఒకరోజు దేశాన్ని వదిలి పారిపోవాల్సివస్తుందని హెచ్చరించారు. ఉస్మాన్ హాదిని హత్య చేసిన వారిని గుర్తించడానికి ప్రభుత్వానికి 30 రోజుల గడువు ఇస్తున్నామని అంతలోపు వారిని అరెస్టు చేయకపోతే బంగ్లావ్యాప్తంగా తీవ్ర నిరసనలు చేపడతామని అక్కడి నాయకులు యూనస్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.

## ఉషపై వ్యాఖ్యలు.. జేడీ వాన్స్ హెచ్చరిక

వాషింగ్టన్: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత సంతతికి చెందిన తన సతీమణి ఉషా వాన్స్‌ను తిట్టేవారిపై జేడీ వాన్స్.. అసహనం వ్యక్తం చేశారు. ఉషను జాతిపరంగా కించపరిచేలా చేసిన వ్యాఖ్యలకు వాన్స్ కౌంటరిచ్చారు.ఇటీవల తన పాడ్‌కాస్ట్‌లో ఉషను జాతిపరంగా కించపరిచేలా.. ఉపాధ్యక్షుడిని జాతి ద్రోహిగా పేర్కొంటూ నిక్ విమర్శలు చేశారు. దీనిపై వాన్స్ స్పందించారు. ఈ సందర్భంగ వాన్స్ మాట్లాడుతూ.. 'నేను ఒకటే స్పష్టం చేయదలుచుకున్నా. నా భార్యపై విమర్శల దాడి చేసేవారు.. జెన్ సాకీగానీ, నిక్ ఫ్యూయెంటెస్‌గానీ.. వారు ఎవరైనాగానీ అశుద్ధం తినొచ్చు. అమెరికా ఉపాధ్యక్షుడిగా అది నా అధికారిక విధానం. ప్రజలను జాతిపరంగా, సంస్కృతిపరంగా జడ్జ్ చేసేవారిపట్ల నా వైఖరి ఇలాగే ఉంటుంది. వారు యూదులైనా, శ్వేతజాతీయులైనా అంతే. మనం అలా వ్యవహరించకూడదు' అని స్పష్టం చేశారు.

ఉద్యోగాలకు క్రైస్తవంతో లింకుపై విమర్శలు

ఇక, అంతకుముందు.. ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు, ఉపాధికి, మతానికి ముడిపెడుతూ మరోసారి నోటికి పని చెప్పారు. అమెరికా తాలూకు నిజమైన క్రైస్తవ గుర్తింపు కేవలం వ్యక్తిగత విశ్వాసాలకే పరిమితమైనది కాదు. ఈ దేశ ఉపాధికి, ముఖ్యంగా హెచ్-1బీ వీసాలకు కూడా సంబంధించినది. అమెరికా కంపెనీలు మూడో ప్రపంచ దేశాల నుంచి కారుచౌకగా ఉద్యోగులను దేశంలోకి గుమ్మరించడం సరికాదు. వ్యక్తి కుటుంబం ఎంత ముఖ్యమో, దేశ క్షేమం కోసం ప్రభుత్వం ఏం చేస్తోందో పూర్తి అవగాహన కలిగివుండటం కూడా అంతే ముఖ్యం. అది మన కనీస బాధ్యత అంటూ సోమవారం వ్యాఖ్యలు చేశారు.



## ఇది గ్రాఫిక్స్ కాదు.. నిజంగా రోబోనే!

**న్యూఢిల్లీ:**సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో గాల్లోకి ఎగిరి విన్యాసాలు చేసే రోబోలు నిజ జీవితంలోకి వచ్చేస్తున్నాయి. 'టెర్మినేటర్' సినిమాలో విధ్వంసం సృష్టించిన 'టీ800' గుర్తుండే ఉంటుంది కదా!సరిగ్గా అదే పేరుతో చైనా కొత్త రోబో తయారు చేసింది. అయితే టెర్మినేటర్‌లో మాదిరి విధ్వంసం సృష్టించేదిగా కాకుండా, మానవాళికి సహాయపడేలా చైనాకు చెందిన రోబోటిక్స్ సంస్థ 'ఇంజిన్ ఏఐ' హ్యూమనాయిడ్ రోబోను అభివృద్ధి చేసింది. ఇటీవల జరిగిన ఓ ప్రదర్శనలో ఈ రోబో చేసిన కుంగ్ ఫూ విన్యాసాలు ఆశ్చర్యపరిచాయి.2023లో స్థాపించిన ఈ ఇంజిన్‌ఏఐ స్టార్టప్ కంపెనీ తక్కువ సమయంలోనే రోబోటిక్స్ రంగంలో సంచలనం సృష్టించింది. 'బోర్న్ టు సబ్‌వర్ట్' (వ్యవస్థను మార్చడానికే పుట్టింది) అనే నినాదంతో వస్తున్న టీ800 లైవ్ డెమోల్లో హై-కిక్స్, స్పారింగ్ మూమెంట్స్‌తో ప్రేక్షకులను ఎంతో ఆకర్షిస్తోంది. దీని చురుకుదనం చూసిన చాలామందికి ఇది అసలైన రోబోనా లేక కంప్యూటర్ గ్రాఫిక్సా అనే సందేహం కలగకమానదని కొందరు చెబుతున్నారు. విమర్శలకు సమాధానంగా కంపెనీ మేకింగ్ వీడియోలను విడుదల చేసింది. సీఈఓ జావో టోంగ్యాంగ్ స్వయంగా ఆ రోబోతో తలపడిన వీడియోను సైతం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.టీ800ని అత్యంత నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించినట్లు కంపెనీ చెప్పింది. 1.73 మీటర్ల ఎత్తు, 75 కిలోల బరువు ఉండే ఈ రోబోను ఏరోస్పేస్ గ్రేడ్ మెగ్నీషియం-అల్యూమినియం మిశ్రమంతో తయారు చేసినట్లు పేర్కొంది. 450 ఎన్‌ఎం టార్క్ కీళ్ల సామర్థ్యంతో ఇది అథ్లెట్ల తరహాలో కదలగలదని చెప్పింది. ఇది ఒక్కో చేతిలో 5 కిలోల వరకు వస్తువులను సులువుగా లేపగలదు. ఈ రోబోలో అధికంగా వేడి జనరేట్ అవ్వకుండా ఉండటానికి అధునాతన కూలింగ్ సిస్టమ్ కూడా ఉంది. నాలుగు గంటల పాటు నిరంతరాయంగా పనిచేసేలా మాడ్యులర్ సాలిడ్-స్టేట్ బ్యాటరీని ఇందులో అమర్చినట్లు కంపెనీ తెలిపింది.టీ800 ప్రాజెక్ట్ కోసం హువాంగ్‌పు రివర్ క్యాపిటల్ వంటి సంస్థల నుంచి 1 బిలియన్ యువాన్ల (సుమారు రూ.1,180 కోట్లు) భారీ నిధులను ఇంజిన్ ఏఐ సేకరించింది. ఈ నిధులతో 2026 మధ్య నాటికి టీ800 రోబోలను భారీ స్థాయిలో ఉత్పత్తి చేసి డెలివరీ చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. టెస్లాకు చెందిన ఆప్టిమస్, బోస్టన్ డైనమిక్స్‌కు చెందిన అట్లాస్ వంటి దిగ్గజ రోబోలతో టీ800 పోటీ పడనుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పాక్ నేత తిరుగుబాటు.. భారత్‌కు మద్దతు



**ఇస్లామాబాద్:** పాకిస్తాన్‌కు చెందిన నేత ఒకరు తమ దేశం వ్యవహరిస్తున్న తీరుపై పశ్చాత్తాప ధోరణిలో మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. ఆఫ్ఘనిస్తాన్‌పై పాక్ జరిపిన సైనిక దాడులను జమియత్ ఉలేమా ఈ ఇస్లాం ఎఫ్ (జేయూఐ-ఎఫ్) చీఫ్ మౌలానా ఫజ్లూర్ రెహ్మాన్ తప్పుబ ట్టారు.పాక్ సైన్యం జరిపిన దాడు ల్లో సామాన్య పౌరులు మృతి చెం దడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫ్ఘనిస్తాన్‌పై దాడులు చేయడం సరైనదని పాక్ భావిం చినప్పుడు.. భారతదేశం తన పొరుగుదేశమైన పాకిస్తాన్‌పై దాడులు చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రస్తావిస్తూ రెహ్మాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత మే 7న భారత దళాలు పాకిస్తాన్ భూభాగంలోని బహవల్పూర్, మురిద్కే, పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై క్షిపణి దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## ఏకమైన ఠాక్రే అపూర్వ సోదరులు

మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్‌ఎస్) అధినేత రాజ్ ఠాక్రే బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు అదే సమావేశంలో ఉన్న మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ.. "ఏం జరిగినా.. ముంబయి మాతోనే ఉంటుంది" అని అన్నారు.బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే 32 జిల్లాల కౌన్సిళ్లు, 336 పంచాయతీ సమితులకు ఒకేవిడతలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించాయి. ఇదొక చరిత్రాత్మక ప్రారంభమని ఉద్ధవ్ పార్టీ నేత సంజయ్ రౌత్ అభివర్ణించారు. ఏక్‌నాథ్ శిండే నేతృత్వంలోని శివసేన- భాజపా కూటమితో అసంతృప్తిగా ఉన్నవారు తమతో కలిసి రావొచ్చని ఆహ్వానించారు. కాగా.. కొన్నినెలల క్రితం తొలిసారి ఈ ఇద్దరు ఠాక్రేలు ఒకే వేదికపై మెరిశారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్నారు.

# రైతులు సంఘటితంగా మారాలి

- "వైభవంగా కిసాన్ గ్రామీణ మేళాను" ప్రారంభించిన మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ
- కిసాన్ జాగరణ అధ్యక్షులు, కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు




**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 24(జనంసాక్షి):** "వైభవంగా కిసాన్ గ్రామీణ మేళాను" కరీంనగర్లోని అం బేడ్కర్ స్టేడియంలో బుధవారం రోజు మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పట్లతో వేల తాళాలతో వారికి ఆహ్వానం పలికారు. కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభం చేయడంతో పాటు అనేక యంత్రాలు, సీడ్స్, డైరీ, ఆర్గానిక్ స్టోర్స్ ను వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ... రైతు లు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారా నే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరల కు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కిసాన్ జాగరణ అధ్యక్షులు, కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపో తుందని అభివృద్ధి పలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు, ఇతర చేతివృత్తుల పైపు మరలకుం డా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగా ల వైపు నగరాలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిమానాలకు దారితీ స్తుందని తెలిపారు. గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక, ముఖ్యంగా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుకై వారిని చైతన్యపరచుటకై కిసాన్ జాగారం 2022 - 23 ఈ సంవత్సరం 25 లో కూడా ఈ కిసాన్ గ్రామీణ మేళాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు కిసాన్ గ్రామీణ మేళా నిర్వహించడం ఎంతో ఆర్హ నియమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడు తూ... వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చాలని ప్రయత్నం ఈ కిసాన్ గ్రామీణ మేలని ఇలాంటి గ్రామీణ మేళాలు రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని జరపవలసిన అవసరం ఉందని తెలిపారు. కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ... కరీంనగర్ డైరీ 12,000 సభ్యత్వంతో ప్రారంభమై నేడు లక్షకు పైగా సభ్యులతో తెలంగాణలోనే అత్యధిక పాలు, పాల ఉత్పత్తులు వ్యాపారం చేస్తే సంస్థగా ఎదిగిందని తెలిపారు. రైతులకు, పశు పోషణను ప్రోత్సహించాలని ఉద్దేశంతో కిసాన్ గ్రామీ ణ మేళాను నిర్వహిస్తున్నారని ఇలాంటి మేళాలు ఇంకా ఎన్నో నిర్వహించి, రైతులతో పాటుగా చేపల పెంప కం, గొర్రెల పెంపకం, డైరీ రైతులను ప్రోత్సహించవలసిన అవ సరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు జాగ్రత్తగా అనేక రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రైతు నాయకులు, ఎంపీ ఓ అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షు లు, రైతులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బాధ్యత తీసుకోవాలి

- మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జే.ఎ.సి ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన స్థానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో అఖిల పక్ష జే.ఎ.సి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావ రిఖనిలో జరుగుతున్న అక్రమ కుల్చివేతలు చిరు వ్యాపారుల దుకణాల కుల్చివేతలపై చర్చించారు. చిరు వ్యాపారులకు నూతనంగా నిర్మాణం చేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లో దుకణాలు ఉచితంగా ఇవ్వాలని, ఇటివల గోదావరిఖని పట్టణంలో దారి మైసమ్మ గుడులను కుల్చిన అధికారులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. గురువారం గోదావరి ఖని ప్రధాన చౌరస్తాలో సిరిశెట్టి మల్లేష్ దీక్షకు మద్దతుగా జే.ఎ.సి కమిటి దీక్షలో పాల్గొని పూర్తి కార్యచరణ దీక్ష శిబిరం వద్ద ప్రకటిస్తామని జే.ఎ.సి కమిటి తెలిపారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రాంతంలోని కార్మిక సంఘాలు వ్యాపారులు కుల సంఘాలు రాజకీయ పార్టీ లను అఖిల పక్ష జే.ఎ.సి లోకి అహ్వానిస్తున్నమని వారు కలసి రావాలని కోరారు. ఈ సమావేశం లో బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు లు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు, పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకు లు తోట వేణు, బీ.జే.పి పార్టీ మేరుగు హన్మంత్ గౌడ్ కొండపర్తి సంజీవ్ కోమళ్ల మహేష్ న్యూ ఇండియా పార్టీ నాయకులు జే.వి.రాజు వేముల అశోక్ ఐఎఫ్టియు నాయకులు కృష్ణ, సిపిఐ(ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు తోకల రమేష్ తో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల కృష్ణ వేణి గాధం విజయ, జనగామ కవిత సరోజినీ, బుర్రి వెంకటేష్, రమ్య యాదవ్, ఇరుగు రాళ్ల శ్రావన్, కొడి రామక్రిష్ణ, చింటూ, పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవం
- హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై.వి.గణేష్
- పాల్గొన్న అధికారులు, వినియోగదారుల ఫోరమ్ ప్రతినిధులు




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 24 (జనంసాక్షి) :** వినియోగదారుల హక్కులపై అవ గాహన కల్పించాలని హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి.గణేష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పౌర సరఫరాలు, తూనికలు కొలతలు శాఖల ఆధ్వర్యం లో చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆయా శాఖల అధికారులు తెలియజేశారు. ఈ సమావే శంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్ మాట్లాడుతూ సమాజంలో వినియోగ దారులు తమ హక్కులను గురించి తెలుసుకుని మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినియోగదారులు ఎక్కువగా మోసపూరిత తూకా లతో నష్టపోవడం జరుగుతుందని అందుకు గాను తూనికలు కొలతల శాఖ తనిఖీలు నిర్వహించా లన్నారు. తప్పని సరిగా ప్రతి సంవత్సరం తూ కాల రాళ్లకు స్టాంపింగ్ వేయడం జరగాలని సంబ ంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారుడు వస్తువులు కొనుగోలు చేసిన పుడు అందుకు సంబంధించిన బిల్లులు పొందే విధంగా వినియోగదారుల్లో అవగాహన కల్పిం చాలన్నారు. వినియోగదారులకు హక్కులపై అవ గాహన కల్పించడం ద్వారా మోసాలకు గురి అయినప్పుడు సంబంధిత రసీదులను సమర్పి ంచడ ం ద్వారా చట్ట ప్రకారం చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలిపారు.

**జిల్లా స్థాయి మొదలు:**

కొని గ్రామస్థాయి వరకు వినియోగదారులకు జరు గుతున్న మోసాలపై ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు వినియోగదారుల ఫోరమ్ అవగాహన కల్పి ంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లా వినియోగదారుల ఫోరం సూచనలను పరిగణనలోకి తీసుకొని వ్యవస్థను బలోపేతం చేయడానికి గాను జిల్లా వినియోగదారుల ఫోరం పునరుద్దించుటకు ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ న్యా య వ్యవస్థ ద్వారా సాంకేతిక, వినూత్న పద్ధతుల ను ఏకీకృతం చేసి వినియోగదారుల కేసులు పరి ష్కారాన్ని వేగవంతం చేయడం జరుగుతుం దన్నా రు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, తూనికలు కొలతల శాఖ అధికారి వెంకటేష్,రాష్ట్ర వినియోగదారుల ఫోరం అధ్యక్షు లు రతన్ సింగ్ ఠాగూర్, కార్యదర్శి సూరజ్‌తో పాటు ఓరుగల్లు వినియోగదారుల ఫోరం సభ్యులు దండు యుగేందర్, శోభ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ

- మంథని నియోజకవర్గ పల్లెల రోడ్లకు మహర్దశ
- గుంతల, గతుకుల రోడ్లకు మోక్షం
- 14 బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 43.93 కోట్లు మంజూరు చేయించిన మంత్రి





**మంథని, (జనంసాక్షి) :** మంథని నియో జకవర్గంలోని పల్లెల రోడ్లకు మహర్దశ సంతరించుకోనుంది. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో గుంతల, గతుకు ల రోడ్లకు మోక్షం లభించింది పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలోని 14 రోడ్లను (12 సిఆర్ఆర్, 2 డిఎంఎఫ్టి గ్రాంట్ల ద్వారా 43 కోట్ల 93 లక్షల విలువ చేసే నిధులనురాష్ట్ర ఐటీ పరిశ్ర మల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని మంజూరు చేయించారు. 1. జెడ్పి రోడ్ నర్సింగాపూర్ నుండి పాత రేగులగూడెం వరకు - 2.30 కోట్లు, 2) పిడబ్ల్యుడి రోడ్ కాటారం నుండి సబ్ స్టేషన్ పల్లి వయా దుబ్బగూడెం వరకు - 3 కోట్లు, 3) నాగారం క్రాసు రోడ్ నుండి వేంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు (కన్నాల గ్రామం మంథని మండలం) - 2.50 కోట్లు, 4) వల్లెంకుంట నుండి మానేరు వరకు (మల్హర్ రావు మండలం) - 1.80 కోట్లు, 5) పిడబ్ల్యుడి రోడ్డు గుమ్నూర్ నుండి పిడబ్ల్యుడి రోడ్డు కాకర్లపల్లి వయా దొంతులపల్లి - 3.75 కోట్లు (డిఎంఎఫ్టి గ్రాంట్), 6) మహదేవ్ పూర్ నుండి గోదావరి వయా ఫకీర్ వాడ - 3 కోట్లు, 7) హరిపురం నుండి పోతారం వయా ట్యాంక్ బండ్ - 2 కోట్లు, 8) చిన్నఓదెల నుండి మానేరు వరకు - 1 కోటి, 9) వైడ్నింగ్ అండ్ శ్రెంతనింగ్ రోడ్డు పెంచికల్ పేట్ నుండి గేటు గేట్ వరకు - 9.90 కోట్లు( డి ఎం ఎఫ్ టి నిధులు), 10) పిడబ్ల్యుడి రోడ్ నుండి విలోచవరం వయా అయ్యగారి చెరువు వరకు - 3.62 కోట్లు, 11) కన్నాల నుండి మల్లేపల్లి వరకు - 1.82 కోట్లు, 12) పిడబ్ల్యుడి రోడ్ నుం డి గోదావరి వయా పలిమెల - 3.24 కోట్లు, 13) ఆర్ అండ్ బి రోడ్డు సుబ్బయ్యపల్లి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ప్రతాపగిరి వరకు - 3.50 కోట్లు, 14) తారు రోడ్డు బెగ్లూర్ నుండి గోదావరి వయా హనుమాన్ టెంపల్ వరకు (మహాదేవ్ పూర్ మండలం) - 2.50 కోట్లు మంజూరైన వాటిలో ఉన్నాయి. పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ (రోడ్స్) డిపార్ట్మెంట్ నుండి మంజూరు మంజూరైన 14 తారు రోడ్లకు సంబంధిం చిన గ్రామాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఇసుక దందా కోసమే చెక్‌డ్యాం కూల్చేసిండ్లు.!

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని, (జనంసాక్షి) :** అడవిసోమన్‌పల్లి మానేరు నిర్మించిన చెక్‌డ్యాంను ముమ్మాటికి కాంగ్రెస్ నాయకులే ఇసుక దందా కోసమే కూల్చివేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముందు నుంచి ఈ ప్రాంతంలో చెక్‌డ్యాంలు నిర్మించడం ఇష్టం లేదని పదేపదే చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాంను తన అనుచరులతో కూల్చేపిచ్చినట్లుగా ఆయనే ఒప్పుకున్నట్లుగా ఆయన ఉపన్యా యం వింటే అర్థం అవుతున్నదని విమర్శించారు. చెక్‌డ్యాంను సందర్శించిన మాట్లాడిన తీరు హస్యాస్పదంగా ఉందన్నారు. చెక్‌డ్యాంలు ఇసుక మాఫియా కోసమే నిర్మించారని, ఎవరి లబ్ది కోసమో నిర్మించారని ఆరోపణలు చేసిన మంత్రి తన అవివేకాన్ని చాటుకున్నారని ఎద్దేవా చేశారు. ఎక్కడైనా చెక్‌డ్యాంలు ఇసుక కోసం కడుతారా..?, లేక నీళ్లను నిల్వ చేసుకోడానికి కడుతారా..? అని ఆయన ప్రశ్నించారు. చెక్‌డ్యాంలు కడితే నీళ్లు నిలుస్తాయని, ఆ నీళ్లను మాఫియా ఎత్తుకుపోతుందా అని ప్రశ్నించారు, అదే చెక్‌డ్యాంలు లేకపోతనే ఇసుక దోపిడి చేయవచ్చని, మాఫియాను నడిపించవచ్చనే విషయం తెలియక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా ఆలోచన చేసి భూగర్భజలాల పెంపుతో పాటు పశువులు, పక్షులు ఇతర జలచరాల కోసం చెక్‌డ్యాంల నిర్మాణం చేశామని, మంథని బొక్కలవాగుపై కూడా చెక్‌డ్యాం అవసరం లేదని మాట్లాడాడని గుర్తు చేశారు. రెండు రోజుల క్రితమే వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ వచ్చి పరిశీలించి ఇది ఖచ్చితంగా పేల్చివేతనేనని స్పష్టం చేశారని అన్నారు. చెక్‌డ్యాం నాణ్యతతో నిర్మించలేదని మంథని ఎమ్మెల్యే ధృవీకరిస్తూ విచారణకు ఆదేశించామని అంటున్నారని, మంత్రి స్థాయిలో నాణ్యత లేదని చెబుతుంటే అధికారులు మరో తీరు నివేదిక ఇస్తారా అని ఆయన ప్రశ్నించారు. మంథనిలో మాజీ వార్డు కౌన్సిలర్ ఇళ్లను అన్యాయంగా కూలగొట్టారని, ముందుగా అనుమతి ఇచ్చి ఆ తర్వాత కూల్చి వేశారని ఆయన తెలిపారు. దేశంలోనే చెక్‌డ్యాం వద్దనేటోళ్లను చూడలేదని, కానీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఒక్కడేనని ఆయన అన్నారు. సమాజం మేల్కొనే వరకు చైతన్యవంతం అయ్యే వరకు పుట్ట మధు విస్మరించడని స్పష్టం చేశారు. చెక్‌డ్యాం కూల్చివేతపై విచారణ చేయకుండానే కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారుల పైచర్యలు తీసుకోండి

- కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను విస్మరించడం బాధాకరం
- జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 24(జనంసాక్షి):** ప్రభుత్వ కార్యక్ర మాలలో ప్రోటోకాల్ పాటించని అధికారుల పై కఠిన చర్యలు తీసుకో వాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ , జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిన్న కరీం నగర్ సి.ఎస్.ఐ ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జిల్లా యంత్రా ంగం ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయని, ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నగర ప్రతినిధులను కలుపు కొని సంబంధిత అధికారులు కార్యక్రమాన్ని సమన్వయం చేసే ప్రయత్నం చేసారు. కాని ఈ కార్యక్రమానికి సంబంధించి విడుదలైన ఫోటోలు, సమాచారంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనా రాయణ ఫోటోను, వారి పాల్గొనడాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదని ఇటీవల జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో (7వ వార్డు) వారి నియోజకవర్గం పరిది అయిన ప్పటికీ కార్యక్రమం అంశాలు అధికారిక ఫోటోలు, సమాచారంలో పొందు పరచలేదని ఆయన గుర్తు చేశారు. ఇలా పునరావృతంగా ఒక ఉన్నత విద్యావంతుడు, అత్యంత గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న, ఒక దళిత ప్రజా ప్రతినిదిని విస్మరించడం వల్ల ప్రజల్లో అయోమయం ఏర్పడుతోందని, అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా సామాజిక అంశాలను పరిగణ లోకి తీసుకొని ఇలా వ్యవహరిస్తుందా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవు తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులకు తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వడం అత్యంత అవసరం అని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్ట ర్ తగు చర్యలు తీసుకోవాలని, దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్య లు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు మామిడి అనిల్, సముద్రాల లక్ష్మణ్, జుంజుపల్లి వివేక్, గొట్టే బాబు, కన కం విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మణికంఠ, పాల్గొన్నారు.

# నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే

- లేకుంటే హైదరాబాద్ నడిబొడ్డున స్థానిక ప్రజాప్రతినిధులతో పరేడ్
- బీజేపీ సర్పంచులను గెలిపించిన 108 గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ఆత్మీయ సన్మానంలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 24 (జనంసాక్షి):** రాబోయే నెల రోజుల్లో రాష్ట్రం లోని గ్రామ పంచాయతీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్ప ంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబా ద్‌లో పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరిం చారు. నిధులను మంజూరు చేసిన తరు వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశా రు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల విడుద లలో జాప్యం చేస్తే కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తా మని అల్టిమేటం ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులను గెలిపించిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. బుధవారం రోజు కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో బీజేపీ ఆధ్వ ర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్మాట్లా డుతూ... ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులం దరికీ హృదయ పూర్వక అభినందనలు. సర్పంచ్ గిరి చేయాలంటే ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సహకారం తప్పనిసరి. ఈ ముగ్గురు కలిసి ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. మీ గెలుపు కోసం కుటుం బ సభ్యులతోపాటు కార్యకర్తలు, సీనియర్ నాయకులు అంతా కలిసి క్రుషి చేశారు. వీళ్లందరి క్రుషివల్లే 108 మంది సర్పంచు లను బీజేపీ మద్దతుతో గెలిచారు. దాదాపు 100 స్థానాల్లో అతి తక్కువ ఓట్లతో ఓడిపో యి రెండో స్థానంలో నిలిచారు. ఇకపై బీజేపీ సర్పంచులున్న 108 గ్రామాల అభివృ ద్ధికి నా మొదటి ప్రాధాన్యత అని ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఆయా గ్రామా లను తీర్చిదిద్దుతమని, ఎంపీ లాడ్స్ తోపా టు సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తా, ప్రతి గ్రామంలో ఒక వాటర్ ప్లాంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నా, ప్రతి స్కూల్‌లో టాయి లెట్లను నిర్మిస్తాం, ప్రతి గ్రామంలో విద్య, వైద్యం నా తొలి ప్రాధాన్యత, అతి త్వరలో 9వ తరగతి చదివే విద్యార్థులకు సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేయిస్తా, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లేని పరికరా లను కరీంనగర్, వేములవాడ, హుజూ రాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందజేసిన, ఇకపై బీజేపీ సర్పంచ్ లు గెలిచిన గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందిస్తానని తెలిపారు. బీజేపీ సర్పం చులన్న గ్రామాలతోపాటు మిగిలిన గ్రామా ల అభివృద్ధి విషయంలోనూ సహకరిస్తా, ఆయా గ్రామాల్లో గెలిచిన సర్పంచులు సైతం ఇగోలను పక్కనపెట్టి అభివృద్ధి విష యంలో కలిసి రావాలని, చివరగా నేను చెప్పేదొక్కటే గెలిచాక సర్పంచుల ప్రవర్తన లో మార్పు రావొద్దని, ప్రజలను చిరునవ్వు తో పలకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి క్రుషి చేయాలని కోరుతున్నానని తెలిపారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** ఏసుక్రీస్తు బోధనలు చాలా విలువైనవని స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ ప్రేమ, ఆప్యాయతకు నిర్వచనమని, సంతోషానికి ప్రతీకనీ వారు గుర్తు చేశారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టువంటి ఏసుక్రీస్తు చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ చాలా గొప్ప పండుగని, ఈ పండుగ రోజున ప్రత్యేక ప్రార్థ నలు చేస్తారని, ఇళ్లను చర్చిలను విద్యుత్ దీపాలతో చాలా అందంగా అలంకరించుకుంటారని, బంధుమిత్రులతో ఈ పండుగను సైతం చాలా రెట్టింపు ఉత్సాహంతో జరపకో వడమే కాకుండా పండగలో ఉన్నటువంటి మాధుర్యాన్ని ఇతరులకు తెలియజేస్తారని వారు చెప్పారు. ఏసుక్రీస్తు బోధి ంచినటువంటి ప్రేమ, ఆప్యాయత, ఐక్యత, విధేయత, అను రాగం తదితర గుణాలన్నింటిని పెంపొందించుకోవాలని మానవత్వంతో మెదిలి మానవజాతికి అండగా ఉండాలని అదేవిధంగా సమాజంలో చోటు చేసుకునేటువంటి అభివృద్ధి ప్రక్రియకు చేయూతనివ్వాలని వారు చెప్పారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుం దని వారు చూపెట్టినటువంటి మార్గదర్శకాలను నేటికీ చక్క గా అమలుపరచడం వలన ఫలితాలు పొందుతున్నారని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశిం చినటువంటి ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతం చాలా ఆలోచింప చేసింది. రంగనాన్ని క్రిస్మస్ టీలతో శాంతా క్లాస్ ఆకనాల తో చక్కగా అలంకరించి పండుగ వార్త మరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "మీ డబ్బు - మీ హక్కు'

**క్లెయిమ్ చేయని సొమ్మును తిరిగి పొందవచ్చు**
**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల , డిసెంబర్ 24, (జనంసాక్షి):** "మీ డబ్బు - మీ హక్కు" కార్యక్రమం ద్వారా బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్ట్ ఆఫీసులలో ఖాతాలు కలిగి క్లెయిమ్ చేయని సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం చేతన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం అపర్ణ రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రశాంత్, ఎడిసిసి ఏజీఎం రవి కిషోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కిరణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్య వతి లతో కలిసి ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తులను సమర్థవంతంగా, త్వరగా పరిష్కరిం చేందుకు నిర్వహించిన కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ 10 సంవత్సరాలు దాటి ఖాతాలలో నిలువ ఉండి వినియోగించని నగదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ లో జమ చేయడం జరుగుతుందని, ఇట్టి క్లెయిమ్ చేయని నగదుకు సంబంధించి ఎవరైనా సంబంధిత బ్యాంకులో కె.వై.సి. డాక్యుమెంట్ , ఇతర సంబంధిత ధ్రువప త్రాలు సమర్పించడం ద్వారా నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు. అన్ క్లెయిమ్ నగదు సంబంధిత వివరాలను బ్యాంకుకు వెళ్లి / రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఉద్గం (ఒఆఉంట) పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ఈ విషయమై గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఆర్థిక అక్షరాస్యత ద్వారా వయోజనులకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లలో అవాంఛిత లింకుల ద్వారా సైబర్ మోసానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల ని, ఓ.టి.పి. ఎవరికీ చెప్పవద్దని, అత్యాశ, అమా యకత్వం ద్వారానే డబ్బులు నష్టపోవడం జరుగు తుందని తెలిపారు. జిల్లాలోని 475 ఖాతాలకు సంబంధించి 2 కోట్ల 88 లక్షల రూపాయల క్లెయిమ్ సొమ్మును సెటిల్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లాలోని కొన్ని అన్ క్లెయి మ్ ఖాతాల నుంచి సెటిల్ అయిన ఖాతాలకు సంబంధించిన చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విదేశాంగ విధానంలోనూ పీవీ దూరదృష్టి

- ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాదు.. దేశ నిర్మాణంలోనూ ముఖ్య పాత్ర
- పీవీ ఘాట్ వద్ద పీవీ ప్రభాకర్ రావు, ప్రముఖుల నివాళులు

**హైదరాబాద్ డిసెంబర్ 24, (జనంసాక్షి):** పీవీ ఘాట్ వద్ద మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు పీవీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, నరసింహారావు వారసత్వం కేవలం ఆయన అమలు చేసిన చారిత్రక ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాదని, దేశ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో విశాలమైనదని స్పష్టం చేశారు. ఆయనను ఒక కర్మయోగి, స్థితప్రజ్ఞుడుగా వర్ణించిన ప్రభాకర్ రావు, లోతైన మేధస్సు, అంతర్గత శాంతి, అపార సహనంతో దేశాన్ని కీలక మలుపులో నడిపించిన మహానాయకుడిగా నరసింహారావును స్మరించారు. నరసింహారావు బహుముఖ ప్రతిభను గుర్తు చేస్తూ, భూ సంస్కరణలు, విద్యా సంస్కరణల ప్రగతిలో ఆయన కీలక పాత్ర పోషించారని ప్రభాకర్ రావు తెలిపారు. సామాజిక సమానత్వం, జ్ఞాన సాధికారతే భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధికి మూలాధారమన్న నమ్మకంతో ఆయన ఈ సంస్కరణలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నవోదయ విద్యాలయాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విదేశాంగ విధానంలోనూ నరసింహారావు దూరదృష్టిని ప్రస్తావించిన ప్రభాకర్ రావు, ముఖ్యంగా లుక్ ఈస్ట్ పాలసీ ద్వారా దక్షిణాసియా దేశాలతో భారత సంబంధాలకు కొత్త దిశ చూపారని చెప్పారు. ఈ విధానం భారతదేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను బలోపేతం చేసిందని అన్నారు. అణు శక్తి, క్షిపణి సాంకేతికత రంగాల్లో భారత్ సాధించిన పురోగతికి కూడా నరసింహారావు వ్యూహాత్మక ఆలోచనలు, నిశ్శబ్దమైన కానీ దృఢమైన



నిర్ణయాలే పునాది అని తెలిపారు. ఇవే జాతీయ భద్రతకు, సాంకేతిక స్వావలంబనకు మార్గం వేశాయని అన్నారు. "విద్యావంతతకు విన యం, ధైర్యానికి సమన్వయం, సంస్కరణలకు స్థిరత్వం కలగలిపిన నాయక త్వమే నరసింహారావు ప్రత్యేకత. నేడు మనం చూస్తున్న నూతన భారతంలో ఆయన ఆలోచనల ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది," అని పీవీ ప్రభాకర్ రావు అన్నారు. ఈ స్మారక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెచ్. వేణుగోపాల్ రావు, ఎస్.రాజయ్య, బీజేపీ చీఫ్ మీడియా ప్రతినిధి ఎన్.వి. సుభాష్, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షుడు డా.తనుగుల జితేందర్ రావు, పీవీ శరత్, పి. సుశీల్ కుమార్, పీవీ మాధన్ మోహన్, పీవీ కిరణ్, ఎం.హరిబాబు, ఉదయ్ నాగరాజు ప్రముఖులు, పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. దేశ ప్రజాస్వామ్య, అభివృద్ధి ప్రయాణాన్ని మలిచిన దార్శనికుడు, సంయమనంతో కూడిన సంస్కరణవాది అయిన పీవీ నరసింహారావుకు ఈ సభలో పాల్గొన్నవారు గంభీరంగా నివాళులు అర్పించారు.

# ఫిబ్రవరి 6 నుండి 8 వరకు క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో

**ఖైరతాబాద్, డిసెంబర్ 24 (జనంసాక్షి):** భారత దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యు న్నత సంస్థ అయిన క్రెడాయ్ హైదరాబాద్, ఫిబ్రవరి 6 నుండి 8 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లోని హాల్ 4లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026 ను నిర్వహిం చనున్నట్లు ప్రకటించింది. క్రెడాయ్ హైదరాబాద్లోని సీనియర్ నాయకత్వం, అధ్యక్షుడు ఎన్.జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బి.జగన్నాథ్ రావు , జనరల్ సెక్రటరీ




కె.క్రాంతికిరణ్ రెడ్డి, ప్రాపర్టీ షో కన్వీనర్ సుశీల్ కుమార్ జైన్, కో-కన్వీనర్ ఎన్.వేణుగోపాల్ లతో పాటు, ఆఫీస్ బేరర్లు అండ్ మేనేజింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జైదీప్ రెడ్డి మాట్లాడుతూ 2025 లో ఇటీవల జరిగిన జిహెచ్ఎంసి అండ్ హెచ్ఎం డిఏ భూముల వేలం భారతదేశంలోని అత్యంత ప్రీమియం, లిక్విడ్ భూమి మార్కెట్లలో ఒకటిగా హైదరాబాద్ స్థానాన్ని పునరుద్ఘాటిం చిందన్నారు. ఈ అధిక- విలువ లావాదేవీలు దీర్ఘకాలిక డిమాం డ్ ను సూచిస్తాయన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్-ఎలెక్ట్ బి.జగన్నాథ్ రావు మాట్లాడుతూ హైదరాబాద్ కేవలం సాంకేతిక కేంద్రంగా ఉండటా న్ని దాటి జీవనశైలి, క్రీడలు, పర్యాటకం, పెట్టుబడు లకు ప్రపంచ గమ్యనంగా ఉద్భవించిందన్నారు. నగరం వృద్ధి తదుపరి దశ భవిష్యత్ పరిశ్రమలు, ప్రీమియం లివింగ్ అండ్ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ఏకీకృతం చేస్తుందన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ కె.క్రాంతి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ వృద్ధి పథం స్థిరమైన అభివృద్ధి, వాతావరణ స్థిరత్వం, స్మార్ట్ అర్బన్ ప్లానింగ్తో ఎక్కువగా అనుసంధానించబడి ఉంద న్నారు. రియల్ ఎస్టేట్ రంగం పచ్చదనం, మరింత సమ్మిళిత నగరాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026 పెద్ద స్టాళ్లు, అంకితమైన కుటుంబ వెల్నెస్ జోన్లు, సీనియర్-ఫ్రెండ్లీ స్థలాలు, క్యూరేటెడ్ ఎంగేజ్ మెంట్ ప్రాంతాలతో మెరుగైన సందర్శకుల అనుభవాన్ని అందిస్తుందన్నారు.

### మియాపూర్ పరిధిలో మానవ అక్రమరవాణా నిందితుల పట్టివేత

# 11 మంది సభ్యుల అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పసిపిల్లలను నగరానికి తీసుకువచ్చి గుర్తుచప్పుడు కాకుండా అమ్మకా లు కొనసాగిస్తున్న అంతర్ రాష్ట్ర ఘరానా ముఠాను మియాపూర్ ఎస్ఓటి విభాగం పోలీసులతో కలిసి శంషాబాద్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ డిసిపి రితిరాజ్ వెల్లడించిన వివరాల ప్రకారం... ఎస్ఓటి విభాగం పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ నుండి పనిచేస్తున్న ముఠాలో ఇద్దరు నవజాత శిశువులను రక్షించారు. కాగా పదకొండు మంది సభ్యులతోకూడిన మానవ అక్రమరవాణా ముఠా కార్యక లాపాల గురించి విశ్వసనీయ సమాచారం అందిన తరువాత ప్రధాన నిందితులను నగరంలోని వివిధ ప్రాంతాలనుండి వారి



సహచరులతోపాటు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేయడం జరిగిందని మాదా పూర్ డిసిపి వివరించారు. నిందితుల వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లాకు చెందిన వేముల బాబురెడ్డి(49), తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వెంకపల్లి గంగాధర్ రెడ్డి(39), భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన దారం లక్ష్మి (28), బీహార్ రాష్ట్రానికి చెందిన రామ్ హరిరాయ్(37), మూసాపేట్ హైదరాబాద్ ప్రాంతానికి చెందిన కుమ్మరి హర్ష రాయ్(31), జగద్గిరిగుట్ట రింగ్బస్తీకి చెందిన సంగీత దేవీ(33), ఘట్కేసర్ నారపల్లి కి చెందిన గుడేపు సుజాత(40), సిద్దిపేట జిల్లాకు చెందిన సురబోయిన అనురాధ(55), హైదరాబాద్ బేగంపేటకు చెందిన ఎసరపు జ్యోతి(35), కుత్బుల్లాపూర్ చింతల్ ప్రాంతానికి చెందిన వి.మాధవి(28), ముషీరాబాద్ ప్రాంతాలకు చెందిన పోతుల శోభా(44) తదితరులను అదుపులోకి తీసుకున్నట్లు డిసిపి తెలిపారు. ఈ క్రమంలో మీరు గతంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, దేవరకొండ, ఆర్జీఐఏ, జగద్గిరిగుట్ట, బాలాపూర్, గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 9, చాంద్రాయణగుట్ట, ఛత్రినాక, ముంబై, బక్రోలి, గాంధీనగర్ తదితర పోలీస్ స్టేషన్లో పరిధిలో చిన్నపిల్లల అపహరణ, బలవంతపు సరోగసి కార్యక్రమాలకు పాల్పడినట్లు డిసిపి రితిరాజ్ వెల్లడిం చారు. ముందుగా వీరంతా దేశంలోని ఆయా ప్రాంతాలలోని నిరుపేద కుటుంబాలను టార్గెట్ చేసుకొని ఆకర్షనీయమైన మొత్తాలను ఇప్పిస్తామని చెప్పి పేదవారి వద్దనుండి పిల్లలను సేకరించి తదనంతరం భారీ మొత్తంలో సంపన్న వర్గాల నుండి డబ్బులు లాగి వీరికి కొంత మొత్తం చెల్లించి సొమ్ము చేసుకునే ముఠాగా వీరు పని చేస్తున్నారని తెలిపారు.

### నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల

# 'ఫస్ట్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్' విడుదల

- పరీక్ష రాసిన ప్రతి అభ్యర్థి వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన ఎంహెచ్ఎస్ఆర్బీ
- నేటి నుంచి 27 వరకు మెరిట్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ
- ఆరోగ్యశాఖలో రెండు సంవత్సరాల్లో 11 వేలకుపైగా ఉద్యోగాల భర్తీ
- 2026లో భర్తీకానున్న మరో 5 వేలకుపైగా ఉద్యోగాలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో 2,322 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టుల భర్తీ ప్రక్రియలో మరో కీలక దశ పూర్తయింది. ఈ పోస్టులకు సంబంధించిన 'ఫస్ట్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్'ను తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ ఎస్ఆర్బీ) విడుదల చేసింది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) రాసిన మొత్తం 40,423 మంది అభ్యర్థుల వివరాలను, వారు సాధించిన మార్కులతో సహా బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు బోర్డు ప్రతి దశలోనూ అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తోంది. సీబీటీ, కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ సర్వీసు వెయిటే జీ మార్కులపై ఆగస్టులోనే ఒక దఫా అభ్యంతరాలను స్వీకరించి, అభ్యర్థుల సందేహాలను బోర్డు నివృత్తి చేసింది. తాజాగా విడుదల చేసిన ప్రొవిజనల్ మెరిట్ జాబితాపైనా అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే తెలిపేందుకు మరోసారి అవకాశం కల్పించింది.

**27 వరకు గడువు..**

అభ్యర్థులు నేటి (డిసెంబర్ 24) నుంచి ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు బోర్డు వెబ్‌సైట్‌లో లాగిన్ అయి తమ అభ్యంతరాలను నమోదు చేసుకోవచ్చు. అభ్యర్థుల నుంచి వచ్చే అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 'సెకండ్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్'ను విడుదల చేస్తామని, ఆ తర్వాత మెరిట్ ఆధారంగా 1:1.5 నిష్పత్తిలో అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలుస్తామని బోర్డు వెల్లడించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం, ఉద్యోగాలకు ఎంపికైన వారి తుది జాబితాను విడుదల చేయనున్నారు.

**జనవరిలో ఉద్యోగాల్లోకి..**

ఇటీవలే 1260 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల నియామక ప్రక్రియను బోర్డు పూర్తి చేసింది. ఈ 1260 మంది ల్యాబ్ టెక్నీషియన్లతో పాటు, ఉద్యోగాలు ఎంపికయ్యే 2322 మంది నర్సింగ్ ఆఫీసర్లు కూడా జనవరిలోనే ఉద్యోగాల్లో చేరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గతేడాది గతేడాది 7 వేలకు పైగా నర్సింగ్ ఆఫీసర్



పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మరో 2322 పోస్టులను భర్తీ చేస్తున్నది. దీంతో ప్రభుత్వ హాస్పిటళ్లలో నర్సుల కొరత పూర్తిగా తీరిపోతుందని, అవసరానికి సరిపడా సిబ్బంది అందుబాటులో ఉంటారని డాక్టర్లు చెబుతున్నారు.

**రెండేళ్లలో 11 వేలకుపైగా పోస్టుల భర్తీ...**

ఆరోగ్యశాఖలో గడిచిన రెండేళ్లలోనే 11 వేలకు పైగా పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. ఇందులో 9 వేలకుపైగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 600లకుపైగా డాక్టర్ పోస్టులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తదితర పోస్టులు ఉన్నాయి. ఇందులో 1600లకు పైగా స్పెషలిస్ట్ డాక్టర్(సీఏఎస్ స్పెషలిస్ట్) పోస్టులు, 600లకుపైగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, 700లకుపైగా ఫార్మసిస్ట్ పోస్టులు, సు మారు 2 వేల వరకూ మల్టీ పర్పస్ ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి.

# ప్రజల చైతన్యంతోనే మోసాలకు అడ్డుకట్ట

**కోడిమాల శ్రీనివాసరావు, కోఆర్డినేటర్,**
**కాలేజ్ కన్స్యూమర్ క్లబ్స్**

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 24 (జనంసాక్షి):**

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మరియు కాలేజ్ కన్స్యూమర్ క్లబ్స్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు , పరిరక్ష ణ పై చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019" ప్రజల చేతిలో ఒక బ్రహ్మాస్త్రం లాంటిదని ఈ చట్టం గురించి అవగాహన కలిగి చైతన్యంతో ఉత్పత్తిదారుల , పంపిన దారుల నుండి రక్షించుకోవచ్చని ముఖ్యంగా నాణ్యతక ,తూనికలు ,కల్తీ పదార్థాలను నుండి రక్షించు కొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ప్రతి ఉత్పత్తికి భారత ప్రామాణిక సంస్థ బీస్ ఒక లోగోను ఏర్పాటు చేయడం జరిగినదని ఆ మార్కు గల ఉత్పత్తులను తీసుకొని రక్షణ పొందాలని ఉదాహరణకు బంగారహాభరణాలు అయితే హాల్ మార్క్ ,ఆహార పదార్థాలు పానీయాలు అయితే ... అక్మార్క్, సిల్కు వస్త్రములు అయితే... సిల్క్ మార్క్ , ఫ్రిజ్జులు ఏసీలు అయితే ఏకో మార్క్ మిగతా అన్నిటికీ ఐ ఎస్ ఐ




మార్కుగల వస్తువులనే వాడి తగిన రసీదు పొంది నాణ్యత లోపాలు, తూకంలో గాని, కల్తీ జరిగిన సందర్భంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిపై తగును చర్యలు తీసుకునేందుకు సహకరించాలని, వినియోదారులు ప్రశ్నించే తత్వము అలపర్చుకున్నప్పుడే ఈ మోసాల నుండి రక్షించబడతామని ఫిర్యాదుల కొరకు 1915 గల టోల్ ఫ్రీ నెంబర్ లేదా ఆన్లైన్ ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందచ్చని ఈ విషయాన్ని ముఖ్యంగా విద్యార్థులకు ,యువత అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా వరంగల్ పట్టణం లోని హైస్కూల్ ,కళాశాల విద్యార్థులకు వ్యాసరచన ,వకృత్వ పోటీలు నిర్వహించి గౌరవ అడిషనల్ కలెక్టర్ గారిచే పథకాలు, ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కోడి మాల శ్రీనివాసరావు రూపొందించిన గోడ పత్రికను గౌరవ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మేడం, ఫుడ్ ఇన్స్పెక్టర్ ,లీగల్ అండ్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ ఆఫీసర్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కృష్ణయ్య , క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియా, వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,ఇండస్ట్రియల్ మేనేజర్ నరసింహమూర్తి , తదితరులు ఈ గోడపై పత్రికను ఆవిష్కరించి దీనిలోని సమాచారాన్ని హాజరైన ప్రతినిధులకు వివరించారు.

# నేరాల నియంత్రణ తమ లక్ష్యం

- జిల్లాలో స్వల్పంగా పెరిగిన నేరాలు
- గత ఏడాది కంటే మూడు శాతం పెరిగిన నేరాలు
- వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా




**వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 24 (జనంసాక్షి):** వికా రాబాద్ జిల్లాలో గత ఏడాది కంటే ఈ ఏడాది నేరాల సంఖ్య స్వల్పంగా పెరిగినట్లు వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా అన్నారు. 2025 నేరాల వార్షిక నివేదికను విడుదల చేశారు. ఇందుకు సంబంధించి నేరాల గణాంకాలను వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నేరాల నమోదు స్వల్పంగా పెరిగినట్లు ఎస్పీ పేర్కొన్నారు. 2024తో పోలిస్తే 2025లో నమోదైన మొత్తం కేసుల సంఖ్య3% పైగా స్వల్పంగా నేరాల సంఖ్య జిల్లాలో పెరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు .జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ప్రమాదాల తీవ్రత స్వల్పంగా పెరిగిందని జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా తెలిపారు. సాంకేతికత వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ మోసాలకు సంబంధించిన కేసులు కూడా పెరుగుతున్నట్లు ఎస్పీ స్నేహ మేహ్రా వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాల విషయంలో పోలీసులు తక్షణమే స్పందిస్తున్నారని, షీ టీమ్స్ ద్వారా పాఠశాలలు కాలేజీలు హాస్టల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా ముఖ్య ప్రాంతాల్లో నిఘా పెంచుతూ గ్రామాలలో స్వయంగా మేమే వచ్చి అవగాహన కార్యక్రమాలు చేపడతామని జిల్లా ఎస్పీ తెలిపారు. నేరాల నియంత్రణకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటు, పెట్రోలింగ్ పెంచడం పెంచడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేస్తానని తెలిపారు.నేరాల నియంత్రణలో ప్రజల సహకారం కీలకమని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ఏటూరునాగారం, డిసెంబర్ 24(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేం దర్ జి లతో కలసి కన్నాయిగూడెం మండల పరిధి లోని 10 మంది, ఏటూరు నాగారం మండల పరిధి లోని 28 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఏటూరునాగారం మం డల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద ఉన్న బి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషమని క్రిస్టియన్ మతాని కి చెందిన వారికి జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్రిస్మస్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

**యేసు బోధించిన ప్రేమ, కరుణ, శాంతి విలువలను అనుసరించాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 24 (జనంసాక్షి) :** యేసు క్రీస్తు జన్మది నోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సా హాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్-మల్కాజి గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, ముఖ్యంగా క్రైస్తవ సోదర సోదరీమ ణులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఎంతో పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ పండుగ యేసు క్రీస్తు జన్మదినానికి ప్రతీక గా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. యేసుక్రీస్తు కరుణామయుడిగా, దయామ యుడిగా సమస్త మానవాళికి ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహా యుల పట్ల కరుణ, అపా రమైన సహనం, శాంతి యుత సహజీవనం, శత్రు వుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండట మేయేసు క్రీస్తు ప్రపంచానికి అందించిన గొప్ప బోధనలని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ విలువలను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో ఆచరించాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలందరూ పరస్పర ప్రేమ, స్నేహ భావంతో కలిసి పండుగను జరు పుకోవాలని, ఈ పర్వదినం అందరి జీవి తాల్లో శాంతి, సుఖసంతోషాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకాంక్షించారు.

## గ్రామీణ మహిళలకు అండగా
# ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాలు

- రూ.10 లక్షల వ్యయంతో ప్రతి గ్రామంలో మహిళా భవనాలు
- 200 గజాల్లో, 552 చదరపు అడుగుల్లో మహిళా భవనాలు
- గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలు, ఫెడరేషన్‌లకు శాశ్వత వేదికగా నిలిచే భవనాల నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి ఇది చారిత్రాత్మక ముందడుగు అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో గ్రామ సంస్థలు, ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ల కోసం శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని మహిళా స్వయం సహయక సంఘ సభ్యులు ప్రభుత్వానికి ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఒక్కో భవనానికి గరిష్టంగా రూ.10 లక్షల వరకు వ్యయం చేయనున్నారు. 200 గజాల్లో, కనీసం 552 చదరపు అడుగుల్లో భవనం ఉండేలా డిజైన్ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి, నిర్ణయాధికార కేంద్రాలుగా ఎదగాలన్నారు. అందుకే ప్రతి గ్రామంలో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనం ఉండాలన్నారు. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. దశల వారిగా అన్ని గ్రామాల్లో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాలు నిర్మించనున్నారు. అయితే గ్రామ సభ తీర్మానం ఆధారంగా ప్రతిపాదనలు మండల, జిల్లా స్థాయిల ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో పనులు చేపట్టనున్నారు. నిర్మాణ పనులను పీఆర్ ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో పూర్తిచేస్తారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టే ఈ పనులకు సామాజిక తనిఖీ తప్పనిసరిగా నిర్వహించనున్నారు. భవన నిర్మాణ పనులు పూర్తైన ఆరు నెలలలోపు సోషల్ ఆడిట్ పూర్తి చేయాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్లు, పీఆర్ ఆర్ డీ అధికారులు కచ్చితంగా అమలు చేసి, మహిళా సంఘాల బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# అక్షర సేద్యం.. పఠనమే భాగ్యం

- ఉత్తేజంగా 'బుక్ వాక్'.. ప్రారంభించిన సి.ఎస్. రామకృష్ణారావు
- ఎన్‌టిఆర్ స్టేడియంలో సందడిగా 38వ పుస్తక ప్రదర్శన
- సాంకేతికత పెరిగినా తగ్గని పుస్తక ప్రాధాన్యత
- తరలివచ్చిన రచయితలు, సాహితీవేత్తలు, విద్యార్థులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మారుతున్న ప్రపంచంలో సాంకేతికత ఎన్ని మార్పులు తీసుకొచ్చినప్పటికీ, పుస్తకానికి ఉన్న విలువ ఏమాత్రం తగ్గలేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పేర్కొన్నారు. 38వ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన లి'బుక్ వాక్'లిను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. బుధవారం లోయర్ ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ ఆలయం నుండి ఎన్.టి.ఆర్ స్టేడియంలోని అందే శ్రీ ప్రాంగణం (బుక్ ఫెయిర్) వరకు ఈ యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ.. పుస్తకాలు అనేవి మనల్ని మరో లోకానికి తీసుకెళ్లే అద్భుతమైన కిటికీల వంటివని అభివర్ణించారు. వ్యక్తిగత వికాసం: ఇతరుల జీవిత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోవడానికి పఠనం ఒక వారధిలా ఉపయోగపడుతుందన్నారు. బాహ్య ప్రపంచం వేగంగా మారినా, పుస్తకాల ద్వారా పొందే జ్ఞానం శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన 'బుక్ డొనేషన్ బాక్స్'ను కూడా ప్రారంభించి, పుస్తక దాన ప్రాధాన్యతను వివరించారు.

### తరలివచ్చిన సాహితీ లోకం

హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకుబ్, ఉపాధ్యక్షుడు బాల్ రెడ్డి, కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ బుక్ వాక్‌లో తెలుగు సాహిత్య, పాత్రికేయ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి, సుద్దాల అశోక్ తేజ, ఎం. వేణుగోపాల్. విరాహత్ అలీ, వల్లీశ్వర్, విజయ్‌కుమార్, శిల్పి రమణారెడ్డి, మల్లేపల్లి లక్ష్మయ్య, ఎకె ప్రభాకర్, ఆనందా చారి, మోహన కృష్ణ వచ్చారు. ఎస్.వి. సత్యనారాయణ, నిఖిలేశ్వర్, బి.ఎస్. రాములు, జయదేవ్, మెర్సీ మార్గరెట్, సజయ్, రియాజ్, వెన్నెల గద్దర్ తదితరులు పాల్గొని పఠనాసక్తిని చాటారు.

### జోరుగా సాగుతున్న అక్షర పండుగ


ఈ నెల 19న ప్రారంభమైన ఈ పుస్తక ప్రదర్శన డిసెంబరు 29 వరకు కొనసాగుతుంది. ప్రతిరోజూ మధ్యాహ్నం నుండి రాత్రి వరకు పాఠకులు పుస్తకాలను సందర్శించవచ్చు. పాఠశాల విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను సేకరిస్తున్నారు. ప్రజల్లో పఠనాసక్తిని పెంపొందించేలా ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను సి.ఎస్. అభినందించారు.

### బుక్ డొనేషన్ బాక్స్ ఆవిష్కరించిన ఎస్వీ

బుక్ వాక్ అనంతరం తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఎస్వీ సత్యనారాయణ బుక్ ఫెయిర్ లో భాగంగా ఏర్పాటు చేసిన బుక్ డొనేషన్ బాక్స్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

# రైలులో యువకుడికి గుండెపోటు

- అధికారుల నిర్లక్ష్యంతో చికిత్స అందక మృతి



**ముంబై, డిసెంబర్24 (జనంసాక్షి) :** ముంబైలోని స్థానిక రైలులో ప్రయాణిస్తున్న యువకుడు గుండెపోటుకు గురై చికిత్స పొందలేక మృతి చెందాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్-పన్వేల్ రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ఛాతీ నొప్పి వచ్చి హర్ష్ పటేల్ (25) కుప్పకూలిపోయాడు. తోటి ప్రయాణికులు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఆ యువకుడిని వెంటనే వాషి స్టేషన్‌లో దింపి 108 అంబులెన్స్‌లో ఉంచారు. కానీ ఈ సమయంలో అంబులెన్స్ డ్రైవర్ భోజనం చేయడానికి వెళ్ళాడు. చాలా సేపటి తర్వాత, హర్ష్‌ను చివరకు పోలీసు జీపులో నవీ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఆసుపత్రికి తరలించారు. కానీ ఆ యువకుడు ఆసుపత్రికి చేరుకునే సమయానికి ప్రాణాలు కోల్పోయాడు. మరణానికి కారణం గుండెపోటు అని, సకాలంలో చికిత్స పొంది ఉంటే యువకుడిని కాపాడి ఉండేవారని వైద్యులు తెలిపారు. 24 గంటలూ అంబులెన్స్‌లో ఉండాల్సిన డ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాలు తీసుకోకుండా భోజనం చేయడానికి వెళ్లకూడదని, జరిగినది తీవ్రమైన నిర్లక్ష్యం అని యువకుడి కుటుంబం ఆరోపించింది. రైల్వే పోలీసులు కూడా తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారని ఆ కుటుంబం చెబుతోంది. వాషి స్టేషన్‌లో స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, ప్రథమ చికిత్స పెట్టెలు లేదా సిపిఆర్-శిక్షణ పొందిన రైల్వే అధికారులు లేరని, హర్ష్ పటేల్ అత్యవసర సంరక్షణ, చికిత్స పొందకుండానే మరణించారని ఆమె సోదరి అమిక ఆరోపించింది.

# ఏఐ సాయంతో హైటెక్ కాపీయింగ్

- ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన




**హైదరాబాద్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** ఏఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్-టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుజూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# పంచాయితీలకు నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**కరీంనగర్, డిసెంబర్24 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఆరావళి పర్వత విధ్వంసాన్ని అడ్డుకోవాలి

- దేశ పర్యావరణానికి విఘాతం కలిగించరాదు
- కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు

**హైదరాబాద్, డిసెంబర్24 (జనంసాక్షి) :** ఢిల్లీకి సమీపంలోని అరావళి పర్వత శ్రేణుల్లో కార్పొరేట్ల హిల్ హౌస్‌లు పెరిగిపోతున్నాయని, పర్యావరణానికి, నీటి వనరులకు ఇది తీవ్ర నష్టమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పర్యావరణ విధ్వంసానికి పరాకాష్ట అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతితో కలిసి విలేకరుల సమావేశంలో రాఘవులు మాట్లాడారు. ఆరావళి విధ్వంసాన్ని అడ్డుకోకపోతే దేశానికి తీవ్ర ముప్పు తప్పదన్నారు. ప్రకృతిని విధ్వంసం చేసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కంలను ప్రయివేటు పరం చేసేందుకే మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందన్నారు. తాజాగా ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో దేశానికే అత్యంత ప్రమాదకరమైన నాలుగు చట్టాలకు కేంద్రం ఆమోద ముద్ర వేసుకుందని, వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని హెచ్చరించారు. వాటికి వ్యతిరేకంగా కలిసొచ్చే శక్తులన్నింటిని, పార్టీలను కలుపుకుని దేశవ్యాప్త పోరాటాలను నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్పొరేట్లకు అధిక లాభాలు గడించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదని, దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే మోడీ సర్కారు విద్యుత్ సవరణ చట్టాన్ని చేసిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందని, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని వివరించారు. అదాని, అంబాని, గోద్రెజ్, సుజాన్, వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటి నుంచో పంపిణీ వ్యవస్థను తమకివ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పాటును రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించడాన్ని తప్పుబట్టారు. 'విబి జి ఆర్ఎఎంజి' చట్టం రాష్ట్రాలకు పెనుభారంగా మారబో తోందని, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రాలు 40 శాతం నిధులను ఖర్చుచేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులను ఆపేస్తుందని తెలిపారు. దేశంలోనే ఎక్కువ పనిదినాలను వాడుకుంటున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోబోతున్నాయని నొక్కి చెప్పారు. 'సబ్‌కా బీమా సబ్‌కా రక్ష కాదు సబ్‌కీ బీమా కరోడ్‌పతికా రక్ష' అనే ఇన్సూరెన్స్ చట్టంలో మార్పులున్నాయని, విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని విమర్శించారు. శాంతి పేరుతో తీసుకొస్తున్న న్యూక్లియర్ లయబిలిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కలిస్తుందని, ప్రమాదాలు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనడం దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. నిజమైన దేశభక్తులు ఎన్‌డిఎ, దాని మిత్రపక్షాలు కాదని, దేశ రక్షణ కోసం కొట్లాడుతున్న కమ్యూనిస్టులు, లౌకికశక్తులు, ప్రజలు నిజమైన దేశభక్తులని స్పష్టం చేశారు. బిజెపి చేతుల్లో ఇసి పావుగా మారిందన్నారు.



# పరుగెత్తుతుండగా గుచ్చుకున్న పెన్సిల్

- రక్తస్రావంతో చిన్నారి విద్యార్థి మృతి

**ఖమ్మం, డిసెంబర్24 (జనంసాక్షి) :** తను రాసుకునే పెన్సిల్ విద్యార్థి ప్రాణం తీసింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో బుధవారం జరిగింది. విహార్ (6) స్థానిక ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం పాఠశాల విరామ సమయంలో మూత్రశాలకు వెళ్లి తిరిగి పరుగెత్తుకుంటూ తరగతి గదికి వస్తుండగా.. అదుపు తప్పి కింద పడిపోయాడు. అదే సమయంలో చిన్నారి చేతిలో ఉన్న పెన్సిల్ గొంతులో గుచ్చుకుంది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కూసుమంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఓటిఎస్‌ను వినియోగించుకోండి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్



**హైదరాబాద్, డిసెంబర్24 (జనంసాక్షి) :** ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సూచించారు. పన్ను బకాయిలపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తూ పురపాలక శాఖ వన్ టైం స్కీమ్ (ఓటీఎస్) ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల యజమానులు ఓటీఎస్‌కు అర్హులని, ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31వ తేదీ వరకు ఓటీఎస్ గడువు ఉందని పేర్కొన్నారు. విలీన మునిసిపాల్టీల పరిధిలోనూ మాఫీ వర్తిస్తుందని, పన్ను చెల్లింపుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బల్దియా పౌర సేవ కేంద్రాలు, బిల్ కలెక్టర్లు, మీ సేవా, ఆన్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా పన్ను చెల్లించవచ్చున్నారు. కాగా, ఈ నెల 4వ తేదీన పురపాలక శాఖ ఓటీఎస్ ఉత్తర్వులు జారీ చేయగా, జీహెచ్‌ఎంసీ బయటక చెప్పకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పౌరుల నుంచి పూర్తి పన్ను వసూలు చేసే క్రమంలోనే జీఓ విడుదలను రహస్యంగా ఉంచారా? మరేదైనా కారణం ఉందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఓటీఎస్ జీఓ బహిర్గతం కావడంతో 90 శాతం వడ్డీ మాఫీ పోను మిగిలిన పన్ను బకాయి ఆన్‌లైన్‌లో కనిపిస్తోంది.

# యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు

- చల్లటి చలిలో యూరియా కోసం క్యూలు
- నర్సింహులు పేట మండలంలో రైతులకు కష్టాలు



**వరంగల్, డిసెంబర్ 24 (జనంసాక్షి) :** యూరియా యాప్ సక్సెస్ అని ప్రకటించుకున్న ప్రభుత్వానికి సవాల్ విసిరేలా రైతులు మళ్లీ క్యూ కట్టారు. యూరియా కోసం బారులు తీరారు. ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన యాప్ విజయవంతం అయ్యిందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. మరునాడే రైతుల అగచాట్లు కనిపించాయి. యాసంగి పంటల సీజన్ ప్రారంభం కావడంతో యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. మొక్కజొన్న, వరి పంట సాగుతో పాటు పలు పంటలకు యూరియా అవసరం ఉండడంతో బారులు తీరారు. గత కొన్ని రోజులుగా యూరియా నిల్వలు లేకపోవడం, ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా యూరియా తీసుకోవాలని ఇటీవల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. యాప్‌తో పంపిణీ ఇప్పుడు లేదనడంతో బుధవారం నర్సింహులు పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పీఏసీఎస్ కార్యాలయాలకు 1150 బస్తాలు యూరియా వచ్చాయి. విషయం తెలుసుకున్న 500 మందికి పైగా రైతులు చలికి వణుకుతూ యూరియా కోసం బారులు తీరారు. క్యూలైన్ల వద్ద తోపుతాట జరగడంతో పలువురు రైతులు కిందపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి తోపులాట జరగకుండా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఒక్కో రైతుకు పంటల ఆధారంగా యూరియాను పంపిణీ చేశారు. కొంతమందికి యూరియా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370